


# రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

పేదల ఆత్మగౌరవ చిహ్నం ఇందిరమ్మ ఇళ్లు

కోల్డ్ స్టోరీజీల నిర్మాణానికి శంకుస్థాపన, ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన మంత్రి పొంగులేటి

16వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 25, సెప్టెంబర్ 2025 16 పేజీలు



యుద్ధప్రాతిపదికన గైడ్‌వాల్ పనులు

వార్త ఎఫెక్ట్

# మాలపల్లి దారిలో.. దిద్దుబాటు చర్యలు

"వార్త" ప్రభావంతో కదిలిన యంత్రాంగం

తారు పొర సంగతేంటంటున్న ప్రజలు

కాంక్రీట్ పోర్షన్ నాణ్యతపై ఇంజనీర్లు పెదవి విప్పాలి

ఎస్టిమేషన్ వివరాలకోసం దరఖాస్తులు

వర్షాల కారణంగా పనులు దెబ్బతిన్నాయంటున్న గుత్తేదార్లు

రాపిడి పెరిగితే రోడ్ షైనింగ్ మెరుగవుతుందా

సకాలంలో బిల్లులు చెల్లించని సర్కార్

## యుద్ధ ప్రాతిపదికన డ్రెయన్ నిర్మాణం

అశ్వారావుపేట/ప్రభాతవార్త

పేటమాలపల్లి రోడ్‌లో పక్కా డ్రెయిన్ నిర్మాణం యుద్ధప్రాతిపదికన మొదలయింది. "మాయదారి రహదారి" శీర్షికతో వార్త ప్రత్యేక కథనాన్ని వెల్లడించిన క్రమంలో ఎంఎల్‌ఏ జారె ఆదినారాయణ స్పందించి తదనుగుణ మంజూరు వగైరా ఏర్పాట్లు చేయడంతో, ఐటిడిఏ ఇంజనీర్లు నందమూరినగర్ వద్ద పరిస్థితి చక్కదిద్దే పనిలో నిమగ్నమయ్యారు. నిజానికి ఇది చాలా సీరియస్. ఎందుకంటే మాలపల్లి గ్రామం నుంచి రాజమండ్రి పధాన రహదారి దాకా తారు

2 లో..



చిన్నపాటి బరువుకే లేచిపోయిన తారుపొర



2వ పేజీలో...

# మావోయిస్టులకు మరో.. ఎదురుదెబ్బ

-దంతెవాడ జిల్లాలో 71 మంది లొంగుబాటు

-వీరిలో 21 మంది మహిళలు

-వివరాలు వెల్లడించిన బస్తార్ రేంజ్ ఐజీ

చర్ల, ప్రభాతవార్త :

గడిచిన నాలుగు దశాబ్ధాలుగా దండకారణ్యం ప్రాంతంలో సామంతర పాలన నడిపిన మావోయిస్టులకు నేడు గడ్డు పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే పార్టీకు దిశానిర్ధేశం చేసే కేంద్రకమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు మృతితో పార్టీలో నాయకత్వ

## ఇండస్ట్రియల్ ఏరియాలో రోడ్డు సమస్య

ఏళ్ల తరబడి ప్రజల నిరీక్షణ

ఏపీ స్టీల్ రోడ్డుకు పరిష్కారం దొరకాలంటే ఇంకా ఎన్నాళ్లు..?

ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్న ప్రజలు

రోడ్డు స్థలం నాదే అంటున్న ఎన్‌ఎండిసి

సమస్యకు ప్రధాన కారణం భూబకాసర్లు

కలెక్టర్ దృష్టి సారించాలని కోరుకుంటున్న ప్రజలు



2వ పేజీలో...



పాల్వంచ టౌన్, ప్రభాతవార్త

ఎక్కడైనా రోడ్డు సమస్య ఉంది అంటే అది మారుమూల ప్రాంతంలో అటవీ ప్రాంతంలో లేదా మండలానికి చివరి

వార్త ఎఫెక్ట్

# వ్యభిచార కార్యకలాపాల నిర్వాహకులపై పోలీసుల.. ఉక్కుపాదం

ఇద్దరి అరెస్ట్, తాసిల్దార్ ఎదుట బైండోవర్ చేసిన పోలీసులు

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త : ఖమ్మం కలెక్టరేట్ కు కూతవేటు దూరంలో వ్యభిచార కార్యకలాపాలు, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న వ్యక్తులపై ఖమ్మం సిపి సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీసులు ఉక్కు పాదం మోపారు. గత కొంతకాలంగా చోటు చేసుకుంటున్న తంతుపై రింబోల.. రింబోల..రింబోలా.. శీర్షికన "వార్త" కథనం ప్రచురించింది. కథనంపై స్పందించిన పోలీసులు చర్యలు చేపట్టారు. పలువురు మహిళలతో పడుపు వృత్తి కొనసాగిస్తున్న బానోత్ సరోజ, మాలోత్ రవి లను అదుపులోకి తీసుకొన్న కొణిజర్ల ఎస్సై జి సూరజ్, వారిని కొణి జర్ల తహసీల్దార్ అరుణ సమక్షంలో హాజరు పరిచారు.అనంతరం వారికి కౌన్సిలింగ్ నిర్వహించి మరోసారి ఇటువంటి కార్యాల పాలకు పాల్పడితే 2లక్షలు జరిమానా విధించేలా బైండోవర్ చేశారు. గతంలోను వీరిపై ఖమ్మం ఖానాపురం హవేలీ, రఘునాధపాలెం పోలీస్ స్టేషన్లో కేసులు నమోదయి ఉన్నాయి. అదేవిధంగా ఖమ్మం నగరంతోపాటు, పలు ప్రాంతాల్లో గుట్టు చప్పుడు కాకుండా నడుస్తున్న పడుపు వృత్తి కేంద్రాల పైన దృష్టి సారించి కఠిన చర్యలు చేపట్టేందుకు పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.



2 లో..

## మాలపల్లి దారిలో దిద్దుబాటు చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

రోడ్ వేసుకుపోవడం కోసమే డిపార్ట్‌మెంట్ దృష్టి పెట్టింది తప్పా., కెసిఆర్ డబుల్‌బెడ్‌రూం ఇళ్ళకు ఎదురుగా "లోయ" సంగతిని పట్టించుకోలేదు. ఇందులో వరద ఉధృతి తీవ్రంగా ఉంటుంది. ఈకారణంగా రోడ్ క్రమేపీ కోతకు గురవుతూ పెద్ద అగాధం మాదిరి తయారయింది. కొన్ని రోజులు దీన్ని ఇలానే వదిలేస్తే రోడ్డంతా కొట్టుకుపోయి మొత్తానికే ఎసరొచ్చి ఈ మార్గంలో రాకపోకలు బందయి ఉండేది. మరి రోడ్ మంజూరు దశలోనే ఇంజనీర్లు ఈ విషయాన్ని ఎందుకు వదిలేశారో తెలియదు గానీ, తాజాగా డ్రెయిన్ లేదా కాంక్రీట్ వాల్ నిర్మాణానికి అదనపు నిధులు ఇచ్చి కట్టించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనిసంగతి సరే., తారు పొర నాణ్యతమాటేమిటనే ప్రశ్న ఈ దారిలో నడిచే ప్రజలనుంచే ఎదురవుతున్నది. డ్రెయిన్ పనుల సందర్భంగా జెసిబి బక్కెట్ నేలమీద తగలానే మొన్నీమధ్యనే పోసిన తారు ముక్కగా లేచిపోయింది. బక్కెట్ బలమైంది కాబట్టి ఇలా జరిగిందా చేసిన పనిలో నాణ్యత లేదా అనేది "క్వాలిటీ కంట్రోల్" వారు ధృవీకరించాల్సి ఉంటుంది. ఎందుకంటే తారు బద్ద మందం అనుమానాలు కలిగిస్తున్నది. ఒకవేళ నాణ్యతా లోపమే అయితే తిరిగి మళ్ళీ తారు కొత్తగా పోసి పెడతారా, సరే పోశారనుకుందాం, తారుతో పాటు కిందుండే జీఎస్‌బి పొరల మాటేమిటి, అవి నిక్కచ్చిగానే ఉన్నాయా, ఒకవేళ లేకపోతే ఆ లెయర్స్‌ని కూడా సరిచేయాలి కదా, ఇదిగో ఇలాంటి సందేహాలెన్నో కొత్తగా ప్రజల మెదళ్ళలో సుడులు తిరుగుతున్నాయి.

### కాంక్రీట్ పోర్షన్ వివరాలేమిటి

పేటమాలపల్లి నుంచి ఆర్‌టిఎ చెక్‌పోస్ట్ దాకా పోస్తున్న ఈ రోడ్ మధ్యలో కాలువపై కాంక్రీట్ పోర్షన్ ఉంది. లోలెవెల్ కాజ్‌వేతో పాటుగా గైడ్‌వాల్ నిర్మాణం జరిగింది. కాగా ఈ దారిలో ఈ భాగం చాలా ప్రధానమైంది. ఎందుకంటే ఇక్కడ వరద ఉధృతి ఎక్కువ. అందువల్లనే ఈ డిజైన్ చేశారు. పునాదులు మొదలుకుని, కాంక్రీట్ క్వాలిటీ కూడా ఎస్టిమేషన్స్‌కి అను గుణంగా ఉన్నదా అనేది సరిచూడాల్సిన అవసరం ఉంది. దీనికోసం ఎస్టి మేషన్ ప్రతులను ఆర్టిఐ ద్వారా కోరుతున్నారు. అవి బయటకు వస్తే అసలు వాస్తవాలు ధృవపడతాయి. ఇంకో విషయమేమంటే క్వాలిటీ కంట్రోల్ అధికా రులు తక్షణం పనులను పరిశీలించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### ఇసుక లీడ్ ఎక్కడిచ్చారు

ఈ రోడ్‌లోని కాంక్రీట్ పనులకోసం ఇసుక లీడ్ ఎక్కడిచ్చారో, ఎక్కడి సరుకు వినియోగించారో ఆ ఎస్టిమేషన్ కాపీలు ఇస్తే తప్ప తెలిసే అవకాశం లేదు. వాగు ఇసుక వాడారా లేక గోదావరి నుంచి తెచ్చుకున్నారా అనేది కూడా ఇంజనీర్లు వివరించాల్సి ఉంటుంది. నది ఇసుకలో దుబ్బ శాతం దాదాపు మృగ్యమనే విషయం అందరికీ తెలుసు. అదే వాగుదైతే రేణువుల కన్నా చెత్త అధికం. అందుకే ప్రతీ ప్రభుత్వ నిర్మాణాల్లోనూ గోదావరి ఇసుకకే ప్రాధాన్యత నిస్తారు. ఈ సందేహంపై త్వరలో సవివరాలు అందించడం జరుగుతుంది.

### బిల్లులు లేక అగచాట్లు

నాణ్యత సంగతిలా ఉంటే చేసిన పనులకు ప్రభుత్వం నుంచి ఒక్కపైసా బిల్లు రావడంలేదని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వడ్డీకి పెట్టుబడి తెచ్చి పెట్టి ఏళ్ళతరబడి పేమెంట్లకోసం ఎదురు చూడడానికి తమవల్ల కావడంలేదని, ఆర్థికంగా చితికిపోతున్నామని నొచ్చుకుంటు న్నారు. ఈ ఇబ్బంది ప్రతీ డిపార్ట్‌మెంట్‌లోనూ ఉన్నది. అలానే ఈ ఐటిడిఏ కీ మినహాయిం పులేదు. సరే.., పేమెంట్లకూ నాణ్యతకూ సంబంధం ఉండదు. బిల్లులు సకాలంలో రావట్లేదు కాబట్టి తూతూ మంత్రంగా ప్రజాహిత పనులు పూర్తిచేస్తామంటే ఎలా కుదురుతుంది.

---

# ఏది అసలు.. ఏది నకిలీ

**మన్యంలో మావోయిస్టుల పేరిట లేఖల కలకలం**

**కలవర పెడుతున్న భిన్న ప్రకటనలు**

**విప్లవ లచ్చన్న పేరిట లేఖలు**


**టార్గెట్ వ్యక్తుల్లో ఆందోళ**

**తాజా మరో లేఖ విడుదల**

**ఆరా తీస్తున్న ఇంటెలిజెన్స్ పోలీసు వర్గాలు**


**చర్ల, సెప్టెంబర్ 24, (ప్రభాతవార్త)**

ఇటీవల మావోయిస్టుల పేరుతో విడుదలైన లేఖలు మన్యం ప్రాంత ప్రజలను కలవరపెడుతున్నాయి. భద్రాచలం దుమ్ముగూడెం చర్లకు చెందిన రాజకీయ నాయకులు వ్యాపారులు ఇసుక కాంట్రాక్టర్లను పోలీస్ ఇన్ఫార్మర్లను హెచ్చరిస్తూ విప్లవ పేరుతో పత్రికలకు లేఖ విడుదల అయిన విషయం తెలిసిందే. మావోయిస్టుల పేరుతో విడుదలైన లేఖ వివిధ వర్గాలను కలవరపాటుకు గురిచేసింది. మావోయిస్టుల ఉనికి ప్రశ్నార్థం అయిన తరుణంలో ఏజన్సీలో మావోయిస్టుల అలజడి కొంతకాలంగా సద్దుమణిగింది. మావో పార్టీలో వివిధ కమిటీల్లో పని చేసే ముఖ్య నాయకుల పేర్లు ఈ ప్రాంత వాసులకు తెలిసిన విషయమే. అయితే ఆయా నాయకుల పేరిట కాకుండా విప్లవ పేరుతో విడుదల అవడంతో ఎవరీ విప్లవ అని ఆరాతీయడం మొదలు


భూస్వామ్య పెత్తందారులారా ఖబడ్దార్....

మీ ఆగడాలను కూకటి వేళ్ళతో పెకిలిస్తాం.

విప్లవోద్యమం కొనసాగిస్తాం.



పెట్టారు. నిఘా వర్గాలు సైతం తమ ఊహకందని పేరుతో లేఖ విడుదల కావడం వారిని సైతం విస్మయానికి గురిచేసింది. ఈ ఘటనపై కూపీలాగుతున్న సమయంలో లచ్చన్న పేరుతో మరో లేఖ విడుదలైంది. గత సోమవారం మావోయిస్టు కార్యదర్శి లచ్చన్న పేరిట మరో లేఖ పత్రికలకు విడుదల చేసారు. గడిచిన వారం రోజుల క్రితం భద్రాద్రి కొత్తగూడెం కమిటీ ఏఎస్ ఆర్ డివిజన్ కమిటీ విప్లవ పేరుతో ఇచ్చిన పత్రికా ప్రకటన బూటకం, ఆ ప్రకటనకు మాకు ఎలాంటి సంబంధం లేదని విడుదలైన లేఖ ఆయా వర్గాల కొంత ఉపశమనం కలిగించినా లచ్చన్న పేరుతో పత్రికలకు విడుదల చేసిన లేఖపై అనేక అనుమా నాలు రేకెత్తాయి. మిలిషియా కమాండర్‌గా మావోయిస్టు పార్టీలో పనిచేసిన లచ్చన్న కరకగూడెం అటవి ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందాడు. ఈయన మృతిచెంది ఏడాది కావస్తుంది. ఆనాటి నుండి నేటి వరకు మావోయిస్టు పార్టీలో లచ్చన్న పనిచేసిన సమయంలో ఆయన పేరిట ఈ ప్రాంతంలో లేఖలు విడుదలైన సంఘటనలు లేవు. పత్రికలకు మావోయిస్టు పార్టీ లేఖలు విడుదల చేసిన క్రమంలో కేంద్ర కమిటీ రాష్ట్ర కమిటీ ఏరియా కమిటీ పేరిట లేఖలు విడుదైన దాఖలాలు ఉన్నాయి. తాజా విడులైన లేఖ కార్యదర్శి లచ్చన్న అని ప్రకటన ఇచ్చారే తప్ప ఏ ఏరియా కమిటి కార్యదర్శి అన్న దానిపై స్పష్టత లేదు. ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారా మరాజు జిల్లా డివిజన్ కార్యదర్శిగా అరుణ పనిచేస్తున్నారు. అయితే మావో లపై నిర్బంధం పెరిగిన క్రమంలో ఆజాద్ నుండి కానీ అరుణ పేరిట కానీ లేఖలు విడుదల కాలేదు. గడిచిన పదిరోజుల వ్యవధిలో పత్రికలకు విడుదల చేసిన రెండు బిన్న ప్రకటనలు ఆందోళన లో ఉన్న వ్యాపారులకు రాజకీయ నాయకులకు ఇసుక కాంట్రాక్టర్లకు కొంత ఉపశమనం కలిగించినా పోలీస్ ఇంటిలిజెన్సీ వర్గాలకు సైతం ఏది అసలు ఏది నకిలీ ఏది నిజం కూపీలాగే పనిలో పడినట్లు తెలిసింది. ఇది ఇలా ఉండగా విప్లవ పేరుతో విడుదలైన మరో లేఖ ఆడియో (వాయిస్)కలకలం రేపుతుంది. అయితే తాజా పరిణామాలపై పోలీసులు ఓ స్పష్టతకు వచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది. మావోల పేరుతో కొందరు కావాలని ఇలా చేస్తున్నారని లేఖలకు ఎవరు కారణం అన్నదానిపై నిఘాను తీవ్రతరం చేసారు. ఇప్పటికే మావోల పేరుతో లేఖలు ఎవరెవరికి వచ్చాయి. ఏ నెంబర్ల నుండి వచ్చాయి అని అన్నదానిపై ఓ నిర్ధా రణకు వచ్చినట్లు వినికిడి. త్వరలో ఈ సమస్యకు పరి ష్కారం దొరుకుతుంది అని భావించిన నిఘా వర్గాలకు విప్లవ పేరుతో మరోసారి విడుదలైన లేఖపై మరింత లోతుగా విచారిస్తున్నట్లు తెలిసింది. కాగా వరుస ఎన్ కౌంటర్లతో స్తబ్దతగా ఉన్న మావోయిస్టు అగ్రనా యకత్వం స్పందించి లేఖలపై ప్రకటన విడుదల చేసే అసలు విషయం వెలుగులోకి వచ్చే అవకాశం లేకపోలేదు.

---

## ఇండస్ట్రియల్ ఏరియాలో రోడ్డు సమస్య

(మొదటి పేజీ తరువాయి..)

గ్రామమైన అయి ఉండాల్సిందే ఎందుకంటే అధికారులు అంత దూరం వెళ్లి ఆ సమస్యను పరిష్కరించే తీరిక ఉండదు కాబట్టి అయితే ఇక్కడ మాత్రం సీన్ రివర్స్ అయింది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి కూతబెట్టి దూరంతో పాటు నూతనంగా కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పడటంతో కార్పొరేషన్ పరిధిలోని ఏపీ స్టీల్ ప్రాంతంలో ఈ సమస్య గత కొన్ని నీళ్ల గా ప్రజలను ఇబ్బందుల గురిచేస్తోంది కరవమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపం అన్నట్లుగా మున్సిపల్ అధికారులకు చెప్పిన ప్రజా ప్రతినిధులకు చెప్పిన సమస్య పరిష్కారం కావడం లేదంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేందిస్తున్నారు ఇండస్ట్రియల్ గా అభివృద్ధి చేరుతున్న ఈ ప్రాంతంలో గుంతలమైన రోడ్లతో ప్రజలు నానా యాతన పడుతున్నారు అయితే ఎవరికి చెప్పినా సమస్య పరిష్కారం కావడం లేదంటూ ఓ వైద్యుడు తన సొంత ఖర్చులతో ప్రతి ఏడాది రహదారికి మరమ్మతులు చేస్తూ ప్రజల ఇక్కట్లు తీరుస్తున్నాడు అయితే తాను చేసి తాత్కాలికమే అని అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపించాలంటూ వేడుకుంటున్నారు ఏళ్ల తరబడి రోడ్డు సమస్యకు పరిష్కారం కోసం ప్రజలు ఎదురుచూడాల్సిన దుస్థితి ఏర్పడింది, ఈ రోడ్డు మరి ఎక్కడో మారుమూల ప్రాంతానికి చెందినది కాదు జిల్లా కలెక్టరేట్ కు కూత వేటు దూరంలో ఉన్న ఏపీ స్టీల్ రోడ్డు. పాలకులు చేసిన తప్పులకు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో ఈ స్థలం ఏపీ స్టీల్ కి చెందిన కాగా, సంస్థ అవసరాల కోసం రోడ్డు నిర్మించుకోగా, కాలక్రమేనా ప్రజలకు ఈ రోడ్డు దిక్కయింది. ఏపీ స్టీల్ పరిశ్రమ నడిచినంత కాలం వైభవంగా వెలిగిన ఈ రోడ్డు సంస్థ మూతపడ్డాక రోడ్డు గురించి ఆలోచించే నాథుడు కరువయ్యాడు. ఈ రోడ్డు గుండా ప్రయాణించే ప్రియదర్శిని కాలనీ, సీతారాం పట్నం, సోనియా నగర్ మరియు పాల్వంచ పట్టణ ప్రజలకు ప్రాణ సంకటంగా మారింది. ప్రతిరోజు వందలాది వాహనాలు ఈ రోడ్డు మార్గాన ప్రయాణిస్తూ అనేక ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ రోడ్డు లో ఏర్పడిన గుంటల కారణంగా గతంలో అనేకమంది చనిపోయిన సంఘటనలు నమోదు అయ్యాయి. ఉమ్మడి రాష్ట్రంలో సీతారాం పట్నం సబ్ స్టేషన్ పక్కన ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో స్థలాలను ఆసక్తి చూపిన వారికి కేటాయిస్తూ, అప్పటి ప్రభుత్వం ఈ ఏపీ స్టీల్ రోడ్డును ఏపీఐఐసీ లో నమోదు చేసినప్పటికీ విషయ పరిజ్ఞానం లేని అధికారుల వల్ల నేడు తప్పిదాలు జరుగుతున్నాయి. ఏపీ స్టీల్ సంస్థకు సంబంధించిన ఆస్తులను ఎండిసికి గత ప్రభుత్వం అప్పజెప్పినప్పుడు ఈ రోడ్డు ను మినాయించి అప్పజెప్పకుండా పూర్తిగా రోడ్డుతో సహా ఎనఎండీసీ కి అప్పజెప్పడంతో సమస్య మొదటి వచ్చింది. ఎన్ఎండిసి సంస్థ అధికారులు ఈ రోడ్డును స్వాధీనం చేసుకొనుటకు అనేక ప్రయత్నాలు చేస్తూ కొన్ని ఆలోచనతో ముందుకు వచ్చినప్పటికీ అక్కడ ఉన్నటువంటి భూభకాసురులు అందుకు ఒప్పుకోక పోవడం కొసమెరుపు. జ్యోతి నగర్ కు సంబంధించిన భూ భాకాసుర్లు ఎండిసి కి చెందిన స్థలాలను కబ్జా చేసి అమాయకమైన ప్రజలకు అంటగట్టి లక్షలు కడించారు. ప్రస్తుతం వాడుకలో ఉన్న రోడ్డును ఎండిసి స్వాధీనం చేసుకుని జ్యోతి నగర్ కాలనీకి



ఆనుకొని మరొక రోడ్డు వేస్తా అన్నప్పటికీ తాము అక్రమంగా ఆక్రమించి సొమ్ము చేసుకున్న స్థలాలు పోతాయని భూ బకాసురులు అడ్డుపడుతున్నారు. ఇదిలా ఉండగా ప్రియదర్శిని కాలనీ సమీపాన నిర్మించిన తాటిపల్లి విలాస్ యాజమాన్యం ఈ రోడ్డు విషయమై కోర్టును ఆశ్రయించిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఎండిసి రోడ్డు స్వాధీనం కోసం ప్రయత్నించినప్పుడు ఎన్నో ఏళ్ల తరబడి తాము ఈ రోడ్డును వాడుకుంటున్నామని ఇప్పుడు ఈ రోడ్డు మూసేస్తే ప్రత్యామ్నాయం ఏమిటని ప్రశ్నించగా ఎండిసి సిబ్బంది మీకు పాత పాల్వంచ మాజీ శాసనసభ్యులు ఇంటి ముందు నుంచి రోడ్డు ఉందని కావాలంటే పాల్వంచ పట్టణ మ్యాప్ లో చూసుకోండి అంటూ వ్యంగంగా మాట్లాడారని ప్రజలు వాపోతున్నారు. గతంలో మాజీ శాసనసభ్యులు ఇంటిముందు 30 అడుగుల డొంక రోడ్డు ఉండేదని ఆ రోడ్డును కబ్జా చేసింది పాల్వంచ పట్టణానికి చెందిన ప్రముఖుడే అని ఆ ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇండస్ట్రియల్ ఏరియాకు గతంలో 100 అడుగుల రోడ్డు కేటాయించినప్పటికీ నేటి వరకు పనులు మాత్రం ముందుకు కదలకపోవటం వెనుక ఉన్న కారణాలు ఏమిటని పాల్వంచ పట్టణ ప్రజలు గుసగుసలాడుతున్నారు. ప్రతిరోజు ఇండస్ట్రియల్ ఏరియాకు వందలాది భారీ వాహనాలు వస్తున్నప్పటికీ ఈ రోడ్డును రిపేర్ పనులు చేపట్టక పోవటం విస్మయానికి గురిచేస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి ఈ రోడ్డుకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుకుంటున్నారు.; నాలుగేళ్ల నుండి నా సొంత ఖర్చులతోనే మరమ్మతులు: డాక్టర్ సునీల్ రోడ్డు పూర్తిగా గుంతల మయంగా ఏర్పడింది నా సొంత ఖర్చులతో కొంచెం పలుకుబడిని ఉపయోగించి గతంలో మరమ్మతులు చేశాను ఎప్పటికప్పుడు గుంతలను పూడిజేస్తే ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నాను మున్సిపల్ కమిషనర్ కు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నాము అయినా కానీ సమస్య పరిష్కారం కాలేదు గత ప్రభుత్వంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ హయాంలో మరమ్మత్ పనులు చేయించుకున్నాము ఇప్పుడు మాత్రం నాలుగేళ్ల నుండి నా సొంత ఖర్చులతోనే మరమ్మత్తులు చేస్తున్నాను శాశ్వత పరిష్కారం చూపించాలి. ఎలాంటి మరమ్మతులు ఉన్న నా సొంత ఖర్చులతో చేస్తున్నాను.. ఏపీ స్టీల్ అధికారులు రోడ్డు అమ్మేసారని చెబుతున్నారు గతంలో రోడ్డు వేసింది కూడా వారే ఈ రహదారి గుండా తాటిపల్లి విల్లాస్ ప్రియదర్శిని కాలనీ సీతారాంపట్నం వెళ్లే ప్రధాన రహదారి కాబట్టి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపించి శాశ్వత పరిష్కారం చూపించాలి.

# ఐదునెలలు నిండిన గర్బిణీ స్త్రీలకు టిప్పా స్కానింగ్ చేయాలి

## - అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సైదులు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 24 :*

మారుమూల గ్రామాల్లో గర్బిణీస్త్రీలు ఉంటే వారిలో ఐదునెలలు నిండినవారికి తప్పనిసరిగా టిప్పా స్కానింగ్ చేయాలని అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సైదులు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్యసేవలను, టిప్పా స్కానింగ్ పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వర్షాలు కురుస్తున్నందున గ్రామాల్లో



డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్‌తో పాటు వైరల్ ఫీవర్స్ విజృంభించే అవకాశమున్నందున మండలాల్లో పనిచేసే మెడికల్ ఆఫీసర్లు, మెడికల్ సిబ్బంది సమయపాలన పాటించి సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చేరోగుల పట్ల మర్యాదగా నడుచుకొని వారికి సరైన వైద్యచికిత్సలు అందించి తగినన్ని మందులు అందజేయాలన్నారు. అన్ని పీహెచ్‌సీల పరిధిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు గ్రామాల్లో పర్యటిస్తూ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. అన్ని పీహెచ్‌సీల్లో సరిపడా మందులు అందుబాటులో ఉంచుకొని రోగులకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో చైతన్య, డీపీఎంవో పాయం శ్రీనివాస్, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్, హెచ్‌ఈవో గొంది వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత మండపం వద్ద మహా అన్నదానం

*కారేపల్లి: సెప్టెంబర్ 24 ప్రభాతవార్త*

దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా మూడో రోజు బుధవారం దుర్గామాత అన్నపూర్ణదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. కారేపల్లి మండలంలోని లింగం బంజరలో కొలువైన అమ్మవారికి భక్తులు ప్రత్యేక



పూజలు నిర్వహించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దుర్గామాత రోజుకో అవతారంలో దర్శనం ఇస్తుండడంతో దానికి అనుగుణంగా భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. దుర్గామాత విగ్రహాలకు తొమ్మిది రోజుల పాటు ప్రతీ రోజు వివిధ రూపాల్లో అమ్మవారిని అలంకరిస్తూ ప్రజలు తమ భక్తిని చాటుకుంటున్నారు. లింగం బంజర మండపం వద్దకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

# పిచ్చి మొక్కలను తొలగించిన 19వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ చామకూరి.

*ఖమ్మం అర్బన్ సెప్టెంబర్ 24 ప్రభాత వార్త.*

ఖమ్మం నగరం 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ వెంకటనారాయణ దగ్గర ఉండి డివిజన్ లోని సైడ్ డ్రైనేజ్ పక్కన గడ్డి పిచ్చి మొక్కలను మున్సిపల్ కార్మికుల తో బుధవారం శుభ్రం చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ శంకర్, జవాన్ నాగరాజు, పాషా, నర్సి రెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి ్ర, కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్సాహంగా ఉద్యోగుల బతుకమ్మ సంబరాలు

*ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 24 ప్రభాత వార్త:*

బతుకమ్మ సంబరాల్లో భాగంగా తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా మహిళా ఉద్యోగులు ఆధ్వర్యంలో సంఘం కార్యాలయంలో నాన బియ్యం బతుకమ్మను ఉత్సాహంగా జరుపుకున్నారు .కార్యక్రమానికి



టీఎన్జీవోస్ అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాస్ శ్రీనివాస్ కొనదల బుల్లెట్ శీను మాజీ తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు కోడి లింగయ్య నాలుగో తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గూగుల్ బిక్కు వెంకన్న ఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు కార్యదర్శి వేలాద్రి . నానబియ్యం బతుకమ్మ పండుగ ప్రత్యేకతను వివరించారు ప్రపంచంలో పూలతో పూజించే పండుగ బతుకమ్మ అని వారు పేర్కొన్నారు మహిళా ప్రతినిధులు అంజమ్మ గిరిజ కుమారి సీత ఝాన్సీ మాధవి ప్రమీలారా అని వనిజ అరుణ విజయ్ కుమారి ఇందిరా స్వరూప రాధా ప్రమీల రాణి రజిని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాన బియ్యం బతుకమ్మ వేడుకలు

*ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:*

ఖమ్మం 56వ డివిజన్ విజయనగర్ కాలనీ శ్రీ షిరిడి సాయి బాబా



మందిర ప్రాంగణంలో నాన బియ్యం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు . మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంప్రదాయాలతో ఈ బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు . స్థానిక మహిళలు , చిన్నారులు ఉత్సాహంగా బతుకమ్మ ఆటలు , కోలాటాలు ఆడారు . అనంతరం ప్రసాద వితరణ , బతుకమ్మ నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి . ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు ప్రముఖులు పాల్గొన్నారు .






# గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన నిందితుల ఆస్తుల జప్తు

## .ఇ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు

*పినపాక,ప్రభాత వార్త,సెప్టెంబర్ 24.*

నిషేధిత గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన నిందితుల ఆస్తుల జప్తు చేయబడతాయని ఇ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు.ఇ బయ్యారం పోలీస్ స్టేషన్ లో బుధవారం అయన మాట్లాడుతూ ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్ లో2024 జూన్ 29న నమోదైన ద్రిప్రి.న్రి.78/2024, U/s 8(c) r/w 20(b)(ii)(C), 27A, 29 of NDPS Act-1985 కేసులో ముద్దాయిలు,వారి బంధువుల సంబందించిన ఆస్తులను



ఫైనాన్షియల్ ఇన్వెస్టిగేషన్ లో భాగంగా వారి పేరు మీద ఉన్న ఒక ట్రాక్టర్,ఒక కారు,ఒక ఆటో,4 మోటార్ సైకిల్,03 గృహాలను చెన్నై కాంపిటేటివ్ అథారిటీ తో ఫ్రీజింగ్ ఆర్డర్ తీసుకోవడం జరిగిందన్నారు.వీటి విలువ మొత్తం సుమారు 23,52,116 రూపాయలని,కోర్టు వారి ఉత్తర్వులతో ఇట్టి కేసులో ముద్దాయిలయిన నలుగురికి సంబంధించిన ఆస్తులను,వారి బంధువుల ఆస్తులను జప్తు చేయడం జరిగిందని సి ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేసి సంపాదించిన ముద్దాయిల ఆస్తులను,అట్టి డబ్బుతో వారి బంధువుల పేరు మీద కొనుగోలు చేసిన ఆస్తులను సైతం జప్తు చేయడం జరిగిందని అయన వెల్లడించారు.ఆస్తులు జప్తు చేయబడిన ముద్దాయిలు 1,జాటోత్ విజయ్,2,జాటోత్ భాస్కర్.3,జాటోత్ సురేష్ !! కన్నా ,4,నునావత్ గణేష్ మహబూబాబాద్ జిల్లా వాసులుగా గుర్తించిగంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన విరిని జైలుకు పంపించడమే కాక వారి ఆస్తులను జప్తు చేసే విధంగా కృషి చేసిన ఏడూళ్ళ బయ్యారం సిఐ వెంకటేశ్వర్లు,సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

# రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ యువ నాయకుడు మృతి

**యువకుడి మృతితో గ్రామంలో విషాదఛాయలు**

**మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

*చంద్రుగొండ ప్రభాతవార్త*

మంగళవారం రాత్రి రుద్రంపూర్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో చంద్రుగొండ గ్రామానికి చెందిన మహమ్మద్ ఇస్మాయిల్, సాధిక్ ఉన్నిషా బేగం, దంపతుల రెండో కుమారుడు కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకుడు మహమ్మద్ సాజీద్ హుస్సేన్ (సజ్జు ) 28 మృతి చెందాడు.మంగళవారం ఉదయం ఎంత చంద్రుగొండలో నే ఉన్న తన షాపు వద్ద పనులు ముగించుకొని తన ఏడు నెలల కొడుకు ఆరోగ్యం బాగోలేదని ఆసుపత్రిలో ఉన్నాడని కొడుకుని చూసేందుకు వెళ్తుండగా మార్గమధ్యలో తాను నడుపుతున్న ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురై మృత్యువాతపడ్డాడు. మృతుడికి భార్య ఏడు నెలల బాబు ఉన్నాడు. యువ నాయకుడు మృతి చెందిన విషయం తెలుసుకున్న అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బుధవారం ఉదయం చంద్రుగొండ చేరుకొని మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చే అనంతరం ఆసుపత్రికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనో ధైర్యాన్ని కల్పించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం వైద్యులతో మాట్లాడి శివ పరీక్షలు త్వరగా నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పజెప్పాలని ఆదేశించారు. దీంతో వైద్యులు హుటాహుటిన ఆసుపత్రికి చేరుకొని మృతదేహాన్ని శివ పరీక్షల నిర్వహించారు. మృతదేహాన్ని సందర్శించిన వారిలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మాలోత్ బోజ్యానాయక్, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి , మండల నాయకులు సారేపల్లి శేఖర్,



యువజన మండల అధ్యక్షుడు చిన్నంశెట్టి మహేష్, కీసర కిరణ్ రెడ్డి, సంకా శంకర్, పుల్లయ్య, బుంగ శ్రీను, ఉపాధ్యాయుడు ఇస్లావత్ వీరన్న, రామారావు, ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

# అధ్వానంగా ఐఏఎస్ అధికారులు పయనించే రహదారి......!

**-ఐటిడిఏ రోడ్డు మరమ్మతులు చేపట్టాలి**
**-సిపిఐ(ఎం)ఆధ్వర్యంలో నిరసన, ప్రదర్శన, ఐటిడిఏ ముందు ధర్నా**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

ఐఏఎస్ అధికారులైన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, భద్రాచలం సబ్ కలెక్టర్ ప్రతిరోజు పైనుంచి రహదారి అత్యంత అధ్వానంగా తయారైన పట్టించుకునే నాధుడు లేదని గుంటలమయమైన ఐటిడిఏ రోడ్డుని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సిపిఐ ఎం ఆధ్వర్యంలో కొమరం భీమ్ విగ్రహం నుండి నిరసన, ప్రదర్శన నిర్వహించి ఐటిడిఏ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ మాట్లాడుతూ భద్రాచలానికి చెందిన ఇద్దరు ఐఏఎస్ అధికారులు అనునిత్యం పయనించే రోడ్డు ఐటిడిఏ రోడ్డు అని, అంతేకాకుండా భద్రాచలం పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్‌తో సహా ఏ ఇతర ఉన్నత అధికారులైన పయనించే ఈ రహదారి గత ఆరు నెలలుగా గుంతల మయమై అధ్వానంగా తయారైన పంచాయతీ అధికారులు గానీ ఆర్ అండ్ బి అధికారులు గానీ పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు అత్యంత రద్దీగా ఉండే ఈ రోడ్డు మరమ్మతులకు నోచుకోకపోవడం వల్ల ఎన్నో ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్నారు. రోడ్డుపై ఏర్పడ్డ గుంతలలో వర్షపు నీరు నిలిచి ద్విచక్ర వాహనాలే కాకుండా ఆటోలు సైతం ప్రమాదాలకు గురవుతున్నాయని అన్నారు. గత రెండు నెలలుగా సిపిఐఎం చేపట్టిన మాస్ లైన్ కార్యక్రమంలో భాగంగా ఐటిడిఏ రోడ్డు సందర్శించగా ఇక్కడి వ్యాపారస్తులు ప్రజలు ఐటిడిఏ రోడ్డు స్థితిపై తమ ఆవేదనను సిపిఐ ఎం నాయకత్వం వద్ద వెల్లబోసుకున్నారని అన్నారు. 43 గిరిజన మండలాలకు జవాబు దారిదితనంగా ఉన్న ఐటిడిఏ కెళ్లే ప్రధాన రహదారి ఇంత అధ్వానంగా తయారైతే మారుమూల గిరిజన ప్రాంతాల పరిస్థితి ఏమిటని ఏజే రమేష్ ప్రశ్నించారు. భద్రాచలం గ్రామ పంచాయతీకి ప్రత్యేక అధికారిగా ఐటిడిఏ పిఒనే ఉన్న నేపథ్యంలో వెంటనే పంచాయతీ నిధులతోనైనా ఐటీడీఏ ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో సిపిఐ ఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు.

**-రహదారి సమస్యపై ఉన్నత అధికారులతో చర్చించి పరిష్కారం చూపుతాం....ఐటీడీఏ ఏఓ**

ఐటిడిఏ రహదారిని మరమ్మతులు చేపట్టాలని సిపిఐఎం చేపట్టిన ధర్నా వద్దకు వచ్చిన ఐటిడిఏ ఏవో వినతి పత్రాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రహదారి గుంతల మయం అయిన మాట వాస్తవమేనని సిపిఐ ఇచ్చిన వినతి పత్రంపై ఉన్నతాధికారులకు నివేదించి వీలైన త్వరగా మరమ్మతులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, సున్నం గంగ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పొరెల్లి సంతోష్ కుమార్, డి.సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి, పుస్తెల జ్యోతి, కుంజ శ్రీనివాస్, జీవనజ్యోతి, ఎస్. అజయ్ కుమార్, డివైఎఫ్ఐ నాయకులు సతీష్ బాబు, సీనియర్ నాయకులు బిబిజి తిలక్, పిల్ల ఎంకన్న, ఎం. నుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.






## శ్రీలలితా పరమేశ్వరి ఆలయాన్ని దర్శించిన ఏఎస్పీ

*భద్రాచలంకల్చరల్,ప్రభాతవార్త :*



భద్రాచలం శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భద్రాచలం శాంతినగర్ కాలనీలోని శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి ఆలయాన్ని భద్రాచలం అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఏఎస్పీ) విక్రాంత్ కుమార్ సింగ్ సందర్శించారు. మూడవరోజు అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తున్న లలితా పరమేశ్వరి అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు.అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాలను వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన భద్రాచలంలో ప్రజలకు దేవునిపై ఉన్న భక్తిభావం ఎంతో గొప్పదని ప్రశంసించారు. ప్రజలందరికీ పోలీస్ శాఖ తరఫున దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఉత్సవంలో శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి అధ్యక్షులు ఎమ్మెస్ఎన్ రాజు, కార్యదర్శి భోగాల శ్రీనివాస్ రెడ్డి, భాస్కర రావు, కొడాలి శ్రీనివాస్ సన్, బెల్లంకొండ పుష్పగిరి, బందారు రాము, కొడాలి చంటి, నాగేశ్వరరావు, లక్ష్మణరావు, దుర్గాప్రసాద్, సాయిరాం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యశాల నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలి

**చరవాణి ద్వారా ఆర్ అండ్ బి ఈఈకి ఆదేశం**
**పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**

*బూర్గంపహాడ్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ పర్యటనలో భాగంగా పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాల ను బుధవారం పరిశీలించారు. నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని వేగంగా చేపట్టాలని డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేయాలని చరవాణి ద్వారా ఆర్ అండ్ బి శాఖ ఈఈని ఆదేశించారు. అలాగే మండల పరిధిలోని బూర్గంపహాడ్ నుండి సారపాక, బూర్గంపహాడ్ నుండి మొరంపల్లి బంజర, కిన్నెరసాని బ్రిడ్జి వరకు, బూర్గంపహాడ్ నుండి తెలంగాణ సరిహద్దు కుక్కునూరు రోడ్డు,సారపాక నుంచి మొండి కుంట వరకు రోడ్లు రెండు మూడు రోజుల్లో మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాలలో రోగులను సరియైన వైద్యం అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రోగులకు పెట్టే భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, పినపాక నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, వైద్యశాల సూపరిండెంట్ ముక్కంటేశ్వర రావు, వైద్యులు, పార్టీ టౌన్ అధ్యక్షులు మందా నాగరాజు, కైపు శ్రీనివాసరెడ్డి ,భజన ప్రసాద్, గుండె వెంకన్న, గోనెల ప్రతాప్, నాయకులు, కార్యకర్తలు,వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గ్రీన్ భద్రాద్రి సేవలు రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలి

**-తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు**

*భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :*



భవిష్యత్తు మానవాళి మనుగడకు, అధిక ఉష్ణోగ్రతల నియంత్రణకు, వాతావరణ సమతుల్యతకు, కాలుష్యనివారణకు మొక్కలు నాటడమే సరియైన పరిష్కారం. అటువంటి మొక్కలు నాటుతూ, వాటి సంరక్షణే పరమావధిగా పనిచేస్తున్న గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయం అని భద్రాచలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు తెలియజేసారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయం నందు గ్రీన్ భద్రాద్రి వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాచలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గ్రీన్ భద్రాద్రి వారు పద్నాలుగు సంవత్సరాలుగా మొక్కలు నాటడం, వాటిని సంరక్షిస్తూ భద్రాచలం ప్రజలకు వేసవి తాపాన్ని కొంతవరకు తగ్గించారని, భవిష్యత్తులో వీరి సేవలు భద్రాచలానికే పరిమితం కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింపచేయాలని, ఇంత చక్కటి కార్యక్రమాలను బాధ్యతగా నిర్వర్తిస్తున్న గ్రీన్ భద్రాద్రి వారికి మా యొక్క సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టె లలిత, కో.ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, తిప్పన సిద్దులు, గ్రీన్ భద్రాద్రి ట్రస్ట్ అధ్యక్షులు యేగి సూర్యనారాయణ, ఫాస్ట్ ప్రెసిడెంట్ పల్లింటి దేశప్ప, కామిశెట్టి కృష్ణార్జునరావు, గంగాధర వీరయ్య, డా. శివరామకృష్ణ ప్రసాద్, బిర్రు సుధాకర్, రామరాజు , ఆర్.ఐ. నరసింహ రావు, సీతామహాలక్ష్మి, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్ఎస్ డే వేడుకలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ప్రభుత్వ జూనియర్ కళాశాల దుమ్ముగూడెం ప్రాంగణంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) డే వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. కృష్ణవేణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ..విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ యొక్క ప్రాధాన్యం వివరించారు. తెలుగు అధ్యాపకుడు కె.పి.డి. వరరాజు మాట్లాడుతూ, విద్యార్థులు తమ గ్రామాల్లో పెద్దలకు పేరు రాయడం నేర్పించడం ద్వారా అక్షరాస్యత పెంపొందించడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. అలాగే మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలు గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు గ్రామ ప్రజలతో మమేకమై వారి అభివృద్ధికి తోడ్పడితే నిజమైన ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ అవుతారని అన్నారు.బోటనీ అధ్యాపకుడు పవన్ కుమార్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లెల శ్రీనివాసరావులు మాట్లాడుతూ... విద్యార్థులు నాయకత్వ లక్షణాలు, సహకార భావం, సామాజిక బాధ్యత నేర్చుకుని మంచి సమాజ నిర్మాణానికి తోడ్పడాలని సూచించారు.అనంతరం ప్రిన్సిపాల్ అధ్యాపకులు, విద్యార్థులు కలిసి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లెల శ్రీనివాసరావుని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆదివాసి రాష్ట్ర నాయకులకు ఘన స్వాగతం

*బూర్గంపహాడ్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:*

ఈనెల 28 న ఛలో భద్రాచలం ధర్మయుద్ధం కార్యక్రమంలో భాగంగా జన చైతన్య జోడో యాత్ర"సందర్భంగా ఆదివాసి రాష్ట్ర నాయకులు కార్యాచరణ కమిటీ చైర్మన్ చుంచురామకృష్ణ కు బుధవారం మండల కేంద్రంలో ఆదివాసి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ఆదివాసి ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదంతో సారపాక నుండి గుట్ట లక్ష్మీపురం వరకు ర్యాలీగా వెళ్లి గ్రామంలో తాటి వంశస్తుల ఆరాధ్య దైవం పుజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘం మండలం అధ్యక్షులు తాటిసత్యనారాయణ, కన్వీనర్ గనిబోయిన చిచిరయ్య,మాజీ జెడ్పీటీసీ బట్టావిజయ్ గాంధీ,సున్నం.భిమరాజు,బొర్రా భద్రయ్య,పొడియం నరేంద్ర,కురసం వెంకన్న,గోవింద్,మెండి బాస్కార్, దనసరి శ్రీను,నాగేరావు.ముర్రం రాంబాబు,పాయం.రాజు,కణితిదేవ,కాక శ్రీను,ఆదివాసీ పెద్దలు, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అన్నపూర్ణాదేవి అలంకారంలో దుర్గా అపరమేశ్వరి అమ్మవారం దర్శనం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల కేంద్రంలో గల శ్రీశ్రీశ్రీ ఆత్మ రామ చంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణం లో నిర్మితమైన ఆది పరాశక్తి, మహా స్వరూపమైన దుర్గా పరమేశ్వరి అమ్మవారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు దుమ్ముగూడెం యూత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నారు. కాగా బుదవారం పలకిల,రుక్మిణి ఇచ్చినట్టువంటి పట్టు చీరతో అమ్మవారికి అలంకరించగా అన్నపూర్ణదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతి రోజు సాయంత్రం వేళల్లో బతుకమ్మ ఉత్సవాలు జరుగుతున్నాయి. మహిళా భక్తులు బతుకమ్ములు తయారీ చేసి, బతుకమ్ములకు భక్తి శ్రద్ధలతో పూజించి, ఆటపాటలతో ఆడి, పాడి, ప్రతి రోజు పవిత్ర గోదావరిలో కలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ, మహిళా భక్తులు, పిల్లలు, పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పాలనలో సంక్షేమం,అభివృద్ధి

**ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి**

**రూ 5.80 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు**

**వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్**





**జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 24 :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ పాలన కొనసాగుతుందని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే బుధవారం విస్తృతంగా పర్యటించి అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర విభజన అనంతరం కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రమని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని ఆరోపించారు. ప్రజాభీష్టం మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటికి రాష్ట్రం వేల కోట్ల రూపాయలు అప్పుల్లో ఉందని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ హామీలను నెరవేర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్కా ప్రణాళికను రూపొందించుకొని ముందుకు సాగుతున్నారని అన్నారు. పదేళ్లపాటు రాష్ట్రంలో ఏ ఒక్క పేద కుటుంబానికి రేషన్ కార్డు రాలేదని, ఎన్నికల హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అంతేకాక పేదలందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్న గత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. రైతాంగానికి వ్యవసాయ రుణాల మాఫీ, రైతు భీమా వంటి పథకాలను పకడ్బందీగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ద్వారా నిరు పేదలను ప్రభుత్వం ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. పేదలకు ఉచితంగా గృహ విద్యుత్తు, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలు అమలు సైతం విజయవంతం అయ్యాయని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసుకొని నిరుపేద కుటుంబాల ఇళ్ల నిర్మాణం కోసం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని కూడా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. అటవీ ప్రాంత సరిహద్దు గ్రామం సూరారం గ్రామం పక్కనే ఉన్న వాగుపై సుమారు 20 లక్షల వ్యయంతో వంతెన నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. ఈ వాగుపై వంతెన లేకపోవడంతో గ్రామస్తులు ఎన్నో ఏళ్ల నాటి నుంచి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామస్తులకు ఇచ్చిన హామీ మేరకు వాగుపై వంతెన నిర్మాణంతో పాటు నూతనంగా గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని పూర్తిచేసుకుని ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. మండలంలో అవసరమైన అన్నిచోట్ల వంతెనలతో పాటు రహదారుల నిర్మాణాలు జరిపేందుకు కచ్చితంగా కృషి చేస్తానని అన్నారు. .. రూ 5.80 కోట్ల పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విస్తృతంగా పర్యటించి రూ 5.80 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకు స్థాపన కార్యక్రమాలను చేపట్టారు. మండల కేంద్రం నుంచి పాపకొల్లు గ్రామం వరకు డిఎంఎఫ్టీ నిధులు 5 కోట్లతో మూడున్నర కిలోమీటర్ల మేర డబుల్ లైన్ తారు రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. సుమారు 30 లక్షల వ్యయంతో సూరారం, వినోబానగర్, రామచంద్రాపురం గ్రామాల్లో నిర్మించిన సిమెంట్ రోడ్డు నిర్మాణాలను ప్రారంభించారు. వీటితోపాటు 60 లక్షల వ్యయంతో సూరారం, కొత్తూరు, గుండ్లరేవు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాలను కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 12 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. రామ చంద్రపురం లో జరిగిన కార్యక్రమంలో వీరభద్రా పురం గ్రామస్తులు సైడ్ డ్రైనేజీ లేకపోవడంతో వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే తక్షణ చర్యలు తీసు కోవాలని మండల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రహదారులు, భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, ఎంపీఓ తులసీరామ్, పిఆర్ ఏఈ అశోక్, ఆర్అండ్ బీ ఏఈ గణేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతా రాములు, జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్, ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, నున్న రంగారావు, నర్వనేని పుల్లారావు, వేల్పుల నరసింహారావు, రామిశెట్టి రాంబాబు, నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ హలవత్ రఘు, దుద్దుకూరు సుమంత్, కొలిపాక వెంకటేశ్వర్లు, ధరావత్ రాంబాబు, గోపు రామకృష్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు గుగులోతు ప్రియాంక నాయక్ పలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సేవా సభ్యులకు, లేడీస్ క్లబ్ సభ్యులకు ఆటల పోటీలు..



**రుద్రం పూర్,ప్రభాతవార్త, సెప్టెంబర్ 24:** ఫ్యామిలీ డే మరియు బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం. షాలేం రాజు ఆదేశాల మేరకు, సేవ ప్రెసిడెంట్ జి. మధురవాణి సూచనల మేరకు తేదీ. 24.09.2025 (బుధవారం) రోజున కొత్తగూడెం ఏరియాలోని రామవరం సేవా సభ్యులకు, రుద్రంపూర్ సేవా సభ్యులకు, ధన్బాద్ సేవా, గౌతంపూర్ సేవా సభ్యులకు అలాగే లేడీస్ క్లబ్ సభ్యులకు వివిధ రకాల ఆటల పోటీలను ప్రారంభించి నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి విచ్చేసినారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డే మరియు బతుకమ్మ వేడుకలలో భాగంగా ఈ ఆటల పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీలలో గెలుపొందిన వారికి తేదీ 27.09.2025 సాయంత్రం 06:30 గంటలకు ప్రగతివనం నందు నిర్వహించే ఫ్యామిలీ డే మరియు బతుకమ్మ వేడుకలలో బహుమతులు బహుకరించడం జరుగుతుందని తెలియజేశారు.అలాగే తేదీ.27.09.2025న జరిగే ఫ్యామిలీ డే మరియు బతుకమ్మ వేడుకలకు ఉద్యోగులు, మహిళలు మరియు వారి కుటుంబ సభ్యులతో అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా క్రీడల్లో పాల్గొనుటకు వచ్చిన సింగరేణి సేవ సమితి సభ్యులకు మరియు లేడీస్ క్లబ్ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు పాటు పద్మజా కోటిరెడ్డి, లేడీస్ క్లబ్ సెక్రటరీ సునీతా మురళి, సేవా సెక్రెటరీ వై.అనిత, లేడీస్ క్లబ్ మహిళలు, సేవా సభ్యులు పాల్గొన్నారు.

## గ్రంథాలయములో నేడు బతుకమ్మ సంబరాలు

**చైర్మన్ వీరబాబు**



**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్24 ప్రభాతవార్త:** స్థానిక జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణలో ప్రభుత్వ ఆదేశానుసారం గురువారం బతుకమ్మ సంబరాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు చెప్పారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గురువారం మధ్యాహ్నం రెండు గంటల నుండి జరిగే ఈ వేడుకకు మహిళా అధికారులతో పాటు ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గృహిణులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకంగా నిలిచే బతుకమ్మ వేడుక తెలంగాణ జీవనాడి అని, అంగరంగ వైభవంగా పూల పండుగను కలిసికట్టుగా జరుపుకుందామని చెప్పారు. ఈ సమావేశంలో కార్యదర్శి కరుణ కుమారి, గ్రంథ పాలకురాలు మణి మృదుల గ్రంథాలయ సిబ్బంది పాఠకులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు




## కొమరం భీమ్ నగర్ గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలి

**సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు**

**ములకలపల్లి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :** కొమరం భీమ్ నగర్ గ్రామానికి విద్యుత్ సౌకర్యంతో పాటు మంచి నీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించి రేంజర్ రవి కిరణ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని మంగళ గుట్ట గ్రామ దగ్గరలో ఉన్న కొమరం భీమ్ నగర్ గ్రామానికి విద్యుత్ సౌకర్యం మంచినీటి సౌకర్యం లేక అక్కడి ఆదివాసీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తుల సమస్యలు వర్ణాతీతమని అనేక సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు.కొమరం భీమ్ నగర్ గ్రామా ఆదివాసి ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వని డిమాండ్ చేశారు. వలస ఆదివాసీలకు కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లు వెంటనే జారీ చేయాలని అన్నారు. కొమరం భీమ్ నగర్ ఆదివాసీల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఊకంటి రవికుమార్, నిమ్మల మధు, గ్రామస్తులు, పోడియం రాజు, దేవా, జోగయ్య, పోడియం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

**ములకలపల్లి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వేపలగడ్డ గ్రామానికి చెందిన కొంగల స్వప్న రాణి ఈ నెల 15వ తేదీన ములకలపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వస్తానని చెప్పి ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో బుధవారం ఆమె భర్త కొంగల సుధాకర్ ఫిర్యాదు మేరకు ఎస్సై మధుప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా జాతీయ సేవ పథకం వేడుకలు

**ములకలపల్లి సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారంజాతీయ సేవ పథకం డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత శ్రమదానం, క్లిన్ అండ్ గ్రీన్ ,స్వచ్ఛత పరిశుభ్రత చేయడంతో పాటు ముగ్గుల పోటీలు, పోస్టల్ పెయింటింగ్ ,వ్యాస రచన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రదానాచార్యులు ఎస్ కల్పన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అతహర్ అలీ,కళాశాల అధ్యాపకులు రాజేశ్వరి, చంద్రశేఖర్, కుమారస్వామి, సుధాకర్, రాణి,సూచరిత, చంద్రమోళి, సతీష్, ప్రమీల, వాణీ, అనిత,రజిని,సుప్రియ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతకంతో పాడిగేదె మృతి

**పాలఉత్పత్తిపై వచ్చే ఆదాయంతో కుటుంబ పోషణ కొనసాగేదని.**

**కన్నీటీ పర్యంతమైన రైతు కుటుంబం**

**అన్నపురెడ్డిపల్లి,సెప్టెంబర్ 24(ప్రభాతవార్త):** విద్యుత్ షాక్కు గురై పాడి గేదె మృతి చెందిన సంఘటన పెంట్లం గ్రామంలో బుధవారం నెలకొంది. అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం గ్రామస్తుడు చిన్నం శ్రీనివాసరావుకు చెందిన పాడి గేదె.మేతకు వెళుతున్న క్రమంలో గ్రామంలోని వాటర్ ట్యాంక్ సమీపంలో త్రీ ఫేస్ కరెంట్ లైన్కు ఉన్న 25 కేవి ట్రాన్స్ఫార్మర్కు అమర్చున్న ఎర్త్ పైపును తాకి అక్కడికక్కడే మృతి చెందింది.గేదె యజమానుడు చిన్నం శ్రీనివాసరావుకు పశువుల కాపరులు,గ్రామస్తులు సమాచారం అందించారు.సంఘటన స్థలానికి చేరుకున్న రైతు కుటుంబీకులు విలపిస్తూ... గేదె పాలతో వచ్చే ఆదాయం పైనే కొంతమేరకు కుటుంబపోషణ కొనసాగేదని.కన్నీటీపర్యంతమయ్యారు. టీజీఎన్పీడీసీఎల్ శాఖ ఏఈ సాయి తరుణ్,కరెంట్ లైన్మెన్ రాజా. సంఘటన స్థలానికి చేరుకొని.అధిక వర్షాల ప్రభావంతో ట్రాన్స్ఫార్మర్ దగ్గర భూమిలో అమర్చిన ఎర్త్ పైపులో ఏర్పడిన లోపం కారణంగా పశువు మృతి చెందిందని నిర్ధారించారు.పశువును కోల్పోయిన రైతు కుటుంబంకు విద్యుత్ శాఖ ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు సహకరిస్తామని. సాయి తరుణ్ తెలియజేశారు.

# విద్యార్థి దశలోనే సమాజ సమస్యల పట్ల అవగాహన ఉండాలి

బూర్గంపహాడ్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:

బూర్గం పహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జాతీయ సేవా పథకం దే వేడుకలు కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ సిహెచ్. నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఎన్ ఎస్ ఎస్ ప్రాధాన్యం తెలుసుకోవాలని సూచించారు. 1969లో మహాత్మా గాంధీ జన్మ శతాబ్ది సందర్భంగా, గాంధీ సిద్ధాంతాలను యువతలో విస్తరించేందుకు, సేవాభావాన్ని పెంపొందించేందుకు భారత ప్రభుత్వం జాతీయ సేవా పథకాన్ని ప్రారంభించిందని గుర్తుచేశారు. విద్యార్థి దశలోనే సమాజ సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి ముందడుగు వేయడం చాలా ముఖ్యం అని అన్నారు. విద్యార్థులు స్వచ్ఛత, క్రమశిక్షణ, పౌర బాధ్యతలు అలవర్చుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. సీనియర్ ఫిజిక్స్ లెక్చరర్ ఎన్ ఎస్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ గ్రామాల్లో పెద్దలకు పేరు రాయడం నేర్పించడం ద్వారా అక్షరాస్యత



పెంపొందించడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. అలాగే మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలు గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు గ్రామ ప్రజలతో మమేకమై వారి అభివృద్ధికి తోడ్పడితే నిజమైన ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ అవుతారని అన్నారు. సీనియర్ మాథ్స్ లెక్చరర్ కొండా ముకుందాం మాట్లాడుతూ, విద్యార్థులు పరిసర పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, తమ ఇల్లు, పాఠశాల, కళాశాల, గ్రామాలను శుభ్రంగా ఉంచే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. శుభ్రతలోనే ఆరోగ్యం ఉంటుంది, ఆరోగ్యంలోనే అభివృద్ధి ఉంటుంది అని అన్నారు. తరగతి గదులు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవడం విద్యార్థుల సమష్టి బాధ్యత అని గుర్తు చేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ అంటే నేను కాదు మనం అనగా వ్యక్తిగత ప్రయోజనాల కంటే సమాజ ప్రయోజనాలే ముఖ్యమైనవి అని వివరించారు. ఎన్ ఎస్ ఎస్ భారత ప్రభుత్వ యువజన శక్తి, క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ముఖ్యమైన యువజన సేవా కార్యక్రమమని, విద్యార్థుల్లో సామాజిక సేవా భావన, జాతీయ సమైక్యత పెంపొందించడమే దీని లక్ష్యం అని పేర్కొన్నారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలు, సహకార భావం, సామాజిక బాధ్యత నేర్చుకుని మంచి సమాజ నిర్మాణానికి తోడ్పడాలని .సూచించారు ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దివ్యాంగ చిన్నారికి ఆపన్నహస్తం

## మానవత్వం చాటిన రంజిత్ నాయక్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో నివసిస్తున్న 13 ఏళ్ల దివ్యాంగురాలు చిట్టి జీవనోపాధి సమస్యలతో సతమతమవుతోంది. తల్లి అనారోగ్యంతో మంచానికే పరిమితమవ్వ గా, అమ్మమ్మ అలిమా సంరక్షణలో ఆ చిన్నారి జీవనం సాగిస్తోంది. పోషణలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని చిట్టి అమ్మమ్మ అలిమా చేతన మీసేవ నిర్వాహకుడు భూక్యా రంజిత్ నాయక్ కు తెలపగా మానవతా దృక్పథంతో స్పందించారు. బుధవారం ఆమె కుటుంబానికి అండగా నిలుస్తూ 25 కిలోల బియ్యంను మదర్ థెరిస్సా వ్యయస్థాపక అధ్యక్షులు కొప్పుల మురళి, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు భూక్యా మాన్ సింగ్ , ప్రభుత్వ ఉపాధ్యాయులు దారావత్ భాస్కర్ చేతుల మీదుగా చిన్నారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ భూక్యా రంజిత్ నాయక్ లాంటి సేవా దృక్పథాన్ని ఆదర్శంగా తీసుకొని వారికి తోచిన సహాయం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో భూక్యా రంజిత్ నాయక్, కొండపల్లి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి దిగుమతిపై ఉన్న॥ టాక్స్ రద్దు చేయడం కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చడానికే

## -సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :

సీపీయం పార్టీ దుమ్ముగూడెం కాటాయిగూడెం శాఖ సమావేశం కాక కృష్ణ అధ్యక్షతన కాటాయగూడెంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ .. భారత వాణిజ్య విధాన రూపకల్పనలో రైతుల ప్రయోజనాలకు భంగం కలిగించబోమని ఆగస్టు ఏడున ప్రధానమంత్రి చెప్పారు. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుండి మాట్లాడుతూ.. రైతులు, పశు పోషకులు, మత్స్యకారులు రక్షణ కోసం గట్టి గోడలుగా నిలుస్తామని చెప్పారు. నాలుగు రోజుల్లో మాట మార్చి ఆగస్టు 19న పత్తి దిగుమతులపై ఉన్న 11 సుంకాన్ని ఎత్తివేసి మొదట అక్టోబర్ 31 వరకు అని తర్వాత డిసెంబర్ 31 వరకు పొడిగించారు. మాటలు మాత్రం రైతులకు చెబుతూ కార్పొరేట్లకు లాభం వచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వ చర్యలు ఉన్నాయని విమర్శించారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల దసరా తర్వాత పత్తి తీసే రైతులు దేశవ్యాప్తంగా నష్టపోతారని ఆయన విమర్శించారు. ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,72,937 ఎకరాలలో పత్తి పంట సాగు లో ఉందని, దీనిలోంచి 26 లక్షల 56 వేల 140 క్వింటాళ్ల పత్తి దిగుబడి రానట్లు వ్యవసాయ శాఖ అంచనా కట్టిందని, ఈ రైతాంగం ప్రభుత్వ నిర్ణయం వల్ల పూర్తిగా నష్టపోయే పరిస్థితి కనపడుతుందని, 2025 - 26కు గాను ప్రభుత్వం నిర్ణయించిన సీసీఐ మద్దతు ధర రూ.8110 రూపాయల కంటే తక్కువ ధరకే విదేశాల నుంచి దిగుమతి అవుతుందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని పత్తి దిగుమతి పై 11 సుంకాన్ని కొనసాగించాలని కోరారు. ఇప్పటికే ఎరువుల మీద సబ్సిడీలో రూ.60000 కోట్లు కోత పెట్టిన ప్రభుత్వం యూరియా అందకుండా రైతాంగాన్ని ఇబ్బంది పెడుతుందని, తద్వారా దిగుబడులు తగ్గి వ్యవసాయ రంగ నిర్వీర్యం అయిపోవడానికి ప్రభుత్వం తెర వెనుక నుండి నుంచి కృషి చేస్తుందని ఆయన ఆరోపించారు. రైతాంగం పట్ల పాలక ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తర్వాత ఒక మాట చెబుతూ రైతాంగాన్ని దెబ్బతీస్తున్నారని, రైతాంగం వీరికి గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు కాక కృష్ణ, మర్మం సమ్మక్క, కొరసా నాగరాజు, సర్వేశ్వరరావు, శ్రీరాములు, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఫర్నిచర్ హోమ్ నీడ్స్ షాప్ ప్రారంభం

కల్లూరు సెప్టెంబర్ 24, ప్రభాతవార్త




కల్లూరు మున్సిపాలిటీ పరిధి కప్పల బంధం రోడ్డులో గల లక్కినేని రమేష్ ఇంటి ఎదురుగా ఉన్న నూతన భవనంలో బుధవారం శ్రీ ఫర్నిచర్ హోమ్ నీడ్స్ షాప్ ను రిటైర్డ్ మహిళా ఉపాధ్యాయురాలు భారత్ సీతారత్నం కొండలరావు అంగరంగ వైభవంగా ప్రారంభించారు. డబుల్ కాటన్ మంచాలు, కుర్చీలు, మిక్సీలు, ఇతర సామాన్లు సరసమైన ధరలకు లభిస్తాయని పారా కొండలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బతుకమ్మకు బుట్టలు సిద్ధం

కల్లూరు సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



కల్లూరు లోని ఏకలవ్య కాలనీ వద్ద బతుకమ్మకు బుట్టలు సిద్ధం చేసి అమ్మకానికి ఉంచా రు. ఆధ్యాత్మికంగా ఆ బుట్టల ద్వారా పువ్వులను అల్లి వాటిని వేదికగా ఉంచి పూజిస్తారు. ఇదే అదునుగా ఏకలవ్య కాలనీ వారు బుట్టలను తయారు చేసి సిద్ధం చేశారు ఈ సమయంలో వారు 2000 నుంచి 5000 వరకు ధరను పెంచేశారు అయినా అవసరం కాబట్టి ఎంత ధర అయినా కొనుగోలు చేసుకుని భక్తులు వెళ్తున్నారు. ఇక్కడకు ఇతర మండలాల నుంచి వచ్చి కొనుగోలు చేసుకుని వెళ్తున్నట్లు వారు పేర్కొంటున్నారు. వాటితోపాటు కోలాటం కర్రలను కూడా తయారుచేసి అమ్మేందుకు సిద్ధం చేశారు.

# మారుమూల గ్రామాలలోని సమస్యల పరిష్కారానికై ప్రతిపాదనలు సిద్ధం

## -రచ్చబండ కార్యక్రమం ద్వారా ఆది కర్మయోగి అభియాన్ పథకంపై అవగాహన

## -ఐటిడిఏ పీవో బి.రాహుల్

భద్రాచలం,ప్రభాతవార్త :

మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ అఫైర్స్ న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐటీడీఏ పరిధిలోని మారుమూల ప్రాంతంలోని 19 మండలాలలోని 130 గ్రామాలలో ఆది కర్మయోగి అభియాన్ పథకమును ఈ నెల 23 నుండి 30 వరకు ఆయా గ్రామాలలో ఆది సేవ కేంద్రాలు ప్రారంభించి రచ్చబండ కార్యక్రమం నిర్వహించి గ్రామములోని సమస్యలు తెలుసుకొని ప్రతిపాదనలు తయారు చేయడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీడీఏ పరిధిలోని ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమాలు జరుగు మండలాలు మరియు గ్రామాలు దుమ్ముగూడెం మండలంలో అంజుబాక, ఆర్లగూడెం, చిన్న నల్లబెల్లి, సుబ్బారావుపేట, గంగోలు గౌరవం, పైడాకుల మడుగు, చెరుపుపల్లి, కొత్తపల్లి, రామచంద్రునిపేట, అచ్యుతాపురం కాటయిగూడెం మహదేవపురం కోయ నర్సాపురం, లచ్చిగూడెం, మారాయిగూడెం, నారాయణరావుపేట, ధర్మపురం నడికుడి పాత మారేడుబాక, జెడ్. మారేడుబాక, చింతగుప్ప, పైడిగూడెం, సీతానగరం, దబ్బ నూతల, కొత్తూరు, పెద్ద కమలాపురం, కే. లక్ష్మీపురం, రామారావుపేట, సింగవరం, కొత్తగూడెం, ఆళ్లపల్లి మండలం రామానుజగూడెం, అనంతపూర్, మర్కోడు, అన్నపురెడ్డిపల్లి మండలం అన్నదేవం, అశ్వాపురం మండలం పాములపల్లి, గొందిగూడెం, మామిళ్ళవాయి, తుమ్మలచెరువు, అశ్వారావుపేట మండలం అనంతారం, వేదాంతపురం, బచ్చువారి గూడెం, జమ్మి గూడెం, మద్దికొండ, కన్నయ్యగూడెం, కావడి గుండ్ల, తిరుమలకుంట, గురుడపాడు, నందిపాడు, బూర్గంపాడు మండలం నకిరుపేట,కృష్ణ సాగర్, ఉప్పుసాక, చంద్రుగొండ మండలం గుర్రంగూడెం, పోకల గూడెం, తుంగారం, చర్ల మండలం కేశవాపురం, దేవరపల్లి, కుర్నపల్లి, కత్తిగూడెం, ఆర్. కొత్తగూడెం, బత్తినపల్లి, పెద్ద మెడిసిలేరు, తిప్పాపురం, కలివేరు, భీమనపాడు, సింగసముద్రం, దమ్మపేట మండలం అక్కినేపల్లి, అంకంపాలెం, నాగుపల్లి, గుండెపల్లి, జగ్గారం, బాలరాజు గూడెం, పట్వారి గూడెం, పెద్ద గొల్లగూడెం, గుండాల మండలం గలబా, గుండాల, లింగగూడెం, ముత్తాపురం, కచనపల్లి, మామ కన్ను, దామరతోగు, సత్తెనపల్లి, శెట్టిపల్లి, జూలూరుపాడు మండలం పాపకొల్లు, కరవారిగూడెం, మాచినేనిపేట, కరకగూడెం చిరుమళ్ళ, సంపత్ మోతే, రేగళ్ళ, సమత ప, లక్ష్మీదేవి పల్లి మండలం కరుకొండ, బంగారుచలక, గుట్ట మల్లారం, పెనుకోడుచలక, రేగళ్ళ, ములకలపల్లి మండలం రాజన్న గూడెం, కమలాపురం, జగన్నాధపురం, మాదారం, మూకమామిడి, పొగళ్లపల్లి, అన్నారం, పూసిగూడెం, తిమ్మంపేట, పాల్వంచ మండలం చంద్రాల గూడెం, రంగాపురం, పాయకారి యానంబైలు, సూరారం, తోగూడెం, ఉల్వనూరు, కారేగట్టు పినపాక మండలం సింగిరెడ్డిపల్లి, అల్లంపల్లి, గడ్డంపల్లి, కోట్లపల్లి, సుజాతనగర్ మండలం సర్వారం, సీతంపేట, సింగభూపాలెం, టేకులపల్లి మండలం బేతంపూడి, బోడు, గంగారం, గొల్లపల్లి, పెగలపాడు, ఇల్లందు మండలం చల్ల సముద్రం, కొమరారం, రాఘవయ్య గూడెం, మామిడి గుండాల, రొంపేడు గ్రామాలలో ఈ కార్యక్రమాలు జరుగుతాయని సంబంధిత మండలాలు, గ్రామాలలో జరిగే ఆది కర్మయోగి అభియాన్ రచ్చబండ కార్యక్రమాలకు నియమించబడ్డ నోడల్ ఆఫీసర్లు, ప్రత్యేక అధికారులు డీఎంటిలు, బిఎంటిలు మరియు వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరై ఆది సేవా కేంద్రాలు ప్రారంభించి గ్రామాలలో కాలినడకన ఇంటింటికి తిరిగి గ్రామములోని సమస్యలను తెలుసుకొని గ్రామసభ నిర్వహించి గ్రామస్తుల సమక్షంలో తీర్మానించి ప్రతిపాదనలు తయారు చేసి ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ముమ్మరంగా గృహ సర్వే

కల్లూరు సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం లో భాగంగా ఎల్ వన్ అర్హుల జాబితాలో ఉన్న సర్వేను బట్టి అర్హులను పరిశీలించి ఇంటింటికీ వెళ్లి సందర్శించి యాప్ లో అనుసంధానం చేస్తున్నట్లు మున్సిపాలిటీ మేనేజర్ నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో అర్హుల జాబితాను పరిశీలించి మొత్తం 1600 మంది ని ఆన్లైన్లో పొందుపరుస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 30 ఈ సర్వే పూర్తి చేస్తున్నట్లు వివరించారు. మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులలో ఎల్ వన్ జాబితా ప్రకారం పూర్తిస్థాయిలో అసలైన లబ్ధిదారుని ఎంపిక చేసి ఆన్లైన్లో పొందుపరుస్తూ జరుగుతుందని ఆయన వివరించారు .ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బందితో పాటు వార్డు అధికారులు సర్వేను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## చిలుకూరులో అర్హులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

**గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట గ్రామస్తులు నిరసన**

మధిర సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :

మధిర మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో అర్హత కలిగిన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మంద సైదులు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన చిలుకూరు గ్రామంలో పలువురు అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని అన్నారు. అధికారులు ఇంటింటి సర్వే పేరుతో నిర్వహించిన నివేదికలో గుర్తించిన లబ్ధిదారులకు కూడా పూర్తిస్థాయిలో ఇళ్ల మంజూరు కాలేదని అన్నారు. తమ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా అన్ని అర్హతలు ఉన్న 19 మంది లబ్ధిదారులు తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తే కట్టుకుంటామని తెలిపారని, రాజకీయ వైసమ్యాలతో తమను అర్హులుగా గుర్తించకపోవడం జరిగిందని పేర్కొన్నట్లు సైదులు తెలిపారు. ఈ మేరకు 19 మంది అర్హత కలిగిన గ్రామస్తులు దరఖాస్తులతో



కూడిన వినతిపత్రం పంచాయతీ కార్యదర్శి కి అందజేసి తమకు జరిగిన అన్యాయం పట్ల ప్రశ్నించి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన ఈ గ్రామంలో అర్హులకు పథకాలు అందకపోవడం అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిడికి లొంగటమే కారణమని సిపిఎం నాయకులు విమర్శలు చేశారు. తక్షణమే గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన కుటుంబాలకు సత్వర న్యాయం జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఊట్ల శంకర్రావు తొర్లికొండ రామకృష్ణ బాజినేని వెంకట నరసయ్య అంగడాల అమరయ్య ఓడిత్యలాలు కే లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలి

**29న జరిగే మండల మహాసభను జయప్రదం చేయండి**

**విస్తృత సమావేశంలో నందిపాటి మనోహర్ వెల్లడి**

బోనకల్, ప్రభాతవార్త:

2018 నుంచి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు దళితులకు అందటం లేదని వెంటనే ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ పేర్కొన్నారు మండల కేంద్రమైన బోనకల్ సిపిఎం పార్టీ కార్యాలయంలో కెవిపిఎస్ మండల విస్తృత సమావేశం మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా నందిపాటి మనోహర్ మాట్లాడుతూ రాను రాను నిరుద్యోగుల జీవితాలు అగమ్యంగా మారాయని వెంటనే నిరుద్యోగ భృతి కల్పించాలని ఆయన తెలిపారు ఆనాటి 2018 నుంచి ఇప్పటివరకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయ కపోవడం తో ఎన్నో కుటుంబాలు ఉపాధి లేక అలమటిస్తున్నారని ఆయన అన్నారు వెంటనే రుణాలు మంజూరు చేసి దళిత కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు అంతేకాకుండా ప్రభుత్వం



ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీల హామీలు అమలు చేయాలని ఆయన తెలిపారు ఈనెల 29వ తేదీన తేజ ఫంక్షన్ హాల్ నారాయణపురం రోడ్డు జానకిపురంలో జరిగే నాలుగవ కెవిపిఎస్ మండల మహాసభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ప్రతి గ్రామా గ్రామన అనేకమంది తరలివచ్చి ఈ మహాసభలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు అనంతరం మహాసభలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు నోముల పుల్లయ్య మండల కార్యదర్శి గార్లపాటి రమేష్ నాయకులు ఉప్పెర శీను ఏసు పోగు బాబు తదితరులు పాల్గొన్నారు

## తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమైన ఆరోగ్యాన్నిస్తుంది

బోనకల్, ప్రభాతవార్త:

తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమైన ఆరోగ్య నిస్తుందని సూపర్వైజర్ పి .రమాదేవి తెలిపారు మండల పరిధిలోని రామాపురం గ్రామంలో అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలకు శనివారం ఆమె హాజరయ్యారు ఈ సందర్భంగా సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ కు గంట లోపు తల్లిపాలు పట్టిస్తే ఆరు రకాలకు సంబంధించిన వ్యాధులు సక్రమించవని ఆమె అన్నారు ఆరు నెలల వరకు తల్లిపాలు తాపించుటవలన పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు ఎట్టి పరిస్థితుల్లో ఆరు నెలల లోపు బిడ్డలకు తేనే,గేద పాలు గాని తాపించవద్దని వాటి ద్వారా పుట్టిన బిడ్డలు బలహీనులుగా మారి అనేక



రకాల వ్యాధులకు గురవుతారన్నారు శ్రేష్టమైన ఆరోగ్యం పరిపుష్టి ఉండాలంటే అనేక పోషకాలు తల్లిపాల ద్వారానే వస్తుందని ఆమె సూచి ంచారు అంతేకాకుండా బాలింతలు ఎక్కువగా పోషకాలు కలిగిన పౌష్టికాహారం తీసుకోవాలని అప్పుడే బిడ్డకు పోషకా శక్తి కలుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుంకర నవీన్,ప్రధానోపాధ్యాయులు రామకృష్ణమ్మ , ఉపాధ్యాయులు కేశవరావు, ఏఎన్ఎం టీ .జయమ్మ అంగన్వాడీ టీచర్లు తేలూరి నాగమణి, ఆశా కార్యకర్త టేకుమట్ల రేణుక ,బాలింతలు తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు పంపిణీ చేయాలి

**ప్రతి రైతుకి యూరియా కొరత లేకుండా చూడాలి**

**ఇందిరమ్మ కమిటీలు రద్దు చేయాలి**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు: పోతినేని**

చింతకాని ప్రభాత వార్త సెప్టెంబర్ 24...

రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఖూనీ చేస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తెలిపారు మండల పరిధిలో పాతర్లపాడు గ్రామం నుండి చింతకాని మండల కేంద్రం వరకు ప్రజా సమస్యల పరిష్కరించేందుకుసిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రకు సిపిఎం సీనియర్ నాయకులు కొండ్రు జానకి రామయ్య జెండా ఊపి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులు , నిరుపేదలు అనేక విధాలుగా నష్టపోతున్నారని నిజమైన ఇందిరమ్మ లబ్ధిదారులు ఇందిరమ్మ ఇల్లు రాక నష్టపోయారని వారన్నారు కాంగ్రెస్ కార్యకర్తలతో ఇందిరమ్మ కమిటీలు వేయడం వల్ల వారికి నచ్చిన వారికి గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు తద్వారా నిరుపేదలైన లబ్ధిదారులు నష్టపోయారన్నారు మరోపక్క యూరియా దొరకగా సొసైటీ కార్యాలయాల దగ్గర రైతులు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు క్యూలో నిలబడి తోపులాటలో యూరియా కోసం ప్రాణాలు పణంగా పెట్టి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఈ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. గతంలో యూరియా కొరత అనేది గతంలో ఏ ప్రభుత్వంలో లేదని ఈ ప్రభుత్వం వచ్చాకే ఇలాంటి సమస్యలు ఎక్కువైతున్నాయని వారు తెలిపారు. తక్షణమే గ్రామాలలో కూడా యూరియా రైతులకు అందుబాటులో ఉంచేలా చూడాలని వారు కోరారు. గ్రామాలలో ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక



చేసే ప్రక్రియలో ఇందిరమ్మ కమిటీలను రద్దుచేసి నిజమైన అర్హులకే అధికారుల చేత సర్వేలు నిర్వహించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయలు చొప్పున పత్తికి 20 వేలు రూపాయలు చొప్పున పెసరకి నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ పాదయాత్రకు బిఆర్ఎస్ మండల కమిటీ సంఘీభావం తెలిపారు . తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్మాన్ని నిర్వహించారు అనంతరం తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ కి వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శినున్నా నాగేశ్వరావు మాజీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సామినేని రామారావు, , సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, సిపిఎం మండల కార్యదర్శి రాచ బంటి రాము వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వత్సవాయి జానకి రాములు నాయకులు కాటబత్తిని వీరబాబు రౌతు అప్పారావు మాదినేని రవి టిఆర్ఎస్ నాయకులు రమేష్ మాజీ వైస్ ఎంపీపీ గురజాల



హనుమంతరావు మండల కార్యదర్శి బొడ్డు వెంకటరామయ్య ఎస్.కె షబ్బీర్ ఎస్ కే జానీ మియా పోనుగోటి రత్నాకర్ ఆయా గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు తదితరులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.




## వంద పడకల ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలి

**ఆస్పత్రి ఎదుట గళమెత్తిన కమల్ రాజు**

మధిర సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



మధిర పట్టణంలో ప్రజల కు పూర్తిస్థాయి వైద్య సేవలు అందించేందుకు టిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో నిర్మించిన వంద పడకల ఆసుపత్రిని తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ప్రస్తుతం నడుస్తున్న ఆసుపత్రి వద్దకు వచ్చి ఆసుపత్రిని పరిశీలించి అనంతరం నిరసన ధర్నాను చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ లింగాల కమల్ రాజు స్వయంగా నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మధిర ప్రాంత ప్రజలకు వైద్య సేవలను అందించేందుకు మది సీఎం కేసీఆర్ నాయకత్వంలో మధిరలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టి పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల కోడ్ వలన దీనిని ప్రారంభించలేకపోయామని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రజా ప్రభుత్వం స్థానిక శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఏడాదిన్నర గడుస్తున్న ఆసుపత్రి ని ప్రారంభించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ విషయమై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తక్షణమే దృష్టిసారించాలని కోరారు.

## మధిర మున్సిపల్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

మధిర సెప్టెంబర్ 24 ప్రభాతవా ర్త



మధిర మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. కమిషనర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో మధిర ట్యాంక్ బండ్ వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు బతుకమ్మలను వివిధ రకాల పూలతో పేర్చి రంగు రంగుల బతుకమ్మలుగా సుందరంగా పేర్చి మహిళలు కోలాటాలు ఆడి ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఉదయ్ కుమార్ హెల్త్ అసిస్టెంట్ రేవతి ,మెప్మా టి ఎం సి ఉపేంద్రమ్మ , మహిళ సంఘా సభ్యులు, మెప్మా ఆర్పీ లు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐలమ్మ130 జయంతి ఉత్సవాలకు కన్వీనర్ గా తమ్మారపు

బోనకల్లు, ప్రభాతవార్త :



ఐలమ్మ 130వ జయంతి ఉత్సవాలకు బోనకల్ మండలం గోవిందాపురం (ఎల్ )గ్రామానికి చెందిన తమ్మారపు బ్రహ్మయ్యను కన్వీనర్ గా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేస్తూ బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. ఈనెల 26వ తేదీన హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరుగు చాకలి ఐలమ్మ జయంతి మహోత్సవ కార్యక్రమం ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి కన్వీనర్ హోదాలో తమ్మారపు బ్రహ్మయ్య కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, బిసి సంక్షేమ కేక మంత్రి పొన్నం ప్రభాకర్,షాద్నగర్ ఎమ్మెల్యే శంకరయ్య, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య హాజరవుతున్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రజకులు హాజరుకానున్నారు. ఐలమ్మ జయంతి ఉత్సవాల నిర్వహణ కార్యక్రమంలో కన్వీనర్ గా నాకు అవకాశం కల్పించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు, మధిర నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

# న్యూఢిల్లో సీసీఆర్టీ శిక్షణ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు

**-భద్రాద్రికొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండల ఎస్జీటీ ఉపాధ్యాయుడికి దక్కిన అరుదైన అవకాశం**

**-15 రోజులు న్యూఢిల్లీలో శిక్షణ పూర్తి చేసుకున్న మళ్ళ మోహన్‌కుమార్**





దుమ్ముగూడెం, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న సీసీఆర్టీ (సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్)లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన 9 మంది ఉపాధ్యాయులు ఇటీవల శిక్షణ పొందుతున్నారు. అక్కడ 15 రోజుల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న సీసీఆర్టీ బృందానికి కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని డా.అంబేద్కర్ ఇంటర్ నేషనల్ సెంటర్‌లో జరిగిన 64వ నేషనల్ అవార్డు ప్రధానోత్సవం కార్యక్రమంలో ఈ శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులకు సీసీఆర్టీ డైరెక్టర్ రాజీవ్‌కుమార్ చేతులమీదుగా సర్టిఫికేట్‌లను అందుకున్నారు. అందులో భద్రాద్రికొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంలోని సింగవరం పంచాయతీలో ఉన్న పెద్దపాడు ఎంపీపీఎస్ పాఠశాలలో ఎస్జీటీ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న మళ్ళ మోహన్‌కుమార్ అనే ఉపాధ్యాయుడు కూడా అరుదైన అవకాశం కలిగింది. ఇటీవల మే నెలలో సీసీఆర్టీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో బెస్ట్ ప్రాక్టీసెస్ ఉపాధ్యాయుల ఎంపిక జరిగింది. అందులో మళ్ళ మోహన్‌కుమార్ ఎస్జీటీ కేటగిరిలో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రెసోర్స్ డెవెలప్‌మెంట్ ఇన్స్టిట్యూట్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ఎస్జీటీ ఉపాధ్యాయుల బెస్ట్ ప్రాక్టీస్‌లో తమ ప్రతిభను చాటడంతో న్యూఢిల్లీలో జరిగే సీసీఆర్టీ శిక్షణకు ఎంపికయ్యాడు. తెలంగాణ రాష్ట్రం నుంచి 9 మంది ఉపాధ్యాయులు సెప్టెంబర్ 10వ తారీఖు నుంచి 24 వరకు 15 రోజుల పాటు న్యూఢిల్లీలోని సీసీఆర్టీలో శిక్షణ పొందుతున్నారు. ఇదిలా ఉండగా ... బుధవారం శిక్షణ పూర్తి చేసుకున్న దేశం నలుమూలల నుంచి వచ్చి న ఉపాధ్యాయులకు సీసీఆర్టీ డైరెక్టర్ రాజీవ్ కుమార్ చేతుల మీదుగా సర్టిఫికేట్లను పొందారు. అక్కడ జరిగిన కార్యక్రమంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా నుంచి ఎంపికైన ఏకైక ఉపాధ్యాయుడు మోహన్‌కుమార్ సీసీఆర్టీ డైరెక్టర్ రాజీవ్‌కుమార్‌ను భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి శాలువాతో సన్మానించారు.



ఇదిలా ఉండగా సీసీఆర్టీలో శిక్షణ పొందుతున్న దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాల నుంచి వచ్చిన 68 మంది ఉపాధ్యాయులను అందులో తెలంగాణకు చెందిన 9 మంది ఉపాధ్యాయులతో పాటు సీసీఆర్టీ సిబ్బందిని కార్యాలయ బృందాన్ని జాతీయ స్థాయి 64 అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా రాష్ట్రపతి భవన్ నుంచి ఆహ్వానం రావడం విశేషం. తెలంగాణ రాష్ట్రం నుంచి శిక్షణ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు చెందిన మళ్ళ మోహన్‌కుమార్, సిరిసిల్లకు చెందిన రామగిరి స్వరాజ్యలక్ష్మి, యాదాద్రికి చెందిన ఆకారపు జ్యోతిర్మయి, మేడ్చల్ నుంచి ఎన్.తబిత, వికారాబాద్ నుంచి ఎం.సైత, నారాయణపేట్ నుంచి ఆర్కే అశోక్‌కుమార్, మహబూబ్‌నగర్ నుంచి ప్రవుళ్ళ చంద్ర, నారాయణపేట్ నుంచి కే.నర్సింహ, నిజామాబాద్ నుంచి ఎన్.గంగాప్రసాద్ అనే ఉపాధ్యాయులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి శిక్షణను పూర్తి చేసుకోవడం విశేషం.

# దళారులకు డబ్బులు ఇవ్వొద్దు

**అర్హులకే ఇందిరమ్మ ఇల్లు, సంక్షేమ పథకాలు**

**ముంపు ప్రాంత ప్రజలకు మెట్ట ప్రాంతాల్లో స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు**

**అర్హులైన జర్నలిస్టులకు తన కోటాలో ఇందిరమ్మ ఇల్లు**

**పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**



బూర్గంపహాడ్ ,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో దళారులకు డబ్బులు ఇవ్వద్దని అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇల్లు, సంక్షేమ పథకాలు అందిస్తామని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ మోడల్ ఇల్లుని బుధవారం ఆయన ప్రారంభించారు.అనంతరం ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు గడ్డపార ,పార,తట్ట లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం లో ఉపాధి కూలీలకు అవసరమైన పనిముట్లు పదేళ్లలో అందించలేదని అంతకుముందు కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ఇచ్చామని మళ్లీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే కూలీలకు పనిముట్లు అందించామని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అర్హులై ఇంకా అందని వారు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఇందిరమ్మ ఇల్లు, ఉచిత విద్యుత్, ఉచిత గ్యాస్ పథకాలు అందనివారు ఎంపీడీవో జమల రెడ్డి దృష్టికి తీసుకురావాలని కోరారు.అర్హులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇల్లు అందించాలని ఎంపీడీవోని ఆదేశించారు. ఇప్పటికే ప్రజా ప్రభుత్వం లో ఉచిత విద్యుత్ ఉచిత గ్యాస్, రైతు రుణమాఫీ మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళలకు ఉచిత బస్ అందించమని గుర్తు చేశారు. మండలంలో ఇంకా అర్హులైన సంక్షేమ పథకాలు అందని వారు నేరుగా తనను కలవాలని దళారుల మాట నమ్మొద్దని వారికి డబ్బులు ఇవ్వద్దని మరోసారి పేర్కొన్నారు. మండలంలోని గోదావరి వరద ముంపు ప్రాంత ప్రజలకు మండలంలోని మెట్ట ప్రాంత స్థలాలను గుర్తించి వారికి స్థలాలు కేటాయించాలని తాసిల్దారు కె ఆర్ కె ప్రసాద్ ను ఆదేశించారు. ఆ స్థలాలలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. మండలంలో అర్హులైన జర్నలిస్టులను గుర్తించి వారికి స్థలంతో పాటు స్థలం ఉంటే ఇందిరమ్మ ఇల్లు తన కోటాలో నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. అక్రెడిటేషన్ కలిగిన జర్నలిస్టులలో అర్హులైన వారిని గుర్తించాలని ఎంపీడీవోని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజలు తమ సమస్యలపై వినతులు అందజేశారు. కాగా ఈ సమావేశం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో జరగగా ప్రజలకు కనీసం కూర్చునేందుకు కుర్చీలు కూడా సరిపడా లేకపోవడం పట్ల ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ ఆద్యాంతం ప్రజలు చాలామంది నిలబడి ఉండటం ఒకింత అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ కైపు రోశిరెడ్డి.పినపాక నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, ఏపీఎం హేమంతిని, ఏపీవో విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, సారెడ్డి అశోక్ రెడ్డి, యువజన నాయకులు భజన ప్రసాద్, ఇంగువ రమేష్, తిరుపతి వంశీ, గుజ్జు క్రాంతి రెడ్డి, చీరా ప్రభాకర్, చీరా నాని, చిప్పా రాజు, దాసరి సాంబ ఎడమ కంటి రోసిరెడ్డి ,కాటం వెంకట్రామిరెడ్డి, బాదం రమేష్ రెడ్డి, చల్లా వెంకటనారాయణ, బూర్గంపాడు టౌన్ అధ్యక్షులు మందా నాగరాజు, చంద్రశేఖర్, ప్రవీణ్, చారి, సతీష్, లక్ష్మీనారాయణ, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఏలో ఘనంగా బతుకమ్మ దినోత్సవ వేడుకలు

భద్రాచలం,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర బతుకమ్మ పండుగ ఉత్సవాలలో భాగంగా భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలోని మహిళా ఉద్యోగులు ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగిందని గురుకులం ఆర్‌సిఓ అరుణకుమారి అన్నారు. బుధవారం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియం ఆవరణలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు మహిళా ఉద్యోగులు, ఐటీడీఏ నివాస గృహ సముదాయంలోని మహిళలు వివిధ రకాల పూలతో అలంకరించిన బతుకమ్మలను మహిళలతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ కార్యాలయం ఉద్యోగులు మరియు మహిళలు అందరూ పూలతో అందమైన బతుకమ్మలను ఏర్పాటు చేసి సాంప్రదాయ పద్ధతిలో వేడుకలను నిర్వహించడం జరిగిందని ఆమె అన్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ బతుకమ్మ విశిష్టతను గుర్తుచేస్తూ ప్రకృతిని కాపాడుకుంటూ,ప్రకృతి యొక్క గొప్పతనాన్ని గుర్తించి గౌరవించుకోవడమే బతుకమ్మ పండుగ అంతర్యమని , నేటి గిరిజన యువతి యువకులు మన సంస్కృతి సాంప్రదాయాల అంతర్యాన్ని గుర్తించి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ప్రకృతిని మనం కాపాడుకుంటే ప్రకృతి మనల్ని కాపాడుతుందనే సత్యం గుర్తించాలని మన పెద్దలు ఇటువంటి పండుగలను మనకు అందించారని అన్నారు. ప్రకృతిని గౌరవించి , కాపాడుకునే బతుకమ్మ పండుగ మన తెలంగాణ రాష్ట్ర పండుగ కావడం మన అందరికి గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఈడీ కళాశాల వార్డెన్ ధనలక్ష్మి, కళాశాల జీసీడీవో అలివేలు మంగ తాయారు, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, ఐటిడిఏ మహిళా ఉద్యోగులు మాధవి, భవాని, ప్రియాంక, అరుణ, నవ్య నివాసగృహం మహిళలు, మరియు చిన్నారి బాలికలు పాల్గొన్నారు.



## జీఎస్టీ తగ్గింపు ప్రజలకు దసరా కానుక

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలంలోని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కుంజా ధర్మా నివాసంలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పన్ను భారాన్ని తగ్గించడం పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత 80 శాతం వస్తువులపై పన్నులు తగ్గించడం ఇదే మొదటిసారి జరుగుతుందని, ఈ నిర్ణయాన్ని చారిత్రకంగా అభివర్ణించారు.ప్రధాని మోడీ కేంద్ర ప్రభుత్వం ఐదు పన్ను స్లాబులను రద్దు చేసి మూడు అంచెల విధానాన్ని ప్రవేశపెట్టారని వివరించారు. నిత్యావసర వస్తువులకు 5 , సాధారణ వస్తువులకు 18 , విలాసవంతమైన మరియు హానికరమైన వస్తువులకు 40 పన్ను విధించబడుతున్నదని చెప్పారు.99 నిత్యావసర వస్తువులను 5 స్లాబ్‌లోకి మార్చడం ద్వారా ప్రజలకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని, అలాగే "మేడ్ ఇన్ ఇండియా" ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా దేశ అభివృద్ధికి దోహదం అవుతుందని ఆయన పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్ వైపు తీసుకుంటున్న దిశలో ఇది ఒక ముఖ్యమైన అడుగు అని తెలిపారు.ఈ సందర్భంగా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో డాక్టర్ టీ. పాపయ్య బీజేపీ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, పేరం ఉపేందర్, సీనియర్ నాయకులు మలిశెట్టి రామ్మోహన్ రావు, ఓబీసీ మోర్చ నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కనసాని శ్రీనివాస్, రామాచారి, మండల ఉపాధ్యక్షులు అల్లాడి వెంకట సుబ్బారావు, అఖిల భారత మానవ హక్కుల సంఘం అధ్యక్షులు కృష్ణ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల ఆత్మీయత, సమైక్యతకు ప్రతీక బతుకమ్మ

## మేయర్ పునుకొల్లు నీరజ

## ఘనంగా నానబియ్యం బతుకమ్మ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త, సెప్టెంబర్ 24:**

తెలంగాణ సాంప్రదాయం, సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ పండుగ ఘనంగా ప్రారంభమైందని చెప్పవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా







మహిళలందరూ ఆడబిడ్డలతో కలిసి జరుపుకునే ఈ పూల పండుగ, ఖమ్మం నగరంలోనూ ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం నగరపాలక సంస్థ కార్యాలయం రంగుల తీరుగా అలరారింది. నానబియ్యం బతుకమ్మ వేడుకల్లో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, అధికారులు, మెప్మా మరియు మున్సిపల్ సిబ్బంది భార్యలు, మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. .

**సాంప్రదాయ రీతిలో బతుకమ్మలు పేర్చిన మహిళలు**

వందలాది మహిళలు పూలతో బతుకమ్మలను పేర్చి కార్యాలయ ప్రాంగణానికి తీసుకువచ్చారు. పూల సువాసనలు, రంగురంగుల చీరలు, బతుకమ్మ పాటలతో వేదిక అంతా సందడి వాతావరణంగా మారింది. గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనంతరం మహిళలు బతుకమ్మ చుట్టూ ఆటలు, పాటలతో ఉత్సాహంగా ఆడిపాడారు. తరం తరాలుగా కొనసాగుతున్న ఈ పండుగను ఆధునిక తరానికి చేరవేయడం కోసం మున్సిపల్ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనేది పూలను కొలిచే పండుగ మాత్రమే కాదు, తెలంగాణ మహిళల సమైక్యతను ప్రతిబింబించే పండుగ. ఈ పూల పండుగలోని ప్రతి పువ్వు మన జీవితంలోని ఆనందాన్ని, ప్రకృతి అందాన్ని ప్రతిబింబిస్తుంది. బతుకమ్మ పాటలు మన సంప్రదాయాలను కాపాడుతూ, కొత్త తరానికి చేరవేసే శక్తివంతమైన సాధనం. పర్యావరణ పరిరక్షణకు, ప్రకృతి సమతుల్యతకు ఈ పండుగ గొప్ప సందేశాన్ని ఇస్తుంది అని అన్నారు.

**సాంస్కృతిక వైభవం ప్రతిఫలించిన వేడుక**

బతుకమ్మ చుట్టూ మహిళలు చెయ్యులు పట్టుకుని ఆడిన ఆటలు, పాటలతో ఆ వేదిక ఉత్సాహభరితంగా మారింది. మ్యూజిక్, బతుకమ్మ పాటలు కలిసిపోవడంతో ఒక్కసారిగా సంబరాల హోరెత్తింది. తెలంగాణ పండుగలో ఒక భాగమవ్వడం పట్ల పాల్గొన్న మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ మా ఆచారాలు, మా సంప్రదాయాలు ఇలాగే తరతరాలకు కొనసాగాలని ఆకాంక్షించారు.

**సమైక్యతకు ప్రతీక**

బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలందరూ ఒకే వేదికపై కలవడం ద్వారా సమైక్యతకు ఇది మంచి ఉదాహరణగా నిలిచిందని అధికారులు పేర్కొన్నారు. వయసుతో సంబంధం లేకుండా చిన్నపిల్లల నుండి వృద్ధ మహిళల వరకు అందరూ ఒకే రీతిలో సంబరాల్లో పాల్గొనడం ఈ వేడుక ప్రత్యేకత.

**అధికారులు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం**

వేడుకల్లో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, మహిళా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఖమ్మం నగరంలో పండుగ వాతావరణం నెలకొని, బతుకమ్మ సంబరాలు ప్రజల్లో ఉత్సాహాన్ని నింపాయి.

**బతుకమ్మ పండుగతో తెలంగాణ స్ఫూర్తి**

ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా అందరూ కలిసి నానబియ్యం బతుకమ్మను సంప్రదాయబద్ధంగా ఆడిపాడి వదిలారు. బతుకమ్మ పండుగతో తెలంగాణ స్ఫూర్తి, మహిళల ఐక్యత, ప్రకృతి పట్ల గౌరవం మరోసారి ప్రతిఫలించిందని పాల్గొన్నవారు పేర్కొన్నారు.




## శ్రీ శివశక్తి భవాని ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో మహా అన్నదానం

**ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:**



ఖమ్మం శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడోవ రోజు కనకదుర్గమ్మ శ్రీ అన్నపూర్ణా దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది . తోలుతూ శ్రీ శివశక్తి భవాని ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఉత్సవ కమిటి నిర్వాహకులు వెంకీస్వామి చౌదరి మాట్లాడుతూ శరన్నవరాత్రి మూడో రోజైన ఆశ్వయుజ శుద్ధ తృతీయ రోజు అన్నపూర్ణ అలంకారం వేస్తారు . అన్నపూర్ణాదేవిని ఆహార దేవతగా పూజిస్తారు . ఈ అలంకారంలో ఉన్న అమ్మవారి దర్శనం దారిద్ర్యాన్ని దూరం చేస్తుంది . సకల జీవరాశికి ఆహారం ప్రసాదించే అన్నపూర్ణ ఆకలిదప్పులను దూరం చేస్తుంది . సాక్షాత్తు పరమేశ్వరుడికే భిక్షపెట్టిన అన్నపూర్ణను దర్శించుకుంటే ఐశ్వర్య సిద్ధి కలుగుతుంది . జీవుల ఆకలి తీర్చడాన్ని మించినది ఇంకే లేదని చెప్పడమే ఈ అలంకారం వెనుకున్న పరమార్థం . ఈ రూపాన్ని అర్చిస్తే బుద్ధివికాసం , సమయస్ఫూర్తి , బుద్ధి కుశలత సొంతమవుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో కొట్టి మంగయ్య , జయమ్మ , సతీష్ , రజిని , కృష్ణ నాయక్ , రాంబాయి , ములకలపెల్లి విజయ్ , ఉమా , నవీన్ సాయి , శ్రీను స్వామి చౌదరి తదితరులు పాల్గొన్నారు .

## ఖమ్మం ఎంపీ గారికి లాఫ్టర్ యోగ జాతీయ సదస్సు ఆహ్వానం అందజేత

**ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:**

వచ్చేనెల 12 ఆదివారం ఖమ్మం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో జరగబోయే లాఫ్టరయోగ జాతీయ సదస్సుకు ఖమ్మం పార్లమెంటు సభ్యులు శ్రీ గౌరవ రామసహాయం రఘురామ రెడ్డి గారికి ముఖ్య అతిథిగా ఆహ్వాన పత్రిక అందజేసినట్లుగా తెలంగాణ యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సేవక్ లాఫ్టయుగ జాతీయ చైర్మన్ మరికంటి వెంకట్ కేజీ నుంచి పీజీ వరకు యోగవిద్యను పాఠ్యాంశంగా చేర్చాలని హైకోర్టులో ఫీల్ దాఖలు చేసిన అడ్వకేట్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా శిక్షకులు సంస్థలు ప్రముఖులు మంత్రులు అధికారులతో పాటుగా లాఫ్టార్ విశ్వగురు డాక్టర్ మదన్ కటార్య, సైంటిస్టులు లాప్టాలజిస్టులు, సైక్రియాటిస్టులు, వైద్యులు, యోగ ప్రముఖులు మంతెన సత్యనారాయణ రాజు బిక్షమయ్య గురూజీ ఇంకా ప్రముఖులు వస్తున్నారని ఈ కార్యక్రమంలో క్యాలెండర్ డైరీ పుస్తకాల అవిష్కరణ మరియు జాతీయ ఉచిత లాఫ్టర్ యోగ శిక్షణ సాధన కేంద్రం వెలుగుమట్ల అర్బన్ ఫారెస్ట్ ఖమ్మం ఉచిత సేవా శిక్షణా లోగో ఆవిష్కరణ కూడా ఉంటుందని, ఉదయం తొమ్మిది నుంచి నాలుగు గంటల వరకు కార్యక్రమం ఉంటుందని వేలాదిగా తరలివచ్చి ఈ నవ్వుల విందులో పాల్గొని ఆరగించవలసిందిగా తెలియజేశారు



## ఆడపడుచుల పండుగ బతుక శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య

### శ్రీ చైతన్య ఇంటర్నేషనల్

### ఒలంపియాడ్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 24, ప్రభాత వార్త:**

స్థానిక మమత హాస్పిటల్ రోడ్ లోని శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ..బతుకమ్మ పండుగకు తెలంగాణ సిద్ధమైందని, మహాలయ అమావాస్య నాడు ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు ఆశ్వీయూజ అస్తమితో ముగుస్తాయని వివరించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజలకు అత్యంత ప్రధానమైనదిగా, తెలంగాణలో ఆడపడుచులు ఘనంగా జరుపుకునే పండుగ బతుకమ్మ అని, ప్రకృతి సౌందర్యాన్ని అద్భుతమైన రంగు రంగుల పువ్వులతో కీర్తిస్తూ బతుకమ్మ పండుగను జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీ.జి.ఎం చేతన్ మాథుర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపల్స్ టీ. ఎల్. ఎన్. శర్మ, నాగ ప్రవీణ, ఏడుకొండలు, వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, డీన్స్ కెవిఆర్, హరినాద్ రెడ్డి, సత్యనారాయణ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు వడ్డెబోయిన

**ఖమ్మం అర్బన్ సెప్టెంబర్ 24 ప్రభాత వార్త.**



సీఎంఆర్ చెక్కులను మంజూరైన లబ్ధిదారులకు కాంగ్రెస్ జిల్లా నాయకులు మాజీ కార్పొరేటర్ వడ్డే బోయిన. నరసింహారావు రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల. నాగేశ్వరరావు ఆదేశానుసారం, 25 డివిజన్ నందు గల గంగనము డీ .భద్రకాళి కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వడ్డే బోయిన మాట్లాడుతూ. రాష్ట్రంలోని నిరుపేదలైన, అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుంది అని చెప్పారు. నిరుపేదలైన ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు. దాసరి పూర్ణ, నాగేశెట్టి రాధాకృష్ణ, నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు .శ్రీనివాస్, రాకుండ. కృష్ణ ,కందికొండ. శ్రీనివాస్, అనిశెట్టి. గిరి, నోముల. శ్రీనివాస్, ఎస్సీ సెల్ నాయకులు మార్కంపూడి. నాగభూషణం గారు, మైనార్టీ నాయకులు .కాజా, డివిజన్ నాయకులు ఏరువా. కృష్ణమూర్తి. గోజే వీరన్న, తదితరులు పాల్గొన్నారు.




# నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**సివిల్ పనులను పరిశీలించిన**

**అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ**

పినపాక,ప్రభాత వార్త,సెప్టెంబర్ 24

నిర్మాణాలలో సూచించిన ప్రమాణాలను తప్పకుండా పాటించాలనిఅసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ ) సౌరబ్ శర్మ అధికారులకు సూచించారు. మండలంలో బుధవారం పర్యటించిన ఆయన మండల పరిధిలో నిర్మించిన పలు నిర్మాణ పనులను ఆకస్మిక తనిఖీ చేశారు.నూతన భవన నిర్మాణాలు, దివ్యాంగుల కోసం నిర్మించిన మరుగుదొడ్లు, భవిత కేంద్రాల మరమ్మత్తులు,



కేజీబీవీ పాఠశాలలోని మరమ్మత్తుల పనులను, పిఎం ఎస్హెచ్ఆర్ఐ ల్యాబ్ నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఎస్టిమేషన్, డిజైన్ లకు అనుగుణంగా నిర్మాణాలు ఉండాలని ఇంజనీర్ లకు సూచించారు.జిల్లా విద్యాశాఖ సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ సైదులు, డిఈ నాగేశ్వర చారి,ఏఈ సత్య శ్రీనివాస్ ,మండల విద్యాధికారులు, వీరాస్వామి, నాగయ్య, ఐఈఆర్పి లు జాన్సీ,నాగశ్రీ, అంబికా, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్ లో పోషణమాసం కార్యక్రమం

అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్24




మల్లెలమడుగు సెక్టార్ మొండికుంట 2అంగన్వాడీ సెంటర్ నందు పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమం లో భాగంగా గర్భిణీ మహిళలకు శ్రీమంతం కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సెంటర్ నందు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్లు నరుకుల్ల హంసవేణి,మన్నే చిట్టి,పాయం లత ఎఎన్ఎం బి.నాగమణి,ఆశ వర్కర్, మండల కృష్ణ వేణి,గర్భిణీ స్త్రీలుబాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల కట్టడికే కార్డన్ సెర్చ్

**- మణుగూరు డీఎస్పీ వంగా రవీంద్రారెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 24 ః



ప్రజల శాంతి భద్రతల పరిరక్షణ కోసం, నేరాలను కట్టడి చేసేందుకే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు మణుగూరు డీఎస్పీ వంగా రవీంద్రారెడ్డి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పోలీస్శాఖ ఆధ్వర్యంలో సబ్డివిజన్ పోలీస్ అధికారులు సిబ్బందితో కలిసి మణుగూరు పట్టణంలోని చేపల మార్కెట్ ఏరియాలో నిర్వహించిన కార్డన్ సెర్చ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలను అప్రమత్తం చేయడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమనిబంధనలు తప్పని సరిగా పాటించాలన్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీస్లకు సమాచారం ఇవ్వాలన్నారు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.యువత గంజాయికి బానిసలు కావద్దని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. అపరిచితులు హుందాతనంగా ఉండి మోసం చేస్తారని వారిపట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆన్లైన్ నేరాలు, సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సరైన పత్రాలు లేని 4ఆటోలు, 45 ద్విచక్రవాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ పాటి నాగబాబు, ఎస్సై రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఓపెన్కాస్ట్లోని వర్షపు నీరు రోడ్లపైకి వస్తున్నాయి

**- మణుగూరు మండల బీఆర్ఎస్పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 24 ః



మణుగూరు ఏరియా ఓపెన్కాస్ట్లోని వర్షపునీరు మణుగూరు పట్టణంలోని రోడ్లపైకి వస్తున్నాయని, ఈ వరద నివారణకు అధికారులు చర్యలు చేపట్టాలని మణుగూరు మండల బీఆర్ఎస్పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆయన బుధవారం స్థానిక బీఆర్ఎస్పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వర్షంపడగానే పెద్దఎత్తున వరద ప్రధాన రహదారితో పాటు ఇండ్లలోకి వస్తుందని, వరదను అరికట్టే విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు శ్రద్ధ పెట్టకపోవడం శోచనీయమన్నారు. మణుగూరు పట్టణంలోని డ్రైన్లు, అంతర్గత రోడ్లు మురికి కూపాల్లా తయారై కంపువాసన వస్తున్నాయని, పారిశుధ్య పనులు నిర్వహించడంలో మున్సిపాలిటీ అధికారులు పూర్తిగా నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కాల్వలు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు కుంటా లక్ష్మణ్, నూకారపు రమేష్, వట్టం రాంబాబు, ముద్దంగుల కృష్ణ, అక్కి నర్సింహారావు, వేర్పుల సురేష్, దర్శనాల శ్రీను, మేకల రవి, జావిద్పాషా, రామారావు, నర్సయ్య, సతీష్, శంకర్, వెంకట్, రవి, సృజన్, ప్రసాద్, రంజిత్ పాల్గొన్నారు.

## అధికారులు పనితీరు మార్చుకోవాలి

**పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్24



అశ్వాపురం మండలంలోని రైతువేదిక వద్ద ఉపాధి హామీ కూలీలకు పనిముట్లను, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేయటానికి విచ్చేసిన పినపాక శాసనసభ్యులు స్థానిక మండల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అంచనాలకు మించి లబ్ధిదారులు రావటంతో వారందరికీ కుర్చీలు ఏర్పాటు చేయకపోవటంతో,అడిగిన వెంటనే కొంతమంది అధికారులు సమాధానాలు ఇవ్వకపోవటంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులు పనితీరు మార్చుకోవాలని హెచ్చరించారు.ఇంత పెద్ద సమావేశంలో అధికారులు కనీసం మీడియాకు గ్యాలరీ కానీ,కుర్చీలు కానీ ఏర్పాటుచేయక పోవటం విశేషం.

# ప్రజా సంక్షేమం మా ధ్యేయం

**పినపాక శాసనసభ్యులు**

**పాయం వెంకటేశ్వర్లు**

**ఇందిరమ్మ మోడల్**

**హౌస్ ప్రారంభం**

**ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ**

**ఉపాధి హామీ కూలీలకు**

**పనిముట్లు అందజేత**

అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 24

పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు బుధవారం అశ్వాపురం మండల కేంద్రం లో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ప్రారంభించి,లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను ఇచ్చారు..మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు పనిముట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారుల తో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రారంభించుకోవటం



చాలా సంతోషయదాయకమని,ఇందిరమ్మ ఇళ్ళు అశ్వాపురం మండలంలో 866 ఇచ్చామని,ఇంకా మండలంలో 98 ఇళ్లకు పట్టాలు ఇస్తున్నామని .మొత్తంగా పినపాక నియోజకవర్గానికి 4500 ఇళ్లలు మంజూరు అయ్యాయన్నారు. మధ్యవర్తులు లేకుండా బేస్ మెంట్ పూర్తి చేసిన లబ్ధిదారులకు నేరుగా బిల్లులు వారి అకౌంట్ లో జమచేస్తున్నామన్నారు.ఆర్టీసీ బస్సు లలో మహిళలకు ఉచిత ప్రయాణం.ఉచిత కరెంటు, సన్నబియ్యం ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని.యస్ సి,ఎస్ టి,బిసి లకు అండగా ఉంటామన్నారు.ఉపాధి హామీ పథకం మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు తెచ్చిందని, ఒకప్పుడు ఉపాధి లేక కూలీలు వలసలు వెళ్లేవారని,కానీ ఈ రోజు వలసల అవసరం లేకుండా కూలీలు లబ్ధిపొందుతున్నారని, వీరిని గత ప్రభుత్వం పట్టించుకోలేదని,కూలీలు ఆర్ధికంగా బలపడాలని కాంగ్రెస్ కోరుకుంటుంది అన్నారు.డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చి,మహిళలకు సోలార్ ప్లాంట్లు,పెట్రోల్ బంకులు ఇచ్చి ప్రోత్స హిస్తున్నామన్నారు.స్థానిక ఎన్నికలలో 42 శాతం బిసి లకు రిజర్వేషన్ కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు పాస్ చేసినా ఆది బిజెపి ప్రభుత్వం గవర్నర్ దగ్గర పెండింగ్ ఉంచింది అన్నారు.గత ముఖ్యమంత్రి రెండు దఫాలుగా రాష్ట్రాన్ని పాలించి ఎనిమిది లక్షల కోట్లు అప్పులు తెస్తే ఈ ప్రభుత్వం వారు చేసిన అప్పులకు వడ్డీలు కడుతూ,వనరులు సమీకరించుకుంటూ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతున్నామన్నారు.ప్రజలకు సంక్షేమ పథకాలను అందించటంలో ముందుంటా మన్నారు.ఈ కార్యక్రమం లో తహశీల్దార్ మణిధర్, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్,హౌసింగ్ ఎఈ ఉదయ్ కుమార్, ఎ పి ఓ సీతారామయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీ కృషి ఫలితమే

**- మణుగూరు ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 24 ః



సింగరేణి సంస్థలో బదిలీవర్కర్లుగా పనిచేస్తూ 190/240 మస్టర్లు పూర్తిచేసిన 258మంది కార్మికులను జనరల్ అసిస్టెంట్ కేటగిరీ-1గా క్రమబద్ధీ కరించేందుకు యాజమాన్యం ఉత్తర్వులు విడుదలచేసిందని ఇది ఐఎన్టీయూసీ కృషిఫలితమేనని ఆయానియన్ ఏరియా వైస్ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు అన్నారు. ఆయన బుధవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. కార్మికుల సమస్యలపట్ల చిత్తశుద్ది ఉన్న యూనియన్ ఐఎన్టీయూసీ అని ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ప్రసాద్ కృషి, పట్టుదలతో టైంప్రకారం జనరల్ అసిస్టెంట్ పోస్టులు ఇప్పించడం జరిగిందని ఎప్పటికీ కార్మికులు గుర్తుంచుకోవాలన్నారు. కార్మికుల శ్రేయస్సు ఐఎన్టీయూసీ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ జనరల్ సెక్రెటరీ జనక్ప్రసాద్, సింగరేణి సీఅండ్ఎండీ ఎన్.బలరాం, డైరెక్టర్(పా) గౌతమ్పోట్రు లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికుల వాటా చెల్లించకపోతే సింగరేణి వ్యాప్తంగా ఉద్యమం తీవ్రతరం తప్పదు

ఇల్లందు అర్బన్,సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:



సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు షేక్ యాకుబ్ షావలి అధ్యక్షతన ధర్నా జరిగింది. జేఏసీ నాయకులు బి మధు పెద్ద బోయిన సతీష్, భానోత్ రామ్ సింగ్ పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల రెక్కల కష్టంతో వచ్చిన లాభాల నుండి 500 పెంచి అవమానించారన్నారు. కోల్ బెల్టు, ఎమ్మెల్యేలు నెలరోజుల్లో వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి 22 నెలలు గడిచిన వేతనాలు పెంచలేదు. ఇప్పుడు లాభాల వాటాలో శ్రమజీవులకి తీవ్ర అన్యాయం చేశారు. 12వ తారీకు నాడు జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన చలో ప్రజాభవన్ కార్యక్రమానికి వచ్చిన ప్రతినిధులతో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారు మాట్లాడి హామీఇచ్చి మాట తప్పారు. ఓడేక్కినంక ఓడ మల్లయ్య ఓడ దాటినంక ఇంకేదో మల్లయ్య అన్న విధంగా రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ఈ లాభాల వాటలో ఉందని వారు దుయ్యబట్టారు. కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు 500 రూపాయలు పెంచితే ఒక్క మాట మాట్లాడకుండా అంగీకరించడం పట్ల కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర నిరసనను తెలియజేస్తున్నారు. లక్ష 90 వేల రూపాయలు పక్కన పనిచేసే కార్మికుడు తీసుకుంటుంటే అదే పనిని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు 500 పెంచి పండుగ చేసుకోమని చెప్పడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే చెల్లుబాటు అయింది. లాభాలలో వాటా సంగతి తేల్చకపోతే సింగరేణి వ్యాప్తంగా ఉద్యమం మరింతగా ఉధృతం అవుతుందని హెచ్చరించారు.కాంటాక్ట్ కార్మికులు పోరాటం తప్ప మరొక్క మార్గం లేదని ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాయం వెంకన్న మల్లెల వెంకటేశ్వర్లు తాళ్లూరి కృష్ణ కొత్తపల్లి రఘు తరుణ్ లింగమూర్తి ఉపేందర్, వెంకటబ్బాయి సుమిత్ర జమున గంగ రాజేశ్వరి సైదా చిలకమ్మా దుర్గ మంజు మనేమ్మ, నిర్మల మధు, దుర్గారావు శారద బాబురావు లీల తదితరులు పాల్గొన్నారు

## పాషన్న ఆశయాల సాధనకై పోరాడుదాం

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 24, ప్రభావార్త:




భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) జాతీయ ప్రధానకార్యదర్శి అమరుడు ఎస్ కె.ముక్తార్ పాషన్న ఆశయాల సాధనకై పోరా డాలని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి పిలుపునిచ్చారు. పాషన్న 5వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఇల్లెందు ఐఎఫ్టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కామ్రేడ్ పాషన్న చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు.పాషన్న కార్మిక సమస్యల పరిష్కారం కొరకు ఉన్నత చదువులను మధ్యలో వదిలి కార్మికోద్యమానికి అంకితమై జీవితాంతం నిస్వార్ధంగా కార్మికుల కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు.2020 సెప్టెంబర్24న కరోణ కాటుకు కామ్రేడ్ పాషన్న అమరుడయ్యాడని అన్నారు.కార్మిక రాజ్య స్థాపనకొరకు పనిచేయడమే పాషన్నకు మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కమిటీ అధ్యక్షులు రావూరి ఉపేందర్ రావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జిల్లా కన్వీనర్ మోకాళ్ళ రమేష్,ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కొండపల్లి శ్రీనివాస్, ఏరియా కమిటీ కార్యదర్శి డి.మోహన్ రావు నాయకులు పందిర్లపల్లి వీరన్న,డి. నూనేశ్వరరావు,బి.లాలు,రేసు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించాలి

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 24, ప్రభాత వార్త :

ఇల్లందు ఏరియా జెకె కాలనీలోని బ్లాక్ డైమండ్ స్టేడియం నందు నిర్వహించే ఫ్యామిలీ డే అండ్ సద్దుల బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయాలని సేవా అధ్యక్షురాలు శ్రీమతి వి రమ తెలిపారు. ఈరోజు సింగరేణి సేవా సమితి సభ్యులతో సింగరేణి హై స్కూల్ నందు సింగరేణి హై స్కూల్ నిర్వహించిన సమీక్ష సమావేశంలో సేవా అధ్యక్షురాలు వి.రామ మాట్లాడుతూ సెప్టెంబర్ 29 న జరిగే ఫ్యామిలీ డే అండ్ సద్దుల బతుకమ్మ వేడుకలలో భాగంగా సింగరేణి యాజమాన్యం నిర్వహించే బతుకమ్మ ఆటపాట కార్యక్రమానికి సేవా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ అధికారులు జి సుధాకర్, వి అజయ్ , సేవా కార్యదర్శి సులక్షణ ఇతర సేవా సమితి సభ్యులు, సింగరేణి స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.



## పాషన్న ఆశయాలను కొనసాగిస్తాం :న్యూడెమోక్రసీ

గుండాల, సెప్టెంబర్ 24 ప్రభావార్త:

భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు)జాతీయ ప్రధానకార్యదర్శి అమరుడు ఎస్ కె.ముక్తార్ పాషన్న ఆశయాలను కొనసాగిస్తామని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు గుండాల మాజీ సర్పంచ్ కోరం సీతారాములు, ఐఎఫ్టియు నాయకులు వై వెంకన్నలు అన్నారు. ముక్తార్ పాషన్న 5వ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాల నుండి బాటన్న స్థూపం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాషన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాషన్న తన చిన్నతనం నుండే పార్టీకి ఆకర్షితులై సామాన్య కార్యకర్త నుండి రాష్ట్ర నాయకుడిగా ఎదిగి ప్రజల మన్నలను పొందాడని కొనియాడారు. మండలంలో ప్రజల పక్షాన నిలబడి పోడు భూముల సాధనకై అనేక ఉద్యమాలు చేసిన గొప్ప వ్యక్తి అని అజ్ఞాతంలో ఇటు ప్రజాక్షేత్రంలో ప్రజల పక్షాన నిలబడి ఎన్ని ఆటంకాలు ఎదురైన వెనుకడుగు వేయకుండా ముందుకు సాగాడని కొనియాడారు. కార్మిక సమస్యల పరిష్కారం కొరకు అనునిత్యం పోరాటాలు నిర్వహించాడని కార్మికోద్యమానికి అంకితమై జీవితాంతం నిస్వార్ధంగా పనిచేశాడన్నారు. కార్మికుల కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. 2020 సెప్టెంబర్ 24న కరోనా బారిన పడి అమరుడయ్యాడన్నారు. కార్మిక రాజ్య స్థాపనకొరకు పనిచేయడమే పాషన్నకు మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మానాల ఉపేందర్, గడ్డం లాలయ్య, నరేష్, పర్షక రవి, పూణెం శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## అనసూయకు నివాళులార్పించిన న్యాయమూర్తి

భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :



హైకోర్టు న్యాయవాది పి.వి. కృష్ణమాచారి, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసాచారిల మాతృమూర్తి పూసాల అనసూయ మొదటి వర్ధంతి సందర్భంగా భద్రాచలం న్యాయమూర్తి శివ నాయక్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం, ఎపిపి శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనసూయ కుటుంబం, ఆమె చేసిన సేవలు, గొప్ప వ్యక్తిత్వం అని కొనియాడారు. అదేవిధంగా పలువురు ప్రముఖులు హాజరై అనసూయకు నివాళులార్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ఎం.వి.రమణారావు, విద్య సాగర్,సీనియర్ జూనియర్ న్యాయవాదులు, పలువురు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## విద్యార్థులకు సామాజిక స్పృహ ఉండాలి: సిఐ రమేష్

ఇల్లందుటౌన్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:



విద్యార్థులకు విద్యుతతో పాటు సామాజిక స్పృహ ఉండాలని సిఐ తాటిపాముల రమేష్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం నీకేమిచ్చిందని ప్రశ్నించే దానికంటే సమాజానికి నువ్వు ఏం చేస్తున్నావ్ అనే దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులందరూ సేవా భావాన్ని కలిగి ఉండి దేశభక్తి కలిగిన వాలంటార్లుగా ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ నీరజ, ఎన్ ఎస్ ఎస్ పి ఓ తోర్తి జాన్, అధ్యాపకులు భాను ప్రసాద్, వాలంటీర్ లు తదితరులున్నారు.

## శ్రీ అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన దుర్గాదేవి

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :



24 ఏరియాలో ఏర్పాటు చేసిన శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు బుధారం శ్రీ దుర్గాదేవి శ్రీ అన్నపూర్ణ దేవీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అన్ని దానాల్లో కల్లా అన్నదానం మహా గొప్పదని తెలిపే సందర్భంలో దుర్గాదేవి అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని ప్రత్యేకంగా కూరగాయలతో అలంకరించారు . దుర్గా దేవిని శాకంబరీ దేవి రూపంలో చూసి భక్తులు పరవశించిపోయారు. ఇది ఇలా ఉండగా ఉదయం, సాయంత్రం కుంకుమ పూజ నిర్వహించారు. ప్రతి రోజు రోజువారీ కుంకుమ పూజా కార్యక్రమాలతో పాటు ప్రతిరోజు ప్రత్యేకమైన అవతారాల్లో శ్రీ దుర్గాదేవి భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు నిర్వాహకులు, పూజారి తెలిపారు.



## చలో భద్రాచలంను విజయవంతం చేయండి

### ఆదివాసీ జే ఏ సి ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం

గుండాల సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :

ఎస్టీ జాబితా నుండి లంబాడి లను తొలగించాలని భద్రాచలం లో సెప్టెంబర్ 28న జరిగే ఆదివాసీ ధర్మయుద్ధం మహా సభకు మండలం లో అన్ని గ్రామాల ప్రజలు కదలి రావాలని బుధవారం ఆదివాసీ సంఘాల జేఏసీ నాయకులు వి రామకృష్ణ, పెండేకట్ల నాగరాజులు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 28 ఆదివాసీ ధర్మయుద్ధమహా సభ ప్రచారం లో భాగంగా నర్సాపురం, లింగగూడెం, రోళ్ల గడ్డ, దేవాలగూడెం, చీమలగూడెం, నాగారం, కాచనపల్లి, మామాకన్ను ఆయా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఆదివాసీల నుండి అపూర్వమైన స్పందన కనిపిస్తుంది. ఈ కార్యక్రమం లో ఆదివాసీ రైతులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే గుండాల ఆదివాసీ జేఏసీ కన్వీనర్ పెండెకట్ల నాగరాజు నాయకత్వం లో సభ్యులు పాల్గొని కరపత్రాలు ఆవిష్కరించారు . ఈ కార్యక్రమం లో సనప నరేష్, అరేం సందీప్, లిపిన్, తెల్లం కిరణ్, రవి, రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## అన్నపూర్ణదేవి అలంకరణలో అమ్మవారు

*దమ్మపేట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:*



మండల కేంద్రం దమ్మపేటలోని గాంధీబొమ్మ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మండపంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగు తున్నాయి. ఈ క్రమంలో బుధవారం అమ్మవారు భక్తులకు అన్నపూర్ణదేవి అలంకరణలలో దర్శనమివ్వగా ఉదయం నుండి ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు, అలంకరణలు నిర్వహించారు. అమ్మవారిని పలువురు దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. మహిళలు, యువతులు పెద్ద ఎత్తున బతుకమ్మలను తీసుకువచ్చి ఆడిపాడారు.

## ఎటువంటి ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా చేయాలి

### జిల్లా వ్యవసాయ అధికారి వేల్పుల బాబూరావు

*దమ్మపేట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:*

రైతులకు సకాలంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా యూరియా



సరఫరా చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ అధికారి వేల్పుల బాబూరావు పేర్కొన్నారు. బుధవారం దమ్మపేట మండలంలో డిపిడి ఆత్మ బి సరితతో కలిసి మండలంలో పర్యటించిన ఆయన మండల కేంద్రం దమ్మపేటలో గల విశాల సహకార పరపతి సంఘంను సందర్శించారు. ఈక్రమంలో సొసైటీలో యూరియా ఎరువు, ఇతర ఎరువులను తనిఖీ చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా యూరియా అందించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, ఎఇఒలు, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## జిఎస్‌సి స్లాబ్ తగ్గింపు చారిత్రాత్మక నిర్ణయం

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:*

జిఎస్‌టి స్లాబ్ తగ్గింపు చారిత్రాత్మక నిర్ణయం అని భారతీయ జనతాపార్టీ మండల నాయకులు ప్రధాని మోడీని కొనియాడారు. పట్టణంలోని సత్యసాయి కల్యాణ మండపంలో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడారు. మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయం దేశ వ్యాప్తంగా ప్రజల నుంచి ప్రశంసలు అందుకుంటోందని ముఖ్యంగా సాధారణ వస్తువులు, నిత్యావసర వస్తువులపై పన్ను తగ్గడంతో వినియోగదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, చిన్న వ్యాపారులకైతే ఇది బంగారు అవకాశమని ప్రచార కమిటీ జిల్లా కో కన్వీనర్ బండారు చంద్రశేఖర్ అన్నారు. 2017లో వస్తు సేవల పన్ను జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా పన్ను వ్యవస్థలో పెద్ద మార్పు వచ్చిందని కానీ కొంతమంది వినియోగదారులు, వ్యాపారులు అధిక పన్నుల భారం అనుభవించారని అన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని 2025లో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్‌లను తగ్గించిందని మొదటగా, నిత్యావసర వస్తువుల ధరలు, కూరగాయలు, ఆహార పదార్థాలు, గృహ అవసరాల వస్తువులు తక్కువ ధరలకు లభిస్తాయని తద్వారా ప్రతి కుటుంబం తమ నెలవారీ బడ్జెట్‌లో ఊరట పొందుతుందని ఆయన అన్నారు. ఎప్పటికప్పుడు పెరుగుతున్న ధరలతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఇది పెద్ద ఉపశమనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మెట్ట వెంకటేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎస్‌విటి కొండ, రాయుడు ఆంజనేయులు, పమిడి లక్ష్మీ ్మనారాయణ, జల్లిపల్లి అరవింద్, శీమకుర్తి తాతా శ్రీనివాసరావు, మేడవరపు కృష్ణ ౖచైతన్య, శీమకుర్తి సుబ్బారావు, పమిడి సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ కళాశాలలో జాతీయ సేవా పథకం దినోత్సవం

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:*

జాతీయ సేవ పథకం దినోత్సవాన్ని అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పి ౖచరాన్సీ రాణి మాట్లాడుతూ




విద్యార్థులు విద్యతోపాటు సంఘసేవ కార్యక్రమాల్లో పాల్గొనవలసినదిగా కోరారు. డాక్టర్ కె రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు వివిధ సాంఘిక విషయాల పట్ల అవగాహన కల్పించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది విద్యార్థులు, కళాశాల సిబ్బందికి బిపి షుగర్ లను పరీక్షి ంచారు. మెడికల్ అధికారి రామ దాసు వివిధ రకాల జీవన సంబంధ వ్యాధుల గురించి, ఆహార అలవాట్లు, ఆరోగ్య పరీక్షల గురించి, విద్యార్థినిలుల్లో వస్తున్న రక్తహీనత సమస్యను అధిగమించడానికి సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ ఇన్చార్జ్ డాక్టర్ ఐవీ శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్, డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ శ్రీజన్, డాక్టర్ రాయల శ్రీనివాస్, డా. జంబమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

## రామన్నగూడెం ఆదివాసీల భూ సమస్యలు పరిష్కరించాలి

*అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:*

రామన్న గూడెం ఆదివాసీల భూమి సమస్యను పరిష్కరించాలని సిపిఐ



ఎంఎల్ మాస్కలెన్ రాష్ట్ర నాయకులు కెచ్చల రంగారెడ్డి డిమాండ్ చేశారు. రామన్నగూడెం ఆదివాసుల భూమి సమస్యలు కలెక్టరేట్ వాళ్ల నిరక్ష ్యంగా వ్యవహరిస్తూ సమస్యని నానబెట్టడం వలన గత మూడు రోజులుగా కలెక్టరేట్ ముందు 250 మంది రామన్నగూడెం ఆదివాసులు ధర్నా చేస్తున్నారని అన్నారు. ఇది చాలా దుర్మార్గమైన చర్య అని రంగారెడ్డి విమర్శించారు. ఇప్పటికైనా కలెక్టర్ దీన్ని పట్టించుకోని సమస్యను పరిశీలించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వానికి బుధవారం సమస్యతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోకినపల్లి ప్రభాకర్, నుపా భాస్కర్, కల్లూరి కిషోర్, వాసం బుచ్చిరాజు, కల్లూరి పద్మ, భూలక్ష్మి ్మ తదితరులు పాల్గొన్నారు.




## అంగరంగ వైభవంగా సాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

### మండపాల వద్ద బతుకమ్మల సందడి

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:*



దసరా సందర్భంగా జరుగుతున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అశ్వారావుపేట అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మండల కేంద్రం అశ్వారావుపేటలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో, అంబేద్కర్ నగర్‌లోని ఏర్పాటు చేసిన మండపం వద్ద, ౖడైవర్స్ కాలనీలోని శ్రీ కనకదుర్గ అమ్మ సమేత దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయంలో(శ్రీ అన్నపూర్ణ దేవి అవతారంలో), రామాలయం గుడి వద్ద, గౌడ బజార్‌లో, నందమూరి కాలనీలో, భద్రాచలం రోడ్‌లో అమ్మవార్లు భక్తులకు వివిధ రూపాలలో దర్శనమిచ్చారు. వారాహీదేవీ అవతారంలో అమ్మవారు స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో 50వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 3వ రోజు అమ్మవారు భక్తులకు శ్రీ వారాహీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలచే సామూహిక కుంకుమ పూజలు, సహస్ర నామార్చనలు జరిపారు. వీటితో పాటు గణపతిపూజ, పుణ్యాహవాచనము. కార్యక్రమాలు జరిపారు. సాయంత్రం బతుకమ్మ వేడుకలను జరిపారు.



**బతుకమ్మల సందడి:**

అశ్వారావుపేట పట్టణ వ్యాప్తంగా పలుచోట్ల బుధవారం సాయంత్రం బతుకమ్మల సందడి నెలకొంది. మహిళలు, చిన్నారులు, యువతులు పలు రకాల పూలతో తయారు చేసిన బతుకమ్మలను తీసుకువచ్చి వాటి వద్ద ఆడిపాడారు. అనంతరం వాటిని ఊరేగింపుగా తీసుకువెళ్ళి చెరువులో నిమజ్జనం చేశారు.



## 13వ రోజుకు చేరిన దినసరి కార్మికుల సమ్మె

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:*

హాస్టల్ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ౖడెలీ వేజ్ కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న సమ్మె బుధవారం నాటికి 13వ రోజుకు చేరుకుంది. బుధవారం సమ్మె శిబిరాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే పుల్లయ్య సందర్శించి మాట్లాడుతూ హాస్టల్లో ఆశ్రమ పాఠశాలలో వండి పెడుతున్న కార్మికుల శ్రమకు ఎంతో ప్రాధాన్యత ఉన్నదని అన్నారు. అమ్మ తర్వాత అమ్మలాగా విద్యార్థులను తమ బిడ్డ ల్లాగా చూసుకునే ౖడెలీ వేజ్ కార్మికుల సమస్యలు పాలక ప్రభుత్వాలకు పట్టకపోవడం దురదృష్టకరమని అన్నారు. అనంతరం రింగ్ రోడ్ సెంటర్ నుండి పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, వెంకటేశ్వరరావు, పిట్టల అర్జున్, మురహరి రఘు, శ్రీను, నాగమణి, రామలక్షి ్మ, అప్పారావు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# జాతరకు ముస్తాబవుతున్న కోట మైసమ్మ దేవాలయం

### నవరాత్రులు ప్రారంభంజాతరకు విస్తృతమైన ఏర్పాట్లు చైర్మన్

కారేపల్లి సెప్టెంబర్, 24 (ప్రభాతవార్త):

సింగరేణి మండలం ఉసిరికాయల పల్లి పంచాయతీలో గల కోటమైసమ్మ దేవాలయ ప్రాంగణంలో దసరా ఉత్సవాల సందర్భంగా కోటమైసమ్మ ఏర్పాట్లు ముమ్మరంగా జాతర జరుగుతున్నాయి. ఖమ్మం, భద్రాద్రి జిల్లాలో రెండవ అతి పెద్ద జాతరగా చెప్పుకునే ఈ జాతర మరికొద్దిరోజుల్లో భక్తులను కనువిందు చేయనుంది. కొలిచినవారికి కొంగుబంగారమై భక్తులు తలచిన కోర్కెలు తీర్చే తల్లిగా ఆలయ ప్రాంగణంలో సోమవారం శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించే శరన్నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు కోటమైసమ్మ అమ్మవారి జాతర అక్టోబర్ 2వ తేదీ విజయదశమి నాడు ప్రారంభమై 7వ తేదీ వరకు ఐదు రోజులపాటు నిర్విరామంగా కొనసాగుతుంది అయితే ఆలయకమిటీవారు ఐదు రోజులకు సంబంధించి జరిగే జాతర ఏర్పాట్లను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఇతర జిల్లాల సమీప గ్రామాల నుండి ఈ జాతరకు లక్షమందికి పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. వాహనపూజలకు ఇక్కడ చాలా ప్రసిద్ధి. ఈ ప్రాంతంలో నూతన వాహనాలు కొనుగోలు చేసిన యజమానులు కుటుంబసమేతంగా ఇక్కడికి వచ్చి వాహన పూజలు జరుపుకుంటారు. ఆలరించవేయనున్న వినోదం జాతరను పురస్కరించుకుని ప్రతి ఏడాది ఇక్కడ చిన్నా పెద్దలకు ప్రత్యేకవినోద వాతావరణం నెలకొంటుంది జాతర కు వచ్చే ప్రజలకు వినోద కార్యక్రమాలు అందించే క్రమంలో రంగుల రాట్నాలు, ఇతర వినోద యంత్రాలు విశేషంగా ఆకట్టుకుంటాయి. కొలంబస్, సలంబర్, మినీ ట్రైన్, బ్రేక్ డాన్స్, కో లంబో, వంటి ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకునేవిధంగా ఉంటాయి. ఆలయ ప్రాంగణంలో కొలువైన దేవతామూర్తులు శ్రీకోటమైసమ్మ ఆలయ ప్రాంగణంలో కొలువైన పలు దేవతామూర్తుల విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. పంచముఖ ఆంజనేయస్వామి, కైలాసనాథుడు, విఘ్నేశ్వరస్వామి, సరస్వతి అమ్మవారు తదితర దేవతామూర్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఏర్పాట్లు పనులు పూర్తికావస్తున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా తాత్కాలిక స్నానపు గదులు, మరుగుదొడ్ల ఏర్పాట్లు జరిగాయి. అదేవిధంగా విద్యుత్, నీరు ఇతర మౌలిక సదుపాయాలను దేవాదాయ శాఖమౌలిక వసతులు కల్పిస్తున్నారు అనంతరామయ్య ట్రస్ట్ చైర్మన్ ట్రస్ట్ చైర్మన్ పట్టాభి రామారావు మాట్లాడుతూ జాతరకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ సిబ్బంది సహకారాన్ని తీసుకుంటున్నామని తెలిపారు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా త్రాగునీరు విద్యుత్తు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు







# కారేపల్లి లో ఘనంగా ఎన్ఎస్ఎస్ దేసమాజ సేవ ద్వారా శ్రమ గౌరవం

కారేపల్లి సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త

సమాజ సేవలో విద్యార్థులు నిమగ్నమవడం ద్వారా శ్రమ పట్ల గౌరవం పెరుగుతుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ విజయ కుమారి అన్నారు. కారేపల్లిప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ఎన్.విజయ్ కుమారి అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజయ కుమారి మాట్లాడుతూనిర్దేశిత సమయపాలన: ఎన్ఎస్ఎస్లో పాల్గొనే విద్యార్థులు నిర్దిష్ట గంటల పాటు సామాజిక సేవ చేయాలి, దీనికి సమయపాలన, క్రమబద్ధమైన ప్రణాళిక తప్పనిసరిగా ఉండాలన్నారు. సేవ: కార్యకలాపాలలో భాగంగా విద్యార్థులు సమష్టిగా పనిచేయాలని ఇది పరస్పర అవగాహన, సహకారం, క్రమబద్ధతతో కూడిన పనితీరును అలవర్చుకోవడానికి సహాయపడుతుందన్నారు. సామాజిక సేవాప్రాజెక్టులలో పాల్గొనడం ద్వారా, విద్యార్థులు నిబంధనలు, సూచనలు పాటించడం నేర్చుకుంటారు, ఇది వారికి క్రమశిక్షణతో కూడిన ప్రవర్తనను మెరుగుపరచడానికి దోహదం చేస్తుందన్నారు. వ్యక్తిత్వ వికాసం: సమాజ సేవ ద్వారా, విద్యార్థులు స్వీయ క్రమశిక్షణ, బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి శేషు ప్రసాద్ ఎన్ ఎస్ ఎస్ పీఓ లు పి.సుధా రాణి , టి. శ్రీనివాస్ , వేణు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# దేవి నవరాత్రుల మండపాలను సందర్శించిన మల్లి బాబు యాదవ్

కామేపల్లి, సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త):

దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సం దర్భంగా మాజీ జెడ్పిటిసి,డిసిసిబి డైరె క్టర్ మేకల మల్లిబాబు మల్లిబాబు యాద వ్ పలు దేవి మండపాలను బుధవారం సందర్శించి దేవి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. తదనం తరం కామేపల్లి మండలం పండితాపు రం గ్రామంలో పేదలకు ప్రభుత్వం నుండి మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడు తూ ఏ పని చేయాలన్నా శక్తి అవసరమ ని, ఆ శక్తికి ప్రతిరూపమే అమ్మవారని, ఈ నవరాత్రి ఉత్సవ కార్యక్రమాలలో మొదటి మూడు రోజులు అమ్మవారిని దుర్గాదేవి గా, తర్వాత మూడు రోజులు సరస్వతి దేవి గా, తర్వాత మూడు రోజులు లక్ష్మీ దేవిగా అలంకరించబడి పూజలు అందుకోవడం జరుగుతుందని, మూడవ రోజున అన్నపూ ర్ణాదేవి ని మనస్ఫూర్తిగా పూజించి, దర్శిం చుకుంటే అన్న పానాదులకు ఎలాంటి లోటు ఉండదని, గ్రామాలు పచ్చని పైరు లతో సస్యశ్యామలం గా పచ్చగా కళకళలా డతాయని పండితులు చెప్తారని తెలిపా రు. సాధ్యమైనంత త్వరలో ఇండ్ల నిర్మా ణం పూర్తి చేసుకోవాలని, ఎంత త్వరగా పూర్తయితే అంత తొందరగా బిల్లులు మంజురవుతాయని, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ విషయంలో శ్రద్ధ తీసు కుంటుందని ఇండ్ల లబ్ధిదారులకు సూ చించారు. ఈ కార్యక్రమంలో మేకపోతుల మహేష్, జన్నారపు లింగయ్య, భూక్య నా గేంద్రబాబు, వేముల రాంబాబు, గునగం టి నాగరాజు, అశోక్, బత్తుల రాములు గుడి వాడ శ్రీను, రేళ్ళ నాగమణి కళావతి, బం డి లక్ష్మీ మ్రనర్స్, తురక రవి, బండి నాగరాజు, బండి పాపయ్య, గుండ్ల వెంకన్న, పూజారి గణపతి బొట్ల మధు, పంచాయతీ సెక్రెటరీ శంకర్, లబ్ధిదారులు పాల్గొ న్నారు.






# వాహనాలు తనిఖీ చేసిన మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్..!

### సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను జప్తు చేసి కేసులు నమోదు...!

వైరా రూరల్ సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త):

వైరా మండల పరిధిలో ప్రధాన రహదారిపై మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్



వరప్రసాద్ ఆకస్మాక తనిఖీలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్న ప్రతి వాహనానికి సంబంధించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా ముఖ్యంగా నెంబర్ ప్లేట్ లేని వాహనాలు రోడ్ టాక్స్, ఫిట్నెస్, లైసెన్స్, ఇన్సూరెన్స్ సరైన పత్రాలు లేని రెండు కార్లు, మూడు బొలెరోలు, ఒక ట్రాక్టర్ ని జప్తు చేసి వైరా యూనిట్ ఆఫీస్ కి తరలించారు. అనంతరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి గ్రామాలకు వెళ్లే ఆటోల్లో సంఖ్యకు మించి ఎక్కించరాదు, సరుకులు రవాణా చేసే వాహనాల్లో మనుషుల్ని ఎక్కించడం అధిక బరువు వేయడం సురక్షి త ప్రయాణానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి అన్ని ధ్రువపత్రాలు దగ్గర ఉంచుకోవాల్సిందిగా హెచ్చరించారు.

# పోషకాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండండి

### ఐసిడిఎస్ సూపర్వైజర్ వి.లలితమ్మ

కామేపల్లి, సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త :

పోషకాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉం డాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ వి.లలిత మ్మ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, మహి ళలకు పిలుపునిచ్చారు. కామేపల్లి మండ లం గోవింద్రాల 4 అంగన్వాడి కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జాతీయ పోషకా మాసం ను పురస్కరించుకొని బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సూపర్వైజర్ లలితమ్మ మా ట్లాడుతూ.. పోషకాహార ప్రయోజనాలపై ప్రతి ఒక్కరూ అవగాహన అలవర్చుకోవా లని కోరారు. లోప పోషణను నివారించాల ని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె దవా ఖాన డాక్టర్ శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు ముంతాజ్, గురవమ్మ, అంగన్వాడి టీచర్ జ్యోతి, ఆశా కార్యకర్తలు సామ, విజ తదితరులు పాల్గొన్నారు.



# కిష్టారం ఓసి లో కార్మికులు సంబరాలు

**సీఎం ఫ్లెక్సీకి కార్మికులతో కలిసి పూలాభిషేకం చేసిన ఎమ్మెల్యే దంపతులు**

సత్తుపల్లి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

తెలంగాణ లో పలు ప్రాంతాల్లో ఉన్న సింగరేణి ఓసీల్లో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా బొగ్గు ఉత్పత్తి చేస్తు సంస్థకు లాభాలు ఆర్జించి పెడుతున్న శాశ్వతకార్మికులకు, కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి సంస్థకు వస్తున్న లాభాల్లో ఇప్పటివరకు దేశంలో ఏ ప్రభుత్వాలు ఇవ్వని బోనస్ ఇందిరమ్మ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 34 బోనస్ ప్రకటించటం పట్ల కిష్టారం ఓపెన్ కాస్ట్ గనిలో ప్రాజెక్ట్ అధికారి ఎంవి నరసింహారావు ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్,లు కాంట్రాక్టర్ కార్మికుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ కి పూలాభిషేకం చేశారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి బోనస్





ఇవ్వలేదని కార్మికులు ఓసి లో ఆనందోత్సవాల మధ్య పండగ వాతావరణం లో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాత్రి పగలు అనకుండా కష్టపడి బొగ్గు ఉత్పత్తి చేస్తున్న కార్మికులకు సంతృప్తికరంగా ఉండేందుకు సంస్థకు వచ్చే లాభాలలో వారికి బోనస్ ఇవ్వాలని తాను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 34 శాతం బోనస్ ప్రకటించారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్మికులకు వివరించారు. దసరా కానుక గా ప్రకటించిన ఈ బోనస్ ఒక్కొక్క కాంట్రాక్టర్ కార్మికులకు రూ5500 చొప్పున, శాశ్వత కాంట్రాక్టర్కు ఒక్కొక్కరికి లక్ష 95 వేలు చొప్పునకార్మికులుఅందుకోనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్,కిష్టారం ప్రాజెక్టు అధికారి ఎం వి నరసింహారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి,కాంగ్రెస్ నాయకులుచల్లగుల్లనరసింహారావు,కమల్ భాష, నరుకుల్ల రవి, కాంట్రాక్టర్ కార్మికులు పలువురు హాజరైనవారిలో ఉన్నారు.

# పిలిస్తే కాదు తెలిస్తే రావాలి....

**ఇది మన సమస్య మనమే పోరాడాలి....**
**నా దీక్ష బీసీ బిడ్డల భవిష్యత్తు కోసంమే...**
**26 న ఖమ్మం వేలాదిగా తరలి రండి....**
**బిసి సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్...**

సత్తుపల్లి సెప్టెంబర్ 24 ప్రభాతవా ర్త

సమాజంలో బీసీ కులాలకు చెందిన వారు అత్యధిక సంఖ్యలో ఉన్నప్పటికీ రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ విషయంలో రాజకీయ పార్టీ లు బీసీ కులాలకు తగిన గుర్తింపుని ఇవ్వటం లేదని అందరూ ఐకమత్యంగా కలిసి పోరాడితేనే తప్ప బీసీలకు న్యాయం జరగదని ఒక నిర్ణయానికి వచ్చామని దానికి అందరూ కూడా సహకరించి కలిసి పోరాడుదాం అని బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ బీసీ కులాలకు పిలుపునిచ్చారు. బుధవారం సత్తుపల్లి పట్టణంలోని వేంసూర్ రోడ్ లో గల రాణి ఫంక్షన్ హాల్ లో జరిగిన బీసీల కోసం సెప్టెంబర్ 26న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ చేయబోతున్న ఆమరణ నిరాహార దీక్ష సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూనేను చేస్తున్న ఈ దీక్ష నా కోసం కాదని బీసీ బిడ్డల భవిష్యత్తు కోసం అని శ్రీనివాస్ అన్న పిలిస్తేనే వస్తాం మాకు కబురు పంపలేదు అనుకోవద్దని అవకాశం ఉన్నంత వరకు అందరికీ సమాచారం ఇస్తున్నామని ఒకవేళ ఎవరికైనా సమాచారం అందకపోయినా విషయం తెలిసిన వెంటనే కదిలి రావాలని పిలిస్తే కాదు తెలిస్తే రావాలని ఆయనఅన్నారు. ఇప్పుడు కాకపోతే ఇక ముందు ముందు ఇలాంటి అవకాశం ఇట్లాంటి పోరాటం చేసే సందర్భం రాకపోవచ్చు అని ఈ ఉద్యమానికి ఖమ్మం జిల్లా వేదిక కావాలని ఈ దీక్షకు మీ మద్దతు కావాలని భవిష్యత్ తరాల బీసీ బిడ్డల బానిసత్వం సంఖ్యల విముక్తి కోసం ఖమ్మం కేంద్రంగా జరిగే దీక్ష రాష్ట్రంలో అగ్ని జ్వాలయ రగలబోతుందని ఈ కార్యక్రమానికి ఒక్కొక్కరై వందలై వేలాదిగా బీసీ దండై కదిలి రావాలని ఖమ్మం గుమ్మా నా కథను తొక్కలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి కమల పాషా, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు గ్రాండ్ మోలాలి,మాజీ ఎంపీటీసీ వినుకొండ కృష్ణ, మాజీ కౌన్సిలర్ నాగుల మీరా, కంటి అప్పారావు,రైతు సంఘం అధ్యక్షులు వీరువాడ నాగభూషణం,టోపి శ్రీనివాస్, దుస వెంకటేశ్వర్లు, మానుకోట ప్రసాద్, నాని నాయుడు, సురేష్,వెంకటేశ్వర్లు,ధర్మ తేజ,సాయిలు,నిమ్మగడ్డ శ్రీకాంత్,మల్లెలశ్రీనివాసరావు,రామకృష్ణ,తోపాటుగా పెద్ద సంఖ్యలో బీసీ నాయకులు పాల్గొనడం జరిగింది.



# రాజ్యాంగం రిజర్వేషన్ల పరిరక్షణకు ఉద్యమిద్దాం

**కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్**

పెనుబల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవా ర్త



రాజ్యాంగం, రిజర్వేషన్ల పరిరక్షణకు, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని, అక్టోబర్ 2 నుండి 8 వరకు కెవిపిఎస్ 28 వసంతాల వేడుకల సందర్భంగా జిల్లావ్యాప్తంగా జెండవిష్కరణలు జరపాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మండల కేంద్రంలో కెవిపిఎస్ మండల సమావేశం లో ముఖ్య అతిథిగా మనోహర్ హాజరై మాట్లాడుతూ దేశంలో పాలిస్తున్న మతోన్మాద శక్తులు తమ మనువాద సిద్ధాంతాలను ప్రజలపైన బలవంతంగా రుద్దడమే కాకుండా బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్నే రద్దుచేసి మనుస్మృతినీ తీసుకురావాలని కుట్రలు చేస్తున్నారని, దానిలో భాగంగానే బీజేపీ పాలిత రాష్ట్రాలలో రాజ్యాంగ విలువలను తుంగలోకి తొక్కి దళితులపైన, మహిళలపైన హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నారని వారు విమర్శించారు. సిఐటియు జిల్లా నాయకులు సిహెచ్. విఠల్, సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు సంఘం మండల నూతన కమిటీ 13మందితో ఎన్నిక నూతన మండల అధ్యక్ష, కార్యదర్శులుగా మామిడి మారేశ్వరరావు, చిల్లిముంత సీతారాములు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో నాగప్రసాద్, రైతు సంఘం నాయకులు కృష్ణయ్య, కెవిపిఎస్ నాయకులు కొలికపోగు సుందర్ రావు, మరకాల వెంకటేశ్వరరావు, సింగిశాల సుజాత, నాగులు, ఇక్కిరాల ముత్తయ్య, వాడపల్లి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# బిల్ గ్రేట్ ప్రమోషన్ పై కొత్తగూడెం వెళ్తున్న సురేష్

సత్తుపల్లి సెప్టెంబర్ 24 ప్రభాత్ వార్త



సత్తుపల్లి జేవియర్ ఓపెన్ కాస్ట్ గనిలో డ్రిల్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న రోంటాల సురేష్ రెస్క్యూ బ్రిల్ గ్రేడ్ ప్రమోషన్ తో కొత్తగూడెం రెస్క్యూ స్టేషన్ కు బదిలీ అయ్యారు. సత్తుపల్లి జేవియర్ ఓసిలో ఐదు సంవత్సరాల పాటు డ్రిల్ ఆపరేటర్ గా సురేష్ విధులు నిర్వహిస్తూ అందరితో కలిసిమెలిసి ఉంటూ మంచి ఉద్యోగిగా పేరు తెచ్చుకున్నాడు. ప్రమోషన్లతో వెళుతున్న రెంటాల సురేష్ ను ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధారా భీమయ్య ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా సురేష్ ఎస్సీ ఎస్టీలకు చేసిన సేవలను కొనియాడుతూ కంపెనీలో బదిలీ వర్కర్ గా అపాయింట్మెంట్ అయి అంచలంచెలుగా ఎదుగుతూ రెస్క్యూ డ్రిల్ గ్రేట్ ప్రమోషన్ పొందిన సురేష్ ఇకముందు కూడా కొత్తగూడెంలో ఆయన సేవలను కొనసాగించాలని , మునుముందు ఇంకా ఎంతో ఎత్తుకి ఎదగాలని ఈ సందర్భంగా కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో వీరభద్ర, రాము, భాస్కర్ లాల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# సత్తుపల్లిలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

**మహిళలతో ఆడి పాడిన ఎమ్మెల్యే**

సత్తుపల్లి సెప్టెంబర్ 24 ప్రభాత వార్త



నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో ఏర్పాటు చేసిన బతుకమ్మల వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేసి, మహిళలందరకుదసరా పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ కే నరసింహం ఆధ్వర్యంలో సిబ్బంది పూలతో తయారుచేసిననిలువెత్తుబతుకమ్మ మధ్యలో ఏర్పాటు చేయగా పెద్ద ఎత్తున హాజరైన మహిళలు బతుకమ్మ చుట్టూ వివిధ రకాల బతుకమ్మ పాటలతో ఆడుతూ పాడుతూ నృత్యాలు చేశారు. మహిళలతో పాటు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, మున్సిపల్ కమిషనర్ కె నరసింహ, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణిలు వివిధ రకాల బతుకమ్మ పాటలు తో ఆడుతూ పాడుతూ సరదాగా గడిపారు. బతుకమ్మ పాటలతో మున్సిపల్ కమిషనర్ కే నరసింహ మహిళలతో ఆడుతూ పాడుతూ ఉత్సాహభరితంగా నృత్యం చేసే తీరు పలువురు ఆకర్షణీయంగాతిలకించారు. ఈ సంబరాల కార్యక్రమానికి డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, తహసిల్దార్ పున్నంసత్యనారాయణ, ఎఫ్ డి ఓ వి



మంజుల, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి మెహ రున్నిసాబేగం, సూపర్వైజర్లు గంగాజలం, సుజాత, ఎస్సై ప్రదీప్, మెప్మా సిబ్బంది, మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు, ఎండి కమల్ పాషా, పింగళి శామ్యూల్, అధికారులు అనధికారులు మున్సిపల్ సిబ్బంది హాజరైన వారిలో ఉన్నారు.

# శాసనసభ్యులు మట్టాను కలిసిన తహసీల్దార్

పెనుబల్లి,సెప్టెంబర్24,ప్రభాతవార్త:

పెనుబల్లి తహసిల్దార్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ యాదవ్ బుధవారం సత్తుపల్లి తన క్యాంపు కార్యాలయంలో మట్టా రాగమయి దయానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాగమయి దయానంద్ మాట్లాడుతూ మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవానికి అందేలా చూడాలని,అవినీతికి తావు లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.



## అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబురాలు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త):**

నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ



హాస్పిటల్ లో సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఆటా, పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్ కుమార్ , వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే, మండలం లోని పైనంపల్లి, నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం తదితర గ్రామాలలో బతుకమ్మ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం : మాజీ ఎమ్మెల్యే కందాల

**ఏదులాపురం మున్సిపాలిటీ, (ప్రభాతవార్త :**

బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అధైర్య పడొద్దని బాధిత కుటుంబాలకు పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి భరోసానిచ్చారు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం రూరల్ ప్రెసిడెంట్ బెల్లం వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ ఎండపల్లి ప్రసాద్, పార్టీ నాయకులతో



కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందిన జలగం నగర్, పొన్నెకల్, కొండాపురం, ఎం.వెంకటయ్యపాలెం, ఏదులాపురం, గూడూరు పాడు, మంగళగూడెం, పోలేపల్లి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలను, సానుభూతిపరులు, బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. మృతి చెందిన వ్యక్తుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కందాల మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నా లేకపోయినా పాలేరు ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని, అన్ని విధాల ఆదుకుంటానని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మీ కష్టసుఖాలలో తోడుగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పేరం వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ దుర్గయ్య, సొసైటీ ఛైర్మన్ జరుపుల లక్ష్మణ్ నాయక్, బానోతు కృష్ణ, బానోత్ మోహన్, గడ్డ వీరన్న, అక్కినపల్లి వెంకన్న, మేకల ఉదయ్, రెడ్యానాయక్, మురళి, మేకల నాగేశ్వరరావు, మైబెల్లి సాహెబ్, వెంపటి ఉపేందర్, మట్టా వెంకటేశ్వరరావు, బాలు నాయక్, ముత్యం కృష్ణారావుతో పాటు ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు. ,

## సీపీఎం సీనియర్ నాయకుడు మృతి...

### నివాళులర్పించిన తమ్మినేని...

**ఏదులాపురం మున్సిపాలిటీ, (ప్రభాతవార్త :**

ఖమ్మం రూరల్ మండలంలోని తెల్దారుపల్లి గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు వేగినాటి లక్ష్మీ నరసయ్య (81) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందారు.లక్ష్మీ నరసయ్య మృతదేహాన్ని సీపీఎం కేంద్ర కమిటీ



సభ్యులు తమ్మినేని వీరభద్రం బుధవారం సందర్శించి మృతదేహంపై ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతునికి భార్య వెంకట నర్సయ్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. లక్ష్మీ నరసయ్య మృతదేహాన్ని సందర్శించిన నివాళులర్పించిన వారిలో సీపీఎం సీనియర్ నాయకులు సిద్దినేని కోటయ్య,సీపీఎం జిల్లా నాయకులు తన్నీరు కృష్ణార్జున రావు,తమ్మినేని కోటేశ్వరరావు,రంజాన్ పాషా,మడిపల్లి వెంకన్న, మల్లెబోయిన రాజశేఖర్,మద్ది సన్మాతిరావు,మద్ది బాబు,దోనోజు పాపా చారి,జాలారు సైదయ్య,వేగినాటి బుచ్చి రామయ్య,జక్కంపూడి సైదులు ,గుంటి వెంకన్న,దొనకొండ ముత్తయ్య,వగిడిపల్లి వెంకటరావు,బోడపట్ల కార్తీక్,గజ్జి పట్టాభి,మాస్ లైన్ జిల్లా నాయకులు గుర్రం అచ్చయ్య,బీఆర్ఎస్ నాయకులు నల్లపునేని భాస్కర్ రావు,రమణయ్య,మంకెన నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## నోటికాడి పంటపై గడ్డి మందు కొట్టారు

**- ఆదివాసీల పంటలపై దాడులుచేస్తే ఫారెస్ట్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం**

**- సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య**

**మణుగూరు, (ప్రభాతవార్త, సెప్టెంబర్ 24 :**

నోటికాడికివచ్చిన పంటలపై ఫారెస్ట్ అధికారులు గడ్డిమందు కొట్టారని, ఆదివాసీల పంటపొలాలపై ఫారెస్ట్ అధికారులు దాడులు ఆపకపోతే ఫారెస్ట్ ఆఫీసులను ముట్టడిస్తామని సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలంలోని రేగులగండి గ్రామంలో పంటకు వచ్చిన రెండెకరాల వరిపొలంలో ఫారెస్ట్ అధికారులు గడ్డిమందు కొట్టడంతో సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వరిపంట నోటికాడికి వచ్చిందని, ఫారెస్ట్ అధికారులు గడ్డిమందు కొట్టి నాశనంచేశారన్నారు. వరిపంటపై గడ్డిమందు కొట్టిన ఫారెస్ట్ అధికారులు మురళీ, ప్రశాంత్‌పై రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆదివాసీలు స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లారని, ఆయన దృష్టికి తీసుకెళ్లిన రెండురోజులకే ఫారెస్ట్ అధికారులు దాష్టీకానికి పాల్పడ్డారన్నారు. 30ఏండ్లుగా పోడుచేసుకుంటున్న భూములను లాక్కునేందుకు ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యాలుచేస్తున్నారని, ఆదివాసీల హక్కులను కాలరాస్తున్నారని ఫారెస్ట్ అధికారులపై స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబూరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, మండల కార్యదర్శివర్గ సభ్యులు దామల్ల వెంకన్న, కారం భీమయ్య, ఆదివాసీ గిరిజనులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.






## మణుగూరు మనుగడ కోసం పోరాడాలి

**- అఖిలపక్ష పార్టీల రౌండ్‌టేబుల్ సమావేశంలో నాయకులు**

**మణుగూరు, (ప్రభాతవార్త, సెప్టెంబర్ 24 :**

మణుగూరు మనుగడ కోసం ప్రజలు పోరాటాలు, ఆందోళనలు చేయాలని మణుగూరు ఏరియాపై రాష్ట్రప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని, ఇటీవల సింగరేణి సీఅండ్ఎండీ బలరాం చేసిన ప్రకటనతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని రౌండ్‌టేబుల్ సమావేశంలో అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు, సామాజిక కార్యకర్తలు అన్నారు. స్థానిక స్నేహాగార్డెన్స్‌లో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిలపక్షపార్టీల




రౌండ్‌టేబుల్ సమావేశంలో పలువురు మాట్లాడారు. మణుగూరు ఏరియాలో బొగ్గు మరో ఐదారేళ్లలో పూర్తవుతుందని, అన్నిగనులు మూతపడతాయని, ఏరియా పరిస్థితి ప్రశ్నార్థకంగా మారనుందని సింగరేణి సీఅండ్ఎండీ ఎన్.బలరాం చేసిన ప్రకటనతో ఈ ప్రాంత ప్రజలు భయాందోళనలకు గురవుతున్న నేపథ్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. సింగరేణి సంస్థతో పాటు అనుబంధ పరిశ్రమలు ఏర్పాటుచేయాలని అన్నిపార్టీల నాయ కులు కోరారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో బీటీపీఎస్, భారజల ఖర్మాగారం వంటి పరిశ్రమలు ఉన్నాయని, మణుగూరుకు పూర్వవైభవం తెచ్చేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, కొత్తగనులు ఏర్పాటుచేయాలని, మణుగూరు మనుగడ కొరకు ప్రజలందరినీ ఆందోళనలకు చేసేందుకు సిద్ధంచేసేందుకు ఏకగ్రీవ తీర్మాణం చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ నాసర్‌పాష, దుర్గ్యాల సుధాకర్, మిడిదొడ్ల నాగేశ్వరరావు, బి.వెంకటేశ్వర్లు, వీరబాబు, శ్రీనివాస్, ప్రసాద్, సర్వర్, జీవీ, వీరయ్య, రంజిత్, సీతారాములు, పాపారావు, రవి, నాగార్జున, కొండయ్య, హుస్సేన్, నర్సయ్య, ఆదిలక్ష్మి, మౌనికా వెంకట్‌రెడ్డి, బోసు, ప్రణయ్‌కుమార్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పనులు నాణ్యతగా ఉండాలి

**- అసిస్టెంట్ కలెక్టర్(ట్రైనీ) సౌరబ్‌శర్మ**

**మణుగూరు, (ప్రభాతవార్త, సెప్టెంబర్ 24 :**

మణుగూరు మండలంలో బుధవారం అసిస్టెంట్ కలెక్టర్(ట్రైనీ) సౌరబ్‌శర్మ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మండలంలో జరుగుతున్న భవిత భవనాల నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు నాణ్యతగా ఉండాలని, ఎస్టిమేషన్, డిజైన్‌కు అనుగుణంగా నిర్మాణాలు జరగాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సమీకృత విద్యాకోఆర్డినేటర్ ఎస్కే.సైదులు, డీఈ నాగేశ్వరచారి, ఏఈ సత్యశ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారులు వీరస్వామి, నాగయ్య, ఐఈఆర్‌పీ ఝాన్సీ, నాగశ్రీ, అంబిక తదితరులు పాల్గొన్నారు.



## రెవిన్యూ అధికారుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై కేసు నమోదు...

**ఏదులాపురం మున్సిపాలిటీ, (ప్రభాతవార్త :**

ఖమ్మం రూరల్ రెవిన్యూ అధికారుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్లో బుధవారం కేసునమోదైంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆదేశాల మేరకు మంగళవారం రూరల్ తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్,ఆర్ఐ కేవీపీ ప్రసాద్ రెవిన్యూ సిబ్బంది కలిసి ఏదులాపురం రెవిన్యూ పరిధిలోని ప్రభుత్వ స్థలాల పర్యవేక్షణకు వెళ్తుండగా సర్వే నంబర్ 136 లోని ప్రభుత్వ భూమిలోపెద్దతండా గ్రామానికి చెందిన బానోతు కృష్ణ,బానోతు బాలాజీ,ఏదులాపురంగ్రామానికి చెందిన ఏపూరి తరుణ్ లు ప్రీకాస్ట్ ఫెన్సింగ్ వేస్తున్నారు ఇది గమనించిన రెవిన్యూ అధికారులు ఇక్కడ ప్రీకాస్ట్ ఫెన్సింగ్ ఎందుకు వేస్తున్నారనివారిని ప్రశ్నించగా,ఇది మా అసైన్మెంట్ భూమి అని చెప్పారు.అందుకుఅసైన్మెంట్ పోను మిగిలిన ప్రభుత్వ భూమిని సర్వే చేసి గుర్తించవలసిఉన్నదని అప్పటివరకు ఇట్టి భూమిలో ఎలాంటి ఫెన్సింగ్ వేయవద్దని తెలిపారు.దీంతో వారు రెవిన్యూ అధికారులపై పరుష పదజాలముతోదూషిస్తూ అధికారుల విధులకు ఆటంకం కలిగించారు.జరుగుతున్న తతంగాన్ని ఫోటోలు,వీడియోలు తీస్తున్నకానిస్టేబుల్ ను కూడా బెదిరించారు.ఈ భూమిపైకి వస్తే ఎంతటివారినైనా ఉపేక్షి ంచబోమని అధికారులను బెదిరించారు.దీంతో తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ముష్కరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## పేదల ఆత్మగౌరవ చిహ్నం ఇందిరమ్మ ఇళ్లు

### కోల్డ్ స్టోరీజీల నిర్మాణానికి శంకుస్థాపన, ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన మంత్రి పొంగులేటి



**ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త :**

ఖమ్మం: రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, పేదల ఆత్మగౌరవ చిహ్నం ఇందిరమ్మ ఇండ్లని తెలంగాణా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం యం. వెంకటాయపాలెం గ్రామంలో రూ. 15 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 9 వేల 700 మెట్రిక్ టన్నుల సామర్థ్యపు కోల్డ్ స్టోరీజీల నిర్మాణానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, అధికారం, స్వార్థం కోసం కాకుండా పేద ప్రజల ఆత్మగౌరవం కోసం ఉపయోగపడాలనే తాపత్రయంతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో గృహ నిర్మాణ శాఖను తనకు కేటాయించడం జరిగిందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో దివంగత వైఎస్ఆర్ హయాంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తే, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు హౌసింగ్ కార్పొరేషన్ ను రద్దు చేశారని మంత్రి విమర్శించారు. మొదటి దఫాలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 చొప్పున రాష్ట్రంలో మొత్తం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేదలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ప్రతి సోమవారం డబ్బులు విడుదల చేస్తున్నామని అన్నారు. గిరిజన ప్రాంతంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం జరిగిందని, తర్వాత రాష్ట్రంలోనే పాలేరు నియోజకవర్గంలో నేడు గృహ ప్రవేశాలు జరుగుతున్నాయని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. పేద ప్రజల ముఖాలలో సంతోషం చూస్తే తనకు చాలా సంతృప్తి కలుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల లోపు మరో మూడు విడతలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, 11 లక్షల నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశామని తెలిపారు. గత ప్రభుత్వం అప్పులు చేసి పోయినా రైతుల కోసం 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా ఇచ్చామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పైలెట్ ప్రాజెక్టు కింద రైతులకు ఉపయోగ పడే విధంగా కోల్డ్ స్టోరేజ్ నిర్మిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 10 సంవత్సరాల కాలంలో గత పాలకులు గిడ్డంగుల సామర్థ్యం 3 లక్షల మెట్రిక్ టన్నుల పెంచితే, తమ ప్రజా ప్రభుత్వం 5 లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణ పనులు చేపట్టిందని, రాబోయే 3 సంవత్సరాలలో వీటిని పూర్తి చేస్తామన్నారు. గిడ్డంగుల సంస్థ ద్వారా గతంలో ఎన్నడు లేని విధంగా మొట్టమొదటిసారిగా జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్ గా కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, 9,700 మెట్రిక్ టన్నుల సామర్థంతో కోల్డ్ స్టోరేజ్ ను 15 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామన్నారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తే ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందన్నారు. మిగిలిన అర్హులకు కూడా తదుపరి విడతల్లో తప్పని సరిగా ఇండ్లు మంజూరు చేస్తామని, మరో 3 సార్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నామని అన్నారు. అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని మంత్రి అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులు మిర్చిని నందిగామ, జగ్గయ్యపేట, ఖమ్మం కోల్డ్ స్టోరేజ్ లలో నిల్వ చేసేవారన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోల్డ్ స్టోరేజ్ నిర్మించాలని సూచించారన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండటంతో కార్పొరేషన్ కు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని ఆయన తెలిపారు.

**ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన మంత్రి:**

పేదల ఆత్మగౌరవానికి చిహ్నంగా రాష్ట్ర ప్రభుత్వంచే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆరెంపుల గ్రామంలో నిర్మించి పూర్తి చేసిన జెల్ల విజయ కుమారి, చెన్నబోయిన నరేష్, షేక్ నాగుల్ పాషా, చిర్ర రాజ్యం, సమర్థపు మమత, షేక్ రంజాన్ పాషా లకు చెందిన ఇందిరమ్మ ఇళ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి లబ్ధిదారులతో కలిసి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు చిర్ర రాజ్యం ఇంట్లో మంత్రితోపాటు, కలెక్టర్ అనుదీప్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల సంస్థ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, మాజీ ఎంఎల్‌సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాసరెడ్డి, టీపీసీసీ సభ్యురాలు మద్ది నేని స్వర్ణకుమారి, మద్దులపల్లి మార్కెట్ కమిటటీ చైర్మన్ బైరు హరినాదబాబు, ఆరెంపుల మాజీ సర్పంచ్ బండి జగదీష్, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు హరినాథ బాబు, వెన్నపూసల సీతారాములు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపిడివో శ్రీదేవి, ఎంఇఓ శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ వర్కర్లకు శుభవార్త

### ఒకేసారి 1258 మందికి జనరల్ మజ్దూర్‌గా

### సింగరేణి వ్యాప్తంగా సంబురాలు

**కొత్తగూడెం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**

సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్లుగా చేరి భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ గనులు లేదా సర్ఫేస్ లో పనిచేస్తూ 190/240 మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ అసిస్టెంట్ కేటగిరి 1 క్రమబద్ధీకరించేందుకు వీలుగా సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు విడుదల చేసింది. 2024 డిసెంబర్ 31 లేదా అంతకు ముందు తమ సంవత్సరకాలం సర్వీసు చేసిన వారిని భూగర్భ గనుల్లో అయితే 190 మస్టర్లు, ఓపెన్ కాస్ట్ గనుల్లో లేదా సర్ఫేస్ లో అయితే 240 మస్టర్లు పూర్తి చేసి ఉన్న బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి1



క్రమబద్ధీకరించడానికి యాజమాన్యం అంగీకరించిందని పేర్కొన్నారు. ఈ మేరకు 1258 మందిని జనరల్ మజ్దూర్ గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ క్రమబద్ధీకరణ విషయమై సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్, డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రులతో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జరిపిన చర్చల అనంతరం యాజమాన్యం ఈ సానుకూల నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు క్రమబద్ధీకరణ ప్రతిపాదనలు పంపించాల్సిందిగా జనరల్ మేనేజర్ (పర్సనల్) ఐ ఆర్ !! పి ఎం బుధవారం అన్ని ఏరియాలకు ఒక సర్క్యులర్ జారీ చేశారు. ఏరియాల వారీగా: రామగుండం2 ఏరియాలో 303 మంది బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి1 గా క్రమబద్ధీకరించటం జరుగుతుంది. అదే విధంగా భూపాలపల్లి ఏరియాలో 250 మందికి, శ్రీరాంపూర్ ఏరియాలో 241 మందికి, రామగుండం3 !! అడ్రియాల ఏరియాలలో 167 మందికి, రామగుండం1 లో 156 మందికి, మందమర్రిలో 64 మందికి, కార్పోరేట్ లో 21 మందికి, కొత్తగూడెం ఏరియాలో 20 మందికి, మణుగూరు ఏరియాలో 19 మందికి, బెల్లంపల్లి ఏరియాలో 11 మందికి, ఇల్లందు ఏరియాలో ఆరుగురికి జనరల్ అసిస్టెంట్ కేటగిరి1గా క్రమబద్ధీకరించే ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు.



## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

### -దంతెవాడ జిల్లాలో 71 మంది లొంగుబాటు

### -వీరిలో 21 మంది మహిళలు

### -వివరాలు వెల్లడించిన బస్తార్ రేంజ్ ఐజీ పీ.సుందర్‌రాజ్

**చర్ల, ప్రభాతవార్త :**

గడిచిన నాలుగు దశాబ్దాలుగా దండకారణ్యం ప్రాంతంలో సామంతర పాలన నడిపిన మావోయిస్టులకు నేడు గడ్డు పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే పార్టీకు దిశానిర్దేశం చేసే కేంద్రకమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు మృతితో పార్టీలో నాయకత్వ లేమి కనిపించింది. అనంతరం జరిగిన వివిద ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యులు మృతిచెందగా ... మరో సభ్యురాలు లొంగిపోయారు. పార్టీలో అంతర్గతంగా నెలకొన్న విభేధాలతో సతమతమవుతున్న క్రమంలో మావోయిస్టు పార్టీకు మరో ఎదురుదెబ్బ తగిలింది. తాజాగా దంతెవాడ జిల్లాలో 71 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఈ లొంగుబాటు వివరాలను బస్తర్ రేంజ్ ఐజీ పీ.సుందర్‌రాజ్ వివరాలు వెల్లడించారు. ప్రభుత్వం చేపట్టిన లోన్‌వర్రాట్టు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. మావోయిస్టు పార్టీలో వివిధ క్యాడర్‌లో పనిచేస్తున్న 71 మంది లొంగిపోయారని, వీరిలో 21 మంద మహిళలు ఉన్నట్లు ఆయన తెలిపారు. లొంగిపోయిన వారికి పునరావాస విధానం ప్రకారం తక్షణ సహాయంగా రూ.50వేల నగదును అందజేస్తామని, నైపుణ్య, అభివృద్ధి శిక్షణ, వ్యవసాయ భూమి, స్వయం ఉపాధి అవకాశాలు వంటివి వీరికి లభిస్తాయని అన్నారు. నేటి వరకు ఈ కార్యక్రమం ద్వారా (లోన్‌వర్రాట్టు) ప్రచారం ద్వారా 1113మంది మావోయిస్టులు లొంగిపోయారని, వీరిలో 297 మందిపై రివార్డు కలిగి ఉన్నారని, దంతెవాడ జిల్లాలోనే గత 19 నెలల్లో 461 మంది నక్సలైట్లు లొంగిపోగా వీరిలో 129 మంది రివార్డు కలిగి ఉన్నారని అన్నారు. హింస, ఉగ్రవాదం వలన సాధించేది ఏమీ లేదని, అడవి బాట వీడి జనజీవన స్రవంతిలో కలిసి ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, మావోలందరూ తమ కుటుంబాలు, మరియు సమాజం కోసం హింసా మార్గాన్ని విడిచి శాంతి, అభివృద్ధి వైపు పయనించాలని అన్నారు. ఈ సమావేశంలో దంతెవాడ రేంజ్ డీఐజీ కమలోచన్ కశ్యప్, సీఆర్‌పీఎఫ్ డీఐజీ (ఆపరేషన్స్) రాకేష్‌చౌదరి, దంతెవాడ ఎస్పీ గౌరవ్‌రాయ్, సీఆర్పీఎఫ్, జిల్లా పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ముర్రేడు బ్రిడ్జి వద్ద బతుకమ్మ ఘాట్ ఏర్పాటుకు "కోనేరు" పరిశీలన

**కొత్తగూడెం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 24:**

ఈ నెల 30వ తేదీన జరగనున్న సద్దుల బతుకమ్మ నిమజ్జన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను ముర్రేడు బ్రిడ్జి వద్ద జరుగుతున్న పనులను సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ( చిన్ని), కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి కోనేరు పూర్ణచంద్రరావులు పరిశీలించారు. ప్రతి ఏడాది జరుగునున్న బతుకమ్మ పండుగ ముగింపు సందర్భంగా పట్టణ నలుమూలల నుంచి సద్దుల బతుకమ్మతో ఆ ప్రాంతానికి చేరుకుంటారు. ప్రతి ఏడాది శ్రీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ముర్రేడు వాగు వద్ద ప్రత్యేకంగా ఘాట్ ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. అక్కడ జరిగే సద్దుల బతుకమ్మకు అవసరమైన ఏర్పాట్లను మాజీ మంత్రి స్వర్గీయ కోనేరు నాగేశ్వరావు పర్యవేక్షణలో జరిగేవి. అనంతరం ఆయన తనయులు కోనేరు చిన్ని, కోనేరు పూర్ణల ఆధ్వర్యంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. ఈ క్రమంలోనే బుధవారం ఇరువురు అన్నదమ్ములు తమ అనుచరులతో కలిసి దగ్గరుండి స్వయంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావి రాంబాబు, ఎస్.కె మాసూద్, పెదబాబు, లక్షి మ్రదేవిపల్లి ఎంపీ ఓ, ఈఓ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ పరకాల డిపో డీలక్స్ బస్సు ప్రయాణికులకు శుభవార్త

దసరా సందర్భంగా డీలక్స్ బస్సులో ప్రయాణించే ప్రయాణికులకు లక్కీ డ్రా బహుమతులు

సెప్టెంబర్ 24, (ప్రభాతవార్త).



పరకాల :ఆర్టీసీ దసరా పండుగ సందర్భంగా వి సి అండ్ ఎండి సజ్జనార్ మరియు వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఆదేశానుసారం పరకాల డిపోలో సెప్టెంబర్ 27 నుండి అక్టోబర్ 6 వరకు అన్ని డీలక్స్ బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు లక్కీ డ్రా తీయబోతున్నట్లు పరకాల డిపో మేనేజర్ జి. రాంప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. పై బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులు టికెట్ వెనుక తమ పేరు, ఫోన్ నెంబర్, మరియు చిరునామా రాసి బస్టాండ్ లో ఏర్పాటుచేసిన బాక్స్ లో వేయాలని అన్నారు. అక్టోబర్ 8న లక్కీ డ్రా తీస్తామని విజేతలకు మొదటి బహుమతిగా 25 వేలు, రెండవ బహుమతిగా 15 వేలు, మూడో బహుమతిగా 10 వేలు నగదు బహుమతులు లభిస్తాయి అన్నారు. ఈ బహుమతులు వరంగల్ రీజియన్ పరిధిలోని అన్ని డిపోలకు కలిపి వరంగల్ రీజినల్ ఆఫీసులో ముగ్గురిని లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి పైన పేర్కొన్న బహుమతులు ఇవ్వబడతాయని డిపో మేనేజర్ జి. రాంప్రసాద్ ప్రకటనలో తెలియజేశారు. కావున ప్రయాణికులు ఈ సదవకాశాన్ని ఆర్టీసీ బస్సులో ప్రయాణించి బహుమతులు అందుకోవాలని అన్నారు.

## రాష్ట్ర పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

సెప్టెంబర్ 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



: బుధవారం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా ఐదవ కార్యవర్గ సమావేశమును డాక్టర్ చందా మల్లయ్య హనుమకొండ జిల్లా వ్యవస్థాపక సంఘం అధ్యక్షులు మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షతన కాకతీయ యూనివర్సిటీ రోడ్డు లోని సాయి ఎన్క్లేవ్ ప్రదేశంలో జరిగినది. ఈ కార్యక్రమానికి సాంబారి సమ్మ రావు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ప్రత్యేక ఆహ్వానితులుగా దున శివ శంకర్, అసోసియేట్ అధ్యక్షులు కొంగ వీరస్వామి, ఇంటలెక్చువల్ ఫోరం కోఆర్డినేటర్ హాజరైనారు. ఈ సమావేశం లో ఉమ్మడి జిల్లా పోపా అధ్యక్షునిగా శ్రీ వలస సుధీర్ ప్రముఖ న్యాయవాది గారిని గౌరవ అధ్యక్షులుగా ప్రొఫెసర్ రామస్వామి ని డాక్టర్ కూరపాటి రమేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా భద్రకాళి దేవస్థానం ధర్మకర్త మండలి సభ్యులు హనుమకొండ జిల్లా యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా బింగి సతీష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పెద్దాపురం వేణు నయీమ్ నగర్ స్థిరవాసి ని, చిట్టి పెల్లి దేవిక ని మహిళా సంఘం ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకొని ఆ మూడు కమిటీల కార్యవర్గ ను నూతనంగా ఏర్పరిచారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పద్మశాలీలు ధైర్యం చేసి అన్ని పదవులలో నిలబడాలని ఆ సంఘాలకు ప్రాతినిధ్యంగా జిల్లా సంఘం చేయూతనిస్తుందని అదేవిధంగా నూతనంగా హన్మకొండ జిల్లాలో ఒక సేవ టీం ఏర్పడి ఎవరికి ఏ ఆపద వచ్చిన ఆదుకునే విధంగా కార్యక్రమము ఉంటుందని జిల్లాలో పద్మశాలి సంఘం పక్షాన జిల్లా న్యాయ సేవాధికార ఆధీనంలో మీడియేషన్ సెంటర్ కూడా ఏర్పరిచామని, దివంగత కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని హన్మకొండ నడి పట్టణంలో ఏర్పరచడానికి తీర్మానించారు. హనుమకొండ పద్మశాలి లందరూ పార్టీలకతీతంగా ఉండి వర్గ భేదాలు లేకుండా మన పద్మశాలీలు ఉమ్మడిగా కార్తీక వనభోజనాలు నిర్వహించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమానికి అన్ని మండలాల కార్యవర్గాలు, డివిజన్ వర్గాలు, పరపతి సంఘాలు, మరియు ముంద్రాతి కృష్ణమూర్తి, గుండు సదానందం జానకిరాములు గుర్రపు ప్రసాద్ వెల్తె వెంకటేశ్వర్లు కామెడీ మల్లేష్ రాజన్న తౌటం విజయేందర్ లక్ష్మీనారాయణ వడ్లాల సత్యనారాయణ వెంకటరమణ రవీందర్ గాదే శంకరయ్య హాజరైనారు. ముగింపు సమావేశానికి పాసికంటి రాజేంద్రప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బ్లాక్ ఫార్మర్స్ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా అన్నపురెడ్డిపల్లి మండల వాసులు నియామకం

బిఎఫ్ఎసి కమిటీ సభ్యులు దుబ్బాకుల రాము, భీమిరెడ్డి కవిత రాణి, వేముల శిరీష, పొట్ట నాగవెంకటలక్ష్మి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతులు మీదుగా నియామక పత్రాలు శుభాకాంక్షలు తెలిపిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 24(ప్రభాతవార్త):





అశ్వారావుపేట బ్లాక్ ఫార్మర్స్ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా మండలంలోని రాజాపురం గ్రామానికి చెందిన దుబ్బాకుల రాము, భీమిరెడ్డి కవితరాణి, పెద్దిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన వేముల శిరీష, తాటి బుచ్చన్నగూడెం గ్రామానికి చెందిన పొట్ట నాగవెంకటలక్ష్మి లు బుధవారం నియమితులయ్యారు. రైతులకు వ్యవసాయంలోని నూతన సాంకేతికత, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, విధానాలు, మార్గదర్శకాలు, రైతుల సమస్యలు, సలహాలను అభియానం చేసేందుకు బ్లాక్ ఫార్మర్స్ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా నియామక పత్రాలను రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కలెక్టర్ జితేష్ వి పాటిల్ అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులకు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## న్యాయవాదుల తో ఆత్మీయ సమ్మేళనానికి న్యాయమూర్తిని హాజరు కావలసిందిగా ఆహ్వానించిన బార్ అసోసియేషన్



కొత్తగూడెం లీగల్ , ప్రభాతవార్త, సెప్టెంబర్ 24

జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జె. శ్రీనివాస్ ను కొత్తగూడెం బార్ అసోసియేషన్ కార్యవర్గం బుధవారం నాడు హైకోర్టులో కలిసి, బార్ అసోసియేషన్ తరపున ఆత్మీయ ఆహ్వానం పలికారు. 27తేదీ శనివారం నాడు బార్ అసోసియేషన్ ప్రాంగణంలో న్యాయవాదులతో ఆత్మీయ సమ్మేళనానికి హాజరుకావలసిందిగా , న్యాయమూర్తి ని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆహ్వానం అందజేసిన వారిలో అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కే. గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, క్రీడల కార్యదర్శి ఉప్పు అరుణ్, న్యాయవాది కుమ్మరికుట్ల కుమార్ తదితరులు ఉన్నారు.

## బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వాలీబాల్ పోటీలు


మిర్యాలగూడ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



దసరా పండుగ సందర్భంగా బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఈనెల 29 30 తేదీలలో మిర్యాలగూడ పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. వాలీబాల్ పోటీల బ్రోచర్ ను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, అడావత్ అశోక్ నాయక్. 25 వ వార్డు ఇన్చార్జి గోదాల జానకి రామ్ రెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు. వాలీబాల్ పోటీలకు ఎంట్రీ ఫీజు రూ 600 రూపాయలు చెల్లించాలన్నారు. క్రీడాకారులకు భోజనం, వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రథమ బహుమతి రూ. 25 వేలతో పాటు కప్, రెండో బహుమతి రూ. 20 వేలు కప్, మూడో బహుమతి రూ. 15 వేలు కప్, నాలుగో బహుమతి రూ. 12 వేలు, కప్ అందజేయనున్నట్లు తెలిపారు. ఏ మండలానికి సంబంధించిన క్రీడాకారుడు ఆ మండలానికి ప్రాతినిధ్యం వహించాలని, ఎంపైర్ల లదే తుది నిర్ణయం అన్నారు. రొటేషన్ పద్ధతిలో క్రీడలు నిర్వహించబడును. 9542265996, 6302692909, 9000222862 క్రీడాకారులుఫోన్ నెంబరకు సంప్రదించాలన్నారు.

## అన్నపూర్ణా దేవిగా కొలువైన దుర్గామాత

మాడుగులపల్లి, సెప్టెంబర్ 24ప్రభాత వార్త



దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా, బుధవారం పాములపాడు గ్రామంలో విగ్రహదాత సబ్బు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత, అన్నపూర్ణ దేవిగాదర్శనమివ్వగా, పూజారి భరతయ్య భక్తులు చింత కాయల మహేష్, గణేష్, రాకేష్, సుధీర్ రెడ్డి, మనీష్ రెడ్డి, నవీన్ రెడ్డి, అశోక్ ల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

వేములపల్లి , సెప్టెంబర్ 24ప్రభాత వార్త



వేములపల్లి మండలం లక్ష్మీదేవిగూడెం గ్రామంలోని కనకదుర్గ అమ్మవారి మండపాల వద్ద దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. బుధవారం మూడవరోజు అమ్మవారిని వేద పండితులు సూర్య కుమార్ శర్మ అన్నపూర్ణాదేవి రూపంలో అలంకరించారు ఈ సందర్భంగా మండపాల వద్దకు చేరుకున్న భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు

తిరుమలగిరి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

. దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా మూడవ రోజు బుధవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు భాస్కర్ చర్య అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నపూర్ణ దేవిగా అలంకరణ చేయించిన ప్రత్యేక పూజలు నిర్వహించారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వై నరేష్ రాపాక సోమేష్ జమ్మిలాల్ నవీన్ కిరణ్ మహిళలు కమిటీ నిర్వాకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను దగా చేసిన రాష్ట్ర ప్రభుత్వం

*కొత్తగూడెం టౌన్,ప్రభాతవార్త, సెప్టెంబర్ 24*

:కేవలం రూ 500 పెంచి చేతులు దులుపుకున్నారునోరు మెదపని ఎంఎల్ ఎం లు గత సంవత్సరం పాలాభిషేకాలు చేయించుకున్న ఎమ్మెలే ్యలకు ఈ సంవత్సరం తద్దినాలు పెట్టాలా!తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి లో ఈరోజు ప్రకటించిన లాభాల వాటాలో 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులను దగా చేసిందని కేవలం 500 రూపాయలు పెంచి, చేతులు దులుపుకుందని కాంట్రాక్ట్కార్మికుల వేతనాల పెంపుదల ప్రస్తావన చేయలేదని సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘ ల జేపీసీ నాయకులు మల్లెల రామనాథం , భూక్య రమేష్(సిఐటియు) విమర్శించారు.. నేడు సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పని ప్రాంతాల వద్ద జేపీసీ నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాభాల బోనస్ లో 20000 ఇచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామని దశల వారి ఆందోళన పోరాటాల్లో భాగంగా 26వ తేదీన కొత్తగూడెం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద క్యాంపు కార్యాలయం వద్ద భారీ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కాంట్రాక్టు కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని వారు మాట్లాడారు.ముఖ్యమంత్రి ప్రకటన కోసం ఎంతో ఆశతో ఎదురుచూసిన కాంట్రాక్టు కార్మికులకు నిరాశే ఎదురైందన్నారు. బోనస్ చట్టం ప్రకారం చూసిన లాభాల్లో ఉన్న కంపెనీలు కాంట్రాక్ట్ కార్మికులకు 20 శాతం వరకు బోనస్ చెల్లించాలన్నారు. కాంట్రాక్టు కార్మికులలో ఏమి చేసిన మేమే చేయాలంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తున్న గుర్తింపు , ప్రాతినిధ్య సంఘాల నాయకులు కూడా ఒక్క మాట కూడా మాట్లాడకుండా తలకాయలు ఊపుకుంటూ వచ్చారనీ ఎద్దేవ చేశారు.సింగరేణి యాజమాన్యం దగ్గర నుండి కోట్ల రూపాయల దండుకుంటున్న ఎమ్మెల్యేలు తమ డబ్బుల కోసం కాంట్రాక్టు కార్మికుల ప్రయోజనాలను తాకట్టు పెట్టారనీ అన్నారు. ఇది 36వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను మరోసారి మోసం చేయడం తప్ప




మరొకటి కాదన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల యొక్క శ్రమతో రక్తంతో 6395 కోట్ల రూపాయలు లాభాలు అర్జించిన సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వానికి ఆ కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించడానికి చేతులు రాకపోవడం దుర్మార్గమన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల లేకుండా ఒక్క రూపాయి కూడా లాభాలను సాధించలేని సింగరేణి యాజమాన్యం ఆ కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో సరైన వాటా ఇవ్వకుండా వేతనాలు పెంచకుండా కార్మిక చట్టాలు అమలు చేయకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నదనీ ఆవేదన వ్యక్తం చేశారు నెల రోజుల్లో వేతనాలు పెంచుతామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం 20 నెలలు గడిచినప్పటికీ నేటికీ వేతనాలు పెంచక పోవడం, వీరి శ్రమతోటి వచ్చిన లాభాల నుండి కూడా సముచిత స్థాయిలో ఇవ్వకపోవడంతో కాంట్రాక్టు కార్మికులు తీవ్ర అసంతృప్తి అలువ ుకొంటుందనీ అన్నారు. ఇటీవల ప్రజా భవన్ ముందు జరిగిన ధర్నా కార్యక్రమంలో సైతం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు వేతనాలు పెంచుతామని,లాభాల వాటా పెంచుతామని హామీ ఇచ్చినప్పటికీ ఆ దిశగా ఎలాంటి చర్యలు కూడా తీసుకోవడం. గత సంవత్సరం కాంట్రాక్ట్ కార్మికులతో పాలాభిషేకాలు చేయించుకున్న ఎమ్మెల్యేలు స్పందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, కోల్ బెల్ట్ ఎంఎల్ ఎ స్పందించి లా భాల వాటాను పునః సమీక్షి ంచి కాంట్రాక్ట్ కార్మికులకు సముచితమైన లాభాల వాటాను ఇప్పించాలని, జి.ఒకి అదనంగా వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు .లేనియెడల గత టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎంఎల్ ఎ లకు పట్టిన గతే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి , ఎమ్మెల్యేలకు పడుతుందని హెచ్చరిక చేశారు.

## వినియోగదారులకు సౌకర్యంగా ఉండే విధంగా యాప్

*.లక్ష్మీదేవి పల్లి,ప్రభాతవార్త, సెప్టెంబర్ 24:*

20 ఫీచర్లతో గిబివిశిదీదిలి యాప్ ఉందని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్, గొట్టిముక్కుల మహేందర్ అన్నారు. మొదట వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ లో ప్లేస్టోర్ లో గిబివిశిదీదిలి అని టైపు చేసి డౌన్ లోడ్ చేసుకొని సేవలు పొందగలరని కోరుతున్నామన్నారు. ఇందులో,1) రిపోర్ట్ ఆన్ ఇన్సిడెంట్: ఎక్కడైనా ఎటువంటి సంఘటన జరిగిన ఇందులో బిశిళీ లొకేషన్ ద్వారా వినియోగదారుని ఫోన్ లోని కెమెరా నుండి ఆ సంఘటను ఫోటో తీసి పంపవచ్చు. తద్వారా రిపోర్ట్ నేరుగా సంబంధిత అధికారికి వెళ్తుంది. వెంటనే ఆ అధికారి స్పందించి ఆ సమస్యను పరిష్కారం చేస్తారు. 2) కన్స్యూమర్ గ్రీవెన్స్: _) న్యూ కంప్లైంట్: వినియోగదారునికి సంబంధించిన సమస్యలను నేరుగా ఇందులో పొందుపరచవచ్చును. వారి మీటర్ నెంబర్, సమస్య తాలూకు వివరాలు ఇందులో నమోదు చేస్తే ఆ సమస్యను పరిష్కరించడం జరుగుతుంది. విద్యుత్ కు సంబంధించిన ప్రతి అంశం పై ఫిర్యాదు చేసుకునే సౌకర్యం ఇందులో ఉందని వివరించారు . _) కంప్లైంట్ స్టేటస్: ఫిర్యాదు చేసిన సమస్య స్టేటస్ ను ఇందులో చూసుకునే సౌలభ్యం ఉందన్నారు. _) రిఓపెన్ కంప్లైంట్: ఫిర్యాదు చేసిన సమస్య పై సంతృప్తి చెందక పోతే మరల పునరావృతం చేసుకునే వీలుందన్నారు.3) సెల్ఫ్ రీడింగ్: ఇందులో వినియోగదారులు సెల్ఫ్ రీడింగ్ చేసుకునే వెసులుబాటు కల్పించడం జరిగింది. ప్రతి నెల వారి విద్యుత్ బిల్లులను స్వయంగా సెల్ఫ్ మీటర్ రీడింగ్ చేసుకోవచ్చన్నారు. 4) పే బిల్స్: నెల వారి విద్యుత్ బిల్లులను వినియోగదారుల సర్వీస్ నెంబర్ నమోదు చేసుకొని చెల్లించవచ్చు. ఇది చాల సులభం, సౌకర్యవంతం, వేగవంతం, సురక్షి తం. సమయం ఆదా చేసుకోవచ్చు. కేవలం రెండు నిమిషాల్లో చెల్లించవచ్చు. మారుతున్నా కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కటి డిజిటలైజేషన్ గ మారుతుంది కనుక ఇలా చెల్లింపుచేయడం శ్రేయస్కరం.5) బిల్ హిస్టరీ: వినియోగదారులు చెల్లించిన విద్యుత్ బిల్లుల చెల్లింపు గత చరిత్ర ఇందులో చూసుకోవచ్చని తద్వారా ప్రతి నెల బిల్లు ఎంత వస్తుంది పోల్చుకోవచ్చని అన్నారు. అలాగే విద్యుత్ వినియోగం ఏ నెల ఎంత పెరిగిందని చూసుకోవచ్చని తద్వారా పొదుపు చేసుకొని బిల్లు తగ్గించుకోవచ్చన్నారు. 6) ఆన్ లైన్ పేమెంట్ హిస్టరీ: ఆన్ లైన్ ద్వారా చెల్లించిన తాలూకు సమాచారం ఇందులో ఉంటుందని వినియోగదారులు ఆన్‌లైన్ ద్వారా చెల్లించిన సమాచారం. ఇందులో వినియోగదారులు తెలుసుకోవచ్చని తెలిపారు. 7) కొత్త కనెక్షన్ తీసుకునేందుకు కావాల్సిన వివరాలు: కొత్త కనెక్షన్ కు కావాల్సిన డాక్యూమెంట్ల వివరాలను ఇందులో పొందుపరచబడినవని తెలిపారు. ఎల్ టి, హెచ్ టి సర్వీసుల కు చెల్లించవలసిన రుసుము వివరాలు ఉన్నాయని వాటికీ అనుగుణంగా చెల్లించవచ్చని పేర్కొన్నారు. అలాగే గిబివిశిదీదిలి పోర్టల్, మీ సేవ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.8) లింక్ ఆధార్ !! మొబైల్: వినియోగదారుల ఆధార్, మొబైల్ నంబర్లు లింక్ చేసుకోవడం వలన విద్యుత్ బిల్లుల ప్రతి సమాచారం ప్రతి నెల ఫోన్ లకు సమాచారం అందుతుందని, అలా సమాచారం రావడం వలన వెంటనే యాప్ ద్వారా బిల్లులు చెల్లించవచ్చని అన్నారు. 9) డొమెస్టిక్ బిల్ క్యాలిక్యులేటర్: వినియోగదారుల నెల వారి విద్యుత్ వినియోగం తాలూకు మీటర్ రీడింగ్ వివరాలు ఇందులో పొందుపరుస్తే బిల్లు తాలూకు పూర్తి సమాచారం వివరాలు చూపడం జరుగుతుందని చెప్పారు. 10) కొత్త కనెక్షన్ ఎలా తీసుకోవాలి: కొత్త విద్యుత్ కనెక్షన్ తీసుకోవడానికి సంబంధించిన పూర్తి సమాచారం ఇందులో పొందు పరచడం జరిగిందని, ఆ వివరాల అనుగుణంగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు . 11) పేరు, లోడ్ మార్పు గురించి: విద్యుత్ మీటర్ పేరు మార్పు గురించి సవివరాలు, లోడ్ గురించి వివరాలు ఇందులో ఉన్నాయని, ఇందులోని వివరాల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 12) పవర్ కంజంప్షన్ గైడ్ లైన్స్: విద్యుత్ ఉపకరణాలు ఎంత వాడితే ఎంత విద్యుత్ వినియోగం అవుతుందో ఇందులో వివరించారు. 13) టారిఫ్ డీటెయిల్స్: విద్యుత్ వినియోగం చార్జీల వివరాలు క్యాటగిరీల వారీగా ఇందులో సవివరంగా ఉంటాయని, గృహ వినియోగదారులు, గృహేతర వినియోగదారులు , పరిశ్రమలు తదితర వివరాలు క్యాటగిరీల వారీగా చార్జీల వివరాలు పొందుపరచడం జరిగిందని తెలిపారు. 14) ఎనర్జీ సేవింగ్ టిప్స్: ఇందులో విద్యుత్ ఉపకరణాలు వాడుతున్నపుడు ఆచరించవలసిన పొదుపు సూచనలు విపులంగా పేర్కొన్నబడ్డాయని, విద్యుత్ పొదుపు చేయడానికి సూచనలను అనుసరించి విద్యుత్ ను పొదుపుగా వాడుకోవాలని కోరుతున్నారు. 15) సేఫ్టీ టిప్స్: విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలను వివరించడం జరిగిందని, ఎప్పటికప్పుడు వినియోగదారులను అప్రమత్తం చేస్తున్నామని విద్యుత్ అనేది ప్రమాదకరం అని ప్రతి ఒక్కరు గుర్తించాలని, స్వీయ నియంత్రణ ముఖ్యమని, ఎట్టి పరిస్థితుల్లో స్వంతంగా రిపేర్లు చేయకూడదని ఈ సందర్భంగా కోరారు. 16) ఫీడ్ బ్యాక్: వినియోగదారులకు అందిస్తున్న సేవల పట్ల ఇక్కడ వారి అభిప్రాయాన్ని పంచుకోవచ్చని, ఇది చాల ముఖ్యం అని అందుకు అనుగుణంగా మార్పులు చేర్పులు చేసుకొని మరింత మెరుగైనసేవలు అందించేందుకు దోహదపడుతుందని చెప్పారు. 17) మై అకౌంట్ : మై అకౌంట్ లో వినియోగదారుల పూర్తి వివరాలు ఉంటాయని వారి మీటర్ తాలూకు వివరాలు, తదితర సమాచారం ఉంటుందని అన్నారు. 18) వినియోగదారుల బిల్లు సమాచారం: వినియోగదారుల బిల్లు తాలుకు సమాచారం ఉంటుందని, ఇందులో వినియోగదారుల సర్వీస్ నంబర్ ను నమోదుచేసి బిల్లు వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. 19) వినియోగదారుల పరిధిలోని అధికారి వివరాలు: వినియోగదారుల పరిధిలోని అధికారిని సంప్రదించాలంటే ఇందులో నుండి తెలుసుకోవచ్చని అన్నారు. వినియోగదారులకు ఎటువంటి సందేహాలు ఉన్న మీ పరిధిలోని అధికారిని ఫోన్ ద్వారా సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చని అన్నారు. ఇలా అధికారిని సంప్రదించే అవకాశం చేర్చడం జరిగిందని వివరించారు. 20) కాంటాక్ట్ ఆజ్: ఇందులో 24/7 పనిచేసే టోల్ ఫ్రీ నంబర్లు ఉంటాయని, సమస్యల పరిష్కారం కొరకు సంప్రదించి , సమస్యలను పరిష్కరించే వెసులుబాటు ఉందని అన్నారు. ఆ టోల్ ఫ్రీ నంబర్లు 18004250028, 192.




## హత్య కేసును చేదించిన 3 టౌన్ పోలీసులు.

*కొత్తగూడెం క్రైమ్, ప్రభాత వార్త, సెప్టెంబర్ 22*




: గణేష్ బస్తి ఏరియాలో ఈనెల 22వ తేదీ రాత్రి జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ హత్యకు అక్రమ సంబంధం కారణమని దర్యాప్తులో గుర్తించారు. బుధవారం 3 టౌన్ పోలీస్ స్టేషన్లో సీఐలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. డి.ఎస్.పి కథనం మేరకు 22092025 రోజు 9 గంటల సమయంలో గుబ్బల రామ్మోహన్ రావు,58 సం : తన యొక్క ఇంటి నందు భోజనం చేయుచుండగా, ఇద్దరు వ్యక్తులు మారిణయుధాలతో ఇంటిలోనికి ప్రవేశించి రామ్మోహన్ రావు ను చేతులతో కొట్టుచుండగా భయంతో అతను ఇంటిలో నుండి బయటకు ఎవరైనా కాపాడుతారని ఉద్దేశంతో బయటకు వచ్చినాడు. కానీ అతడిని ఎలాగైనా చంపాలనే ఉద్దేశంతో వారి వెంట తెచ్చుకున్న పొడవైన పిడి గల సుత్తితో అతని తలపైన కొట్టగా ఆఖరికి అక్కడే చనిపోయినాడు అని పోలీసులు తెలిపారు. ఈ హత్య కేసులో తి1 మహమ్మద్ షాహిర్ తన చిన్ననాటి స్నేహితుడైన తి2 వాసంపల్లి వంశీతో కలిసి ఒక పథకం ప్రకారం మృతుడిని ఇంటికి వెళ్లి అతికిరాతంగా తలపై సుత్తితో కొట్టి చంపినారు అనీ డిఎస్పి తెలిపారు.ఈ సమావేశంలో 3టౌన్ సీఐ శివప్రసాద్, వన్ టౌన్ సీఐ కరుణాకర్, టూ టౌన్ సీఐ ప్రతాప్, చుంచుపల్లి సిఐ , ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా బతుకమ్మ వేడుకలు..

*కొత్తగూడెం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 24:*



నాలుగవ రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించబడ్డాయి. దసరా సంబరాల సందర్భంగా "నాన బియ్యం బతుకమ్మ"ను జిల్లా వ్యవసాయ, ఉద్యానవన మరియు మార్కెటింగ్ శాఖ సమన్వయంతో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన ముఖ్య అతిథిగా హాజరై బతుకమ్మలకు పూజా కార్యక్రమాలను నిర్వహించారు.పూజా కార్యక్రమాల అనంతరం విద్యా చందన సిబ్బందితో కలిసి మహిళా ఉద్యోగులతో కలసి ఈ వేడుకలో వివిధ రకాల తామర, పుష్పాలు, రంగురంగుల అలంకరణలతో బతుకమ్మలను అందంగా తీర్చిదిద్దారు. మహిళా సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి భావంతో నృత్యాలు, ఆడిపాడుతూ సాంప్రదాయ పద్ధతిలో పూజలు చేశారు.

## మండల ఆత్మ కమిటీ డైరెక్టర్లు ఎంపిక

*చంద్రుగొండ ప్రభాతవార్త*



అశ్వరావుపేట కళ్యాణ మండపం లోబుధవారంజరిగిన ఆత్మ కమిటీ చైర్మన్ సుంకరవల్లి వీరభద్రరావు మరియు 25 మంది ఆత్మ కమిటీ డైరెక్టర్ల కు మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మరియు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం జరిగింది. అందులోనే భాగంగా చంద్రుగొండ మండ ఆత్మ కమిటీ డైరెక్టర్లు గా1. బన్నీ నాగరాజు 2. భుఖ్య రాందాస్ 3. జారే రుక్మధరావు 4. బుంగ పద్మ 5. పప్పుల ప్రభాకర్ రావు ప్రమాణ స్వీకారం చేయించి వారికి నియామక పత్రాలను అందజేసినారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ నాయక్ . సారే పల్లి శేఖర్ పుల్లయ్య రామారావు తదితరులు పాల్గొన్నారు